RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

గురువారం 22.02.2024 | సంపుటి : 10 సంచిక : 223 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



ప్రకటనల కోసం సంప్రదించండి 9848328698

సామాన్యుని స్వరం జనం గోసల గొంతుక జనంసాక్షి ఇది ప్రజల ఛానల్ JANAMSAKSHI TV


లోక్‌సభ ఎన్నికల వేళ..

## మార్చి 3న కేంద్ర మంత్రిమండలి భేటీ



**ఢిల్లీ(జనంసాక్షి):** సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మార్చి రెండో వారంలో షెడ్యూల్ ప్రకటించే అవకాశాలున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈనేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో మార్చి 3న కేంద్ర మంత్రిమండలి సమావేశం కానుంది.ఢిల్లీ చాణక్యపురిలోని సుష్మాస్వరాజ్ భవన్‌లో ఈ భేటీ ఉంటుందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. లోక్‌సభ ఎన్నికల ప్రకటనకు కొన్ని రోజుల ముందే కేంద్ర మంత్రి మండలి భేటీ కానుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే అన్ని రాష్ట్రాల్లో పర్యటించి.. ఎన్నికల సంసిద్ధతను పర్యవేక్షిస్తోంది. మిగతా 2లో..



## మేడారం జాతర అద్భుతం

ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగ, తెలంగాణ కుంభమేళగా పిలిచే మేడారం సమ్మక్క సారక్క జాతర నేటి నుంచి ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మిగతా 2లో..

మరో శుభవార్త

# త్వరలో ఉచిత కరెంటు, రూ.500కే సిలిండర్

**వారం రోజుల్లో అందిస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**మార్చి 15న రైతుబంధు, రైతు భరోసా..త్వరలో రూ.2 లక్షల రుణమాఫీ**

- పాలమూరు ప్రజలకు క్షమాపణ చెప్పిన తర్వాతే కేసీఆర్ ఎన్నికల్లో ఓట్లడగాలి
- ఉమ్మడి ఏపీకంటే కంటే కేసీఆర్ సీఎం అయ్యాకే ఎక్కువ జలదోపిడీ
- రూ.27వేల కోట్లు పెట్టిన పాలమూరు-రంగారెడ్డి ద్వారా ఒక్క ఎకరాకు నీళ్లివ్వలేదు
- రాయలసీమరతనాల సీమగామారేందుకు సహకరించిన కేసీఆర్
- పార్లమెంట్‌లో పట్టు సాధిస్తేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం
- కోస్గి బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- కొడంగల్‌లో రూ.4369 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



### సీఎం రాకతో పులకించిన కొడంగల్

**కొడంగల్/కోస్గి(జనంసాక్షి):** వారం రోజుల్లో తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి పేదవాడి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన జలదోపిడి కంటే, కేసీఆర్ హయాంలోనే ఎక్కువ జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రాయలసీమకు జలాల తరలింపునకు కేసీఆర్ సహకరించారని విమర్శించారు. బీఆర్‌ఎస్-బీజేపీ మధ్య చీకటి ఒప్పందం వల్లే పాలమూరు అభివృద్ధి గురించి, ఒక్కరోజు కూడా బీజేపీ నేతలు ప్రశ్నించలేదన్నారు. లోక్‌సభలో 14 మిగతా 2లో..



## ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తాం

- ఐకేపీ, మహిళా సంఘాల ద్వారా పంట కొనుగోళ్లు
- విద్యార్థుల యూనిఫాంల తయారీ బాధ్యత
- పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు చేయూతనిస్తాం
- పంటల కొనుగోళ్లకు వడ్డీ లేని రుణాలు ఇస్తాం
- స్వయంసహాయక సంఘాల మహిళలతో ముఖాముఖిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఎస్‌హెచ్‌జీలకు రూ.177 కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కు అందజేత

**నారాయణపేటబ్యూరో(జనంసాక్షి):** ఆడ బిడ్డలను కోటీశ్వరు లు చేయడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రోజుల్లో రూ.లక్షల కు విలువ లేనందున వారిని కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతామన్నారు. వివిధ చిరు పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని వారు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి అన్ని రకాలుగా అండగా నిలు స్తామని అభయం ఇచ్చారు. రూ. 2945.50 కోట్లతో కొడంగల్, నారాయ ణపేట, మక్తల్ నియోజకవర్గాల పరిధిలో లక్ష ఎకరాలకు సాగు నీరు ఇచ్చేందుకు నిర్మించను న్న నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతలతో పాటు కొడంగల్ నియోజకవర్గ పరిధిలో మొ త్తంగా రూ. 4369.143 కోట్లతో నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల, పారా మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, ఫిజియోథెరపీ కళాశాల, ఇంజినీరింగ్ మిగతా 2లో..



## జహీరాబాద్‌లో నిమ్జ్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

- వందేండ్ల భవిష్యత్ కు ప్రణాళికలు:సీఎం రేవంత్
- పెట్టుబడులకు సర్కారు నుంచి రక్షణ
- అభివృద్ధి మీదే ఫోకస్ పెట్టాం
- ఓఆర్ఆర్, ట్రిపుల్ ఆర్ మధ్యలో డ్రైపోర్టులు
- ఫార్మా విలేజ్‌లు డెవలప్ చేసి సౌకర్యాలు కల్పిస్తం
- సీఐఐ విద్య, నైపుణ్యాభివృద్ధి సమావేశంలో ముఖ్యమంత్రి

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర వందేండ్ల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణను ప్రపంచంతో పోటీ పడేలా తీర్చిదిద్దుతామని అన్నారు. తమ ఫోకస్ అంతా అభివృద్ధిపైనే పెట్టామని అన్నారు. ఇందుకోసమే కేంద్ర మంత్రులతో భేటీ మిగతా 2లో..

### మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిగా చల్లా వంశీచంద్ రెడ్డి

కోస్గి సభ వేదికగా కాంగ్రెస్ తొలి అభ్యర్థిని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి

వార్త 2లో

# 'ఇండియా'లో అంతా ఓకే



- కాంగ్రెస్‌తో పొత్తు ఉంటుంది
- విభేదాలను తోసిపుచ్చిన అఖిలేశ్
- 'ఇండియా'కే నా మద్దతు:కమల్

**లక్నో(జనంసాక్షి):** వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేసే విషయంపై కాంగ్రెస్-సమాజ్‌వాదీ పార్టీల మధ్య విభేదాలు ఉన్నాయని వచ్చిన ఊహాగాలను ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ తోసిపుచ్చారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్‌తో పొత్తు ఉంటుందన్నారు. సీట్ల సర్దుబాటు కూడా త్వరలోనే పూర్తవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ తోనూ ఎటువంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు.'అంతా బాగానే ఉంది. కూటమి విషయానికొస్తే.. ఉత్తర్‌ప్రదేశ్‌లో విపక్ష కూటమి కొనసాగుతుంది. మాలో ఎటువంటి విభేదాలు లేవు. త్వరలోనే అన్ని విషయాలను వెల్లడిస్తాం' అని పేర్కొన్నారు. మొరాదాబాద్‌లో విలేకరులతో మాట్లాడిన ఆయన.. రాహుల్ గాంధీ జోడో న్యాయ్ యాత్రలో ఎందుకు పాల్గొనడం లేదని అడిగిన ప్రశ్నకు ఇలా సమాధానమిచ్చారు. వారం క్రితం ఇదే అంశంపై మాట్లాడిన అఖిలేశ్, రాష్ట్రంలో సీట్ల సర్దుబాటుపై క్లారిటీ వచ్చిన తర్వాతే రాహుల్ యాత్రలో పాల్గొంటానని చెప్పారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్-ఎస్పీల మధ్య సీట్ల సర్దుబాటుపై జరిగిన సంప్రదింపులు ఫలించినట్లు తెలుస్తోంది. ఇందులో కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వాద్రా కీలక పాత్ర పోషించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. రాహుల్ గాంధీతో చర్చించిన అనంతరం అఖిలేశ్ యాదవ్‌తో మాట్లాడినట్లు తెలిపాయి. మరోవైపు, రాష్ట్రంలో కాంగ్రెస్‌కు 17 లోక్‌సభ స్థానాలు ఆఫర్ చేసినట్లు సమాజ్‌వాదీ పార్టీ వెల్లడించింది. ఇదే విషయాన్ని ధ్రువీకరించిన కాంగ్రెస్.. ఏ సమయంలోనైనా సీట్లను ఖరారు చేసే అవకాశం ఉందని పేర్కొంది. తాజాగా అఖిలేశ్ నుంచి సానుకూల స్పందన వచ్చిన నేపథ్యంలో దీనిపై రెండు పార్టీలుఓసంయుక్త ప్రకటన చేయనున్నట్లు సమాచారం.

**'ఇండియా' కూటమికే నా మద్దతు:కమల్ హాసన్**

**చెన్నై:** తాము విపక్ష 'ఇండియా' కూటమిలో చేరలేదని మక్కల్ నీది మయ్యం అధినేత కమల్ హాసన్ బుధవారం వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో పొత్తులపై చర్చలు మిగతా 2లో..



### కృష్ణా, తుంగభద్ర నదులే పాలమూరు జిల్లాకు జీవనాధారం

కేవలం పదిశాతం పనులు పూర్తిచేస్తే గ్రావిటీ ద్వారా కొడంగల్, నారాయణ పేటకు నీరు అందించవచ్చు

మాజీమంత్రి నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్ (జనంసాక్షి):** కృష్ణా తుంగభద్ర నదులే పాలమూరు జిల్లాకు జీవనాధారం అని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. 360 రోజులు మిగతా 2లో..

ఢిల్లీ సరిహద్దుల్లో..

# అన్నదాతల రణనినాదం

- 1200 ట్రాక్టర్లతో కదంతొక్కిన 14 వేల మంది రైతులు
- మళ్లీ మొదలైన నిరసనలు
- భాష్పవాయుగోళాలు ప్రయోగం
- మిన్నంటిన ఆందోళనలు
- పోలీస్ కాల్పుల్లో యువరైతు మృతి



**ఢిల్లీ(జనంసాక్షి):** పంటకు కనీస మద్దతు ధర అంశంలో కేంద్రం ప్రతిపాదనను తిరస్కరించిన రైతులు.. 'ఢిల్లీ చలో' పేరిట తమ నిరసనను నేడు తిరిగి ప్రారంభించనున్నారు.ప్రస్తుతం పంజాబ్, హరియాణా మధ్య ఉన్న శంభు సరిహద్దు వద్ద వారు ఢిల్లీ దిశగా కదలనున్నారు. దాంతో దేశ రాజధానిలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఢిల్లీ వైపు వెళ్లేందుకు శంభు వద్ద 14వేల మంది రైతులు, 1200 ట్రాక్టర్లు, 300 కార్లు, 10 మినీ బస్సులు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. అలాగే బారికేడ్లను ధ్వంసం చేసే పరికరాలను వారు తమ వెంట తీసుకెళ్తున్నారు. వాటిని స్వాధీనం చేసుకోవాలని హరియాణా పోలీసులు.. పంజాబ్ బలగాలను అభ్యర్థించారు. మరోపక్క దిల్లీలోకి ప్రవేశించే మార్గాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు.ఇదిలా ఉంటే.. కనీస మద్దతు ధరపై చట్టం తీసుకువచ్చేందుకు కేంద్రం ఒకరోజు పార్లమెంట్‌ను సమావేశపర్చాలని రైతు నాయకుడు శర్వాన్ సింగ్ పంథేర్ కోరారు. తమ మార్చ్‌ను అడ్డుకునేందుకు హరియాణాలోని సరిహద్దు గ్రామాల్లో పారామిలిటరీ బలగాలను మోహరించారని ఆరోపించారు. 'మేం మిగతా 10లో..



# మృత్యుదారులు

**వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో 18 మంది మృతి.. పలువురికి గాయాలు**

**బిహార్‌లో ఆటోను లారీ ఢీకొన్న లారీ.. తొమ్మిది మంది దుర్మరణం**

**ఉత్తరాఖండ్‌లో కాలువలో పడిపోయిన కారు.. ఆరుగురు దుర్మరణం**

**మహబూబ్‌నగర్‌జిల్లాలో చెట్టును ఢీకొన్న కారు.. ఎస్ఐ సహా ముగ్గురి మృతి**

**పట్నా/తెహ్రీ/మహబూబ్‌నగర్(జనంసాక్షి):** బిహార్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆటోరిక్షాను లారీ ఢీకొన్న ఘటనలో తొమ్మిది మంది అక్కడికక్కడే మృతిచెందారు. లఖిసరాయ్ పట్టణం సమీపంలోని ఝూల్నా గ్రామం వద్ద బుధవారం తెల్లవారుజామున జరిగిన ఈ ఘటనలో మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు.వీరిలో కొంత మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. వారిని పట్నాలోని సర్దార్ హాస్పిటల్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. ప్రమాదం జరిగిన సమయంలో ఆటోరిక్షాలో 14 మంది ఉన్నట్లు తెలిపారు. అతివేగం వల్లే ప్రమాదం జరిగినట్లు పోలీసులు ప్రాథమిక నిర్ధరణకు వచ్చారు. మిగతా 2లో..

## గెలుపుకోసం బీజేపీ ఎంతకైనా తెగిస్తుంది



ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** చండీగఢ్ మేయర్ ఎన్నిక చెల్లదంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన సంచలన తీర్పు నేపథ్యంలో బీజేపీపై ఆమ్ ఆద్మీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎన్నికల్లో గెలిచేందుకు బీజేపీ ఏదైనా చేస్తుందని ఆయన ఆరోపించారు. అసెంబ్లీలో ప్రసంగించిన కేజ్రీవాల్ బీజేపీ నిజస్వరూపాన్ని దేవుడే ప్రజల ముందు ఉంచాడన్నారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టుకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో బీజేపీ గెలవదనే ఘటన చండీగఢ్ మేయర్ ఎన్నిక నిరూపించిందని కేజ్రీవాల్ అన్నారు. మిగతా 2లో..

## భారత ఆర్మీలో కీలక మార్పులు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** వాస్తవాధీన రేఖ వద్ద సరిహద్దు వివాదంపై చైనాతో చర్చలు కొనసాగిస్తూనే.. భారత్ తన సైన్యంలో కీలక మార్పులు చేస్తోంది. తాజాగా న్యూదిల్లీ-బీజింగ్ మధ్య 21వ విడత కోర్ కమాండర్ స్థాయి సమావేశం జరిగింది. దీనిని చుషూల్-మాల్డో సరిహద్దుల్లో భారత్ వైపు మీటింగ్ పాయింట్ వద్ద నిర్వహించారు. పూర్తి స్థాయిలో బలగాల ఉపసంహరణే లక్ష్యంగా ఇవి జరిగాయి. ఇరుపక్షాలు సైనిక, దౌత్య క మ్యూనికేషన్లను కొనసాగిం చాలని అంగీకరి ంచాయి. ఆ సమయంలో క్షేత్ర స్థాయిలో ప్రశాంతత నెలకొల్పేటట్లు చూడాలని నిర్ణయించారు. గత చర్చల్లో కూడా దెప్సాంగ్, డెమ్‌చోక్ వద్ద పరిష్కారం కోసం భారత్ ప్రతినిధులు చైనాపై



ఒత్తిడి తెచ్చారు. గల్వాన్ ఘర్షణ తర్వాత మొదలైన కోర్ కమాండర్ స్థాయి చర్చల్లో పలు కీలక అంశాలను పరిష్కరించారు.సరిహద్దుల్లో చైనా దూకుడుకు కళ్లెం వేసేలా భారత సైన్యంలో కీలక మార్పులు చేస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. సెంట్రల్ కమాండ్ అధీనంలో సరికొత్త కోర్‌లు ఏర్పాటుచేయనున్నట్లు మిగతా 2లో..



### మేము ఆడుకునే పార్కు స్థలం కబ్జాకు గురైంది

సీజేకు చిన్నారుల లేఖ

**సుమోటోగా కేసు నమోదు చేసిన హైకోర్టు**

**హైదరాబాద్(జనంసాక్షి):** పార్క్ స్థలం కబ్జా చేశారంటూ తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు చిన్నారులు లేఖ రాయడం చర్చనీయాంశంగా మారింది. తాము ఆడుకునే పార్కు కబ్జాకు గురవుతుందంటూ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు చిన్నారులు లేఖ రాశారు. మొత్తం 23 మంది మిగతా 10లో..

### మల్కాజిగిరి నుంచి ఎంపీగా పోటీ చేస్తా:ఈటల



2లో

## పాక్ ప్రధానిగా షెహబాజ్

అధ్యక్షుడిగా జర్దారి

**పీపీపీ, పీఎంఎల్-ఎన్ మధ్య కుదిరిన ఒప్పందం**

**ఇస్లామాబాద్(జనంసాక్షి):** పాకిస్థాన్‌లో ఏర్పడిన రాజకీయ అనిశ్చితికి తెరపడింది. వారం రోజుల హై టెన్షన్‌కు.. రెండు పార్టీలు ఫుల్‌స్టాప్ పెట్టేశాయి. ప్రభుత్వ ఏర్పాటు విషయంలో పీపీపీ, పీఎంఎల్-ఎన్ మధ్య ఒప్పందం కుదిరింది. మంగళవారం అర్ధరాత్రి ఇస్లామాబాద్‌లోని జర్దారి ఇంట్లో మీడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు. పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ) చైర్మెన్ బిలావాల్ భుట్టో జర్దారి కీలక ప్రటకన చేశారు. పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్(పీఎంఎల్-ఎన్) పార్టీ అధ్యక్షుడు షెహబాజ్ షరీఫ్ దేశ ప్రధాని బాధ్యతలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు పీఎంఎల్-ఎన్, పీపీపీ వద్ద కావాల్సినంత సభ్యులు ఉన్నట్లు భుట్టో తెలిపారు. దేశ అధ్యక్ష బాధ్యతలను అసిఫ్ అలీ జర్దారి చేపట్టనున్నారు. జాతీయ అసెంబ్లీలో స్పీకర్ పోస్టు పీఎంఎల్-ఎన్ పార్టీకి దక్కనున్నది. ఇక డిప్యూటీ స్పీకర్ పదవి పీపీపీకి వెళ్లనున్నది. సేనేట్‌లో చైర్మెన్ పదవి పీపీపీ ఖాతాలో వెళ్లనున్నది. డిప్యూటీ చైర్మెన్ పదవి నవాజ్ లీగ్‌కు దక్కనున్నది.



## రాష్ట్ర ప్రజలకు వనదేవత జాతర సందర్భంగా మంత్రి కొండా సురేఖ శుభాకాంక్షలు

**హైదరాబాద్(జనంసాక్షి):**మేడారం జాతరను పురస్కరించుకొని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మేడారం జాతర ఆదివాసీ ఆత్మగౌరవానికి, తెలంగాణ సాంస్కృతిక వైవిధ్యానికి ప్రతిక అని మంత్రి పేర్కొన్నారు. సమ్మక్క, సారక్కల నామస్మరణతో నేడు యావత్ తెలంగాణలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని తెలిపారు. నియంతృత్వానికి వ్యతిరేకంగా సమ్మక్క, సారక్కలు వీరోచిత పోరాటం చేసి, వీరమరణం పొందినా తెలంగాణ ప్రజల గుండెల్లో సదా జీవించే ఉన్నారన్నారు. ఆత్మగౌరవమే ఆభరణంగా బతుకుతున్న తెలంగాణ బిడ్డలకు సమ్మక్క, సారక్కలే స్ఫూర్తి ప్రదాతలు అని మంత్రి పేర్కొన్నారు.సమ్మక్క, సారక్కల స్ఫూర్తితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ గొప్ప సంకల్ప బలంతో పోరాటం చేసి నియంతృత్వ పాలనకు చరమగీతం పాడిందన్నారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కొలువైన వెంటనే మేడారం జాతరను నిర్వహించుకునే అవకాశం కలగటం అదృష్టంగా భావిస్తున్నామని మంత్రి అన్నారు. మేడారం మహా జాతర ఆసియా ఖండంలోనే అతి పెద్ద జాతరగా నిలవడం తెలంగాణ ఖ్యాతిని, జాతర ప్రాశస్త్యాన్ని ప్రపంచానికి చాటుతున్నదని అన్నారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం మేడారం జాతరను అత్యంత వైభవోపేతంగా, ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు సకల ఏర్పాట్లను చేసిందని మంత్రి పేర్కొన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ భక్తులకు 24 గంటలు అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తున్నా యని మంత్రి పేర్కొన్నారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో మేడారం జాతరకు జాతీయ హోదా తేలేకపోయారని, కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయ హోదా తెచ్చేందుకు శాయశక్తులా కృషి చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పించిన అన్ని సౌకర్యాలను వినియోగించుకుంటూ, గుండెల నిండా భక్తితో అమ్మవార్లను దర్శించుకొని, క్షేమంగా ఇళ్ళకు చేరుకోవాలని ప్రజలకు మంత్రి కొండా సురేఖ గారు పిలుపునిచ్చారు.

## కృష్ణా, తుంగభద్ర నదులే పాలమూరు జిల్లాకు జీవనాధారం

నీటిని ఉపయోగించుకునేలా కేసీఆర్ పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్ తలపెట్టారు. కొడంగల్, నారాయణ పేటకు నీరు ఇవ్వడానికి పాలమూరు నుంచి రెండు కెనాల్ను ప్రతిపాదించారు. ప్రస్తుతం పాలమూరు రంగారెడ్డిలో కేవలం 7 నుంచి 10 శాతం పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. ఆ పనులు పూర్తిచేస్తే కొడంగల్, నారాయణ పేటకు గ్రావిటీ ద్వారా నీరు అందించవచ్చు. కానీ ఆ రెండు కెనాల్స్ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది. కొత్తగా రూ.2,900 కోట్లతో ఆ రెండు నియోజకవర్గాల కోసం కొత్త ప్రాజెక్టుకు ప్లాన్ చేసింది. ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ చేస్తున్నారు. కానీ ప్రతిపాదిత నిధుల్లో కేవలం అరవై డెబ్బై శాతం ఖర్చు పెడితే ఓపెన్ కెనాల్‌తో నీరు ఇవ్వొచ్చు. కేసీఆర్ కట్టిన ప్రాజెక్టుతో నీరు ఇవ్వొద్దనే భేషజంతోనే సీఎం రేవంత్ మళ్లీ కొత్త ఎత్తిపోతలకు శ్రీకారం చుట్టారు అని నిరంజన్ రెడ్డి తెలిపారు.పాలమూరు, రంగారెడ్డి పనులు పూర్తి చేసి నీరిస్తేనే ఎక్కువ ప్రయోజనం కలుగుతుందన్నారు నిరంజన్ రెడ్డి. జూరాలపై కొత్త ఎత్తిపోతల ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల ప్రజలపై భారం పడుతుంది. బేషజాలకు వెళ్లకుండా కెనాల్స్ పూర్తి చేస్తే తక్కువ ఖర్చుతో నీరు ఇవ్వొచ్చు. శ్రీశైలంకు వచ్చే నీటిని ఆపేసేలా కర్ణాటక ప్రభుత్వం తుంగభద్ర నదిపై బ్యారేజ్ నిర్మాణం తలపెడుతోంది. ముందు దాన్ని అడ్డుకోవడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. కర్ణాటకలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే మాట్లాడి దాన్ని అడ్డుకోవాలి అని నిరంజన్ రెడ్డి సూచించారు.జాతీయ పార్టీల పొత్తుల కోసం అర్రులు చాచటం లేదు. జాతీయ పార్టీలే ప్రాంతీయ పార్టీలతో పొత్తులు కోసం ప్రయత్నిస్తున్నాయి. పార్టీల పొత్తులు అనేవి అయా పార్టీల అధినేతలు నిర్ణయిస్తారన్నారు అని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

## మృత్యుదారులు

కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.కాగా ఉత్తరాఖండ్‌లోని తెహ్రీలో బుధవారం ఘోర ప్రమాదం చోటు చేసుకున్నది. ఉత్తరకాశి జిల్లా మోరీ ప్రాంతం నుంచి డెహ్రాడూన్ వెళ్తున్న కారు తెహ్రీలోని నైన్‌బాగ్ యమునా వంతెన సమీపంలోని కాలువలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషయాన్ని నైన్‌బాగ్ తహసీల్దార్ రాజేంద్ర ప్రసాద్ మామంగై ధ్రువీకరించారు.మంగళవారం అర్ధరాత్రి ఈ ఘటన చోటు చేసుకున్నది. ప్రమాదం జరిగిన సమయంలో ఆరుగురు వ్యక్తులు ఉండగా.. అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరు గాయపడగా చికిత్స నిమిత్తం డెహ్రాడూన్‌కు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను కాలువలో నుంచి బయటకు తీసి పోస్టుమార్టానికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.కాగా కారు చెట్టును ఢీ కొనడంతో ఎస్సైతో పాటు ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలం అన్నసాగర్ వద్ద జాతీయ రహదారిపై ఈ ప్రమాదం జరిగింది. ఘటనా స్థలిని పోలీసులు పరిశీలించారు.మృతులను నంద్యాల జిల్లా ప్యాపిలి ఎస్సై వెంకటరమణ, ఆయన అల్లుడు పవన్ సాయి, డ్రైవర్ చంద్రగా గుర్తించారు పోలీసులు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన ఎస్ఐ కుమార్తె అనూషను మహబూబ్ నగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు వైద్యులు. హైదరాబాద్ నుంచి అనంతపురం వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిపారు పోలీసులు.

## ఎన్నికల్లో గెలిచేందుకు బీజేపీ ఎంతకైనా తెగిస్తుంది

జనవరి 30 నాటి ఎన్నిక ఫలితాన్ని పక్కనపెడుతూ సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించిందన్నారు. ఎన్నికల్లో గెలిచేందుకు కాషాయ పార్టీ ఏదైనా చేస్తుందన్నారు. ఎమ్మెల్యేలకు ఎరవేయడం, ప్రభుత్వాలను బహిరంగంగానే కూల్చే ప్రయత్నాలకు పాల్పడుతోందని బీజేపీపై కేజ్రీవాల్ ఆరోపించారు. బీజేపీ పార్టీ అధికారం కోసం ఎటువంటి ప్రయత్నాలు చేసినా చివరికీ ధర్మమే గెలుస్తుందని అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు.ఢిల్లీ సరిహద్దుల్లో కొనసాగుతున్న రైతుల ఆందోళనలపై స్పందించిన ఆయన కేంద్ర ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. రైతులను నగరంలోకి ఎందుకు అనుమతించడం లేదని ప్రశ్నించారు. రైతులు పండించే పంటలకు మద్దతు ధర కల్పించకపోవడమే కాక వారి సమస్యలను కూడా వినడం లేదని కేజ్రీవాల్ విమర్శించారు.

## మేడారం జాతర అద్భుతం

ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'మేడారం జాతర.. గిరిజనుల అతిపెద్ద పండుగల్లో ఒకటి. ఈ జాతర భక్తి, సంప్రదాయం, సమాజ స్ఫూర్తిల గొప్ప కలయిక. మనం సమ్మక్క- సారక్కలకు ప్రణమిల్లుదాం. వారు అభివ్యక్తీకరించిన ఐక్యతా స్ఫూర్తిని, పరాక్రమాన్ని గుర్తు చేసుకుందాం. మన సాంస్కృతిక వారసత్వానికి చిరకాల స్ఫూర్తిగా నిలిచే ఈ సమ్మక్క-సారక్క మేడారం జాతర ప్రారంభోత్సవానికి శుభాకాంక్షలు' అంటూ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది. కాగా, తెలంగాణలో అతి పెద్ద మహా కుంభవేళగా భావించే మేడారం మహాజాతర రెండేళ్లకు ఒకసారి జరుగుతుంది. ఈ ఏడాది బుధవారంఈ మహాజాతర మొదలైంది. జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తులు ఇప్పటికే భారీ సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. ఇంకా పెద్ద ఎత్తున భక్తులు వస్తూనే ఉన్నారు. తెలంగాణతోపాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు భారీగా మేడారం తరలి వస్తున్నారు. సమ్మక్క తనయుడు కన్నెపల్లిలో కొలువైన జంపన్న మంగళవారం రాత్రి 7.09 గంటలకు బయలుదేరి 8 గంటలకు వాగు ఒడ్డున ఉన్న గద్దెపైకి చేరుకున్నాడు. పూజారి పోలెబోయిన సత్యం కన్నెపల్లిలోని ఇంటిలో పూజా సామగ్రిని శుద్ధిచేసిన అనంతరం జంపన్న గద్దెకు అలుకుపూతలు నిర్వహించి ఆయన ప్రతిరూపమైన డాలు, కర్రకు ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. గ్రామ మహిళలు ఊరు పొడవునా నీళ్లారబోస్తూ జంపన్నను సాగనంపారు. కన్నెపల్లిలోని సారలమ్మ గుడిలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. సారలమ్మను కన్నెపల్లి నుంచి మేడారం గద్దెలపైకి తెచ్చే ప్రక్రియ బుధవారం మొదలైంది.

# త్వరలో ఉచిత కరెంటు, రూ.500కే సిలిండర్

ఎంపీ సీట్లు గెలిస్తేనే, కాంగ్రెస్ యుద్ధం గెలిచినట్లని రేవంత్ స్పష్టంచేశారు. వారంలోనే 500 గ్యాస్ సిలెండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని ప్రకటించారు.పాలమూరు ప్రజలకు క్షమాపణ చెప్పిన తర్వాతే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సార్వత్రిక ఎన్నికల్లో ఓట్లు అడగాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కోస్గి బహిరంగ సభలో మాట్లాడిన ఆయన, 'ఇంకా యుద్ధం ముగియలేదని, ప్రస్తుతం విరామం మాత్రమే వచ్చిందని అన్నారు. పార్లమెంట్‌లో పట్టు సాధిస్తేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్న సీఎం, 14 పార్లమెంటు సీట్లు గెలిస్తేనే యుద్ధంలో కాంగ్రెస్ గెలిచినట్లని వ్యాఖ్యానించారు. వారం రోజుల్లో తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి పేదవాడి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సొంత నియోజకవర్గం కొడంగల్‌లో మొదటిసారి ఆయన పర్యటించారు. రూ.4,369 కోట్ల విలువైన 20 అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కోస్గిలో ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ప్రతీ హామీని వీలైనంత త్వరలో అమలు చేస్తామన్న రేవంత్ రెడ్డి, మార్చి 15న రైతు బంధు, రైతు భరోసా ఇవ్వనున్నట్లు వెల్లడించారు. రైతులకు రూ.2 లక్షల



రుణమాఫీ చేసే బాధ్యత తీసుకుంటానని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు. పాలమూరు గడ్డ తనను ఆదరించి, ఆశీర్వదించి అక్కున చేర్చుకుందని, కొడంగల్ ప్రజల ఆశీర్వాదం వల్లే తాను సీఎం అయ్యానని కృతజ్ఞతలు తెలిపారు.సభలో మాట్లాడిన రేవంత్‌రెడ్డి, కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు చేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు రూ.27వేల కోట్లు ఖర్చు పెట్టి ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదన్నారు. ఉమ్మడి ఏపీలో జలదోపిడీ కంటే కేసీఆర్ సీఎం అయ్యాకే ఎక్కువ దోపిడీ జరిగిందని ఆరోపించారు. రాయలసీమను రతనాల సీమ చేసేందుకు కృష్ణా జలాల తరలింపునకు కేసీఆర్ సహకరించారని విమర్శించారు.తెలంగాణ ఉద్యమ సమయంలో మహబూబ్‌నగర్ నుంచి కేసీఆర్ ఎంపీగా గెలిచారని రేవంత్ గుర్తిచేశారు. కరీంనగర్ నుంచి గెలవరనే ఆనాడు మహబూబ్‌నగర్ నుంచి పోటీ చేశారని తెలిపారు. వలస వచ్చిన కేసీఆర్‌ను గెలిపిస్తే, తెలంగాణ వచ్చాక పాలమూరుకు ఏమీ చేయలేదని మండిపడ్డారు. పాలమూరు ప్రజలకు క్షమాపణ చెప్పిన తర్వాతే కేసీఆర్ ఓటు అడగాలని డిమాండ్ చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం కుదిరిందని విమర్శిం చారు. 2014లో నరేంద్రమోదీ జిల్లాకు వచ్చి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలను జాతీయ ప్రాజెక్టు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. నేటికీ పదేళ్లు గడిచినా ఎవరూ పట్టించుకోలేదని ఆ పార్టీ నేతలను ప్రశ్నించారు. నలుగురు బీజేపీ ఎంపీలు ఉన్నా రాష్ట్రానికి నాలుగు రూపాయలు కూడా తీసుకురాలేదని ఎద్దేవా చేశారు.

## ఆరు గ్యారెంటీలపై అడుగు వేయండి

**బిజెపి విజయ సంకల్ప యాత్రలో బండి సంజయ్**

**నిర్మల్,ఫిబ్రవరి21(జనంసాక్షి):**ఎన్నికల షెడ్యూల్ కు గడువు మరో 30 రోజులే ఉందని, అందుకే 15 రోజుల్లోనే హామీలను అమలు చేసి కాంగ్రెస్ పార్టీ తన చిత్తుశుద్ధిని నిరూపించుకోవాలని ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. ఎన్నికల కోడ్ సాకు చూపి హామీలు అమలు చేయకుంటే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని బండి సంజయ్ హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని చూస్తుంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసేలా కనిపిస్తోందన్నారు. బండి సంజయ్ మాట్లాడుతూ.. '6 గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామన్నారు. 70 రోజుల గడువు ముగిసింది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశముంది. ఆలోపే ఇచ్చిన హామీలను అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపిం చుకోవాలి. జీతాలకే డబ్బుల్లేవు. 2 నెలల్లోనే రూ.10 వేల కోట్ల అప్పు తీసుకొచ్చి జీతభత్యాలు చెల్లిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎట్లా అమలు చేస్తుందో ప్రజలకు చెప్పాలన్నారు. రాష్ట్రంలో 17కు 17 ఎంపీ సీట్లలో బీజేపీని గెలిపిస్తే కేంద్రం వద్దకు వెళ్లి తెలంగాణకు అధిక నిధులు తీసుకొచ్చేందుకు అవకాశం ఉంది. రాముడు, మోదీ బీజేపీ వైపు ఉన్నారు. ప్రజలు ఎటువైపు ఉంటారో తేల్చుకోవాలని' అన్నారు. కొమరం భీం విజయ సంకల్పయాత్రలో భాగంగా బుధవారం మధ్యాహ్నం నిర్మల్ జిల్లాకు వచ్చారు. అనంతరం బండి సంజయ్ కుమార్ స్థానిక ఎంపీ సోయం బాపూరావు, ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్ లతో కలిసి నిర్మల్ లోని వెయ్యి ఊడల మర్రిని సందర్శించారు. రాంజీగోండు స్మారక కేంద్రం వద్ద ఒక వర్గానికి చెందిన వ్యక్తి సమాధి ఉండటంతో స్థానికులంతా బండి సంజయ్ ను కలిసి ఫిర్యాదు చేశారు. మహేశ్వర్ రెడ్డితో కలిసి అక్కడికి వెళ్లి రాంజీగోండు స్మృతి కేంద్రం ఏర్పాటుకు భూమి పూజ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 'ఒక వర్గం ఓట్ల కోసం ఆదివాసీల చరిత్రను తెరమరుగు చేసే కుట్ర చేస్తారా అని మండిపడ్డారు. గతంలో కెసిఆర్ వెయ్యి ఊడల మర్రిని నిర్లక్ష్యం చేశారని అన్నారు. అక్కడే తాము స్మారకం నిర్మిస్తామని అన్నారు. అక్కడి నుండి బీజేపీ నేతలతో కలిసి బోథ్ నియోజకవర్గం వెళ్లిన బండి విజయ సంకల్ప యాత్రలో పాల్గొని ప్రసంగించారు. 'నిజాం, బ్రిటీషర్లను ఉరికించిన పోరాట యోధుడు రాంజీగోండు. అలాంటి యోధుడి తోపాటు వెయ్యి మందిని చెట్టుకు ఉరేసిన పాలకులు నిజాం రాజులు. ఆ ప్రాంతాన్ని స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాల్సిన కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు దానిని వేరే చోటుకు తరలించాల నుకోవడం దుర్మార్గం. వచ్చే ఏడాదిలోపు అదే స్థలంలోనే రాంజీగోండు స్మృతి కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమై భూమి పూజ చేసి వచ్చినట్లు వెల్లడించారు.

## ఇండియా కూటమిలో అంతా ఓకే..

జరుగుతున్నాయని తెలిపారు.దేశ ప్రజల గురించి నిస్వార్థంగా ఆలోచించే కూటమికి తాము మద్దతు ఇస్తామని తెలియజేశారు. ఎంఎన్ఎం ఏడో వార్షికోత్సవం సందర్భంగా చెన్నైలో మీడియాతో మాట్లాడారు. అలాగే ఇటీవల తమిళ నటుడు విజయ్ రాజకీయ రంగ ప్రవేశం చేసిన సంగతి తెలిసిందే. ఆయన రాకను కమల్ స్వాగతించారు.ఎంఎన్ఎం.. విపక్ష కూటమిలో చేరుతుందా..? అని ఈసందర్భంగా పాత్రికేయులు ప్రశ్నించగా, 'ఇది రాజకీయ పార్టీల గురించి కాకుండా దేశం గురించి ఆలోచించాల్సిన సమయం. ఎవరైతే ప్రజల గురించి నిస్వార్థంగా ఆలోచిస్తారో వారికే మా పార్టీ మద్దతు ఉంటుంది. స్థానిక వారసత్వ రాజకీయాల్లో మేం భాగం కాము' అని స్పష్టం చేశారు. అలాగే ఇంతవరకు 'ఇండియా' కూటమిలో చేరలేదని చెప్పారు. పొత్తులపై ఇంకా చర్చలు జరుగుతున్నాయని, ఏదైనా శుభవార్త ఉంటే మీడియా వేదికగా వెల్లడిస్తానని చెప్పారు.ఈ ఎన్నికల్లో అధికార డీఎంకే, ఎంఎన్ఎంల మధ్య పొత్తుపై వార్తలు వస్తున్నాయి. దీనిగురించి కొద్ది నెలల క్రితం డీఎంకే నేత, తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ సూచనప్రాయంగా వెల్లడించారు. అలాగే 'సనాతన ధర్మం'పై ఉదయనిధి చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారిన సమయంలో కమల్ మద్దతుగా నిలిచారు. గత ఏడాది జరిగిన ఈరోడ్ ఉప ఎన్నికలో డీఎంకే నిలబెట్టిన అభ్యర్థిని ఎంఎన్ఎం బలపరిచింది. ఈ రోజు ఆ రెండు పార్టీల పొత్తు గురించి ప్రకటన ఉండొచ్చని ఊహాగానాలు వినిపించా యి.2018లో ఈ స్టార్ నటుడు ఎంఎన్ఎం పార్టీని స్థాపించారు. 2019, 2021లో జరిగిన లోక్‌సభ, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దగా ప్రభావం చూపలేకపోయారు.

### మల్కాజిగిరి నుంచి ఎంపీగా పోటీ చేస్తా:ఈటల

**హైదరాబాద్(జనంసాక్షి):** బీజేపీ నేత ఈటల రాజేందర్ ఎంపీగా బరిలోకి దిగే యోచన ఉన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్ లో ఆయన ఓటమిపాలయ్యారు. త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల బరిలోకి దిగాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో తాను పోటీ చేసే విషయంపై క్లారిటీ ఇచ్చేశారు. బీజేపీ అధిష్టానం అవకాశం ఇస్తే ఎంపీ అభ్యర్థిగా పోటీకి సిద్ధమేనని ఈటల స్పష్టం చేశారు. ఎక్కడ నుంచి పోటీ చేయాలని భావిస్తున్నారో కూడా వెల్లడించారు. తాను మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీచేయాలను కుంటున్నానని చెప్పారు. బీజేపీ అధిష్టానం ఆదేశిస్తే పోటీ చేస్తానని తేల్చి చెప్పేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి గుట్టలో బీజేపీ విజయ సంకల్ప యాత్ర నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఈటల రాజేందర్ లోక్ సభ ఎన్నికలపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీజేపీ గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కు ఓటు వేస్తే ఎలాంటి లాభం ఉండదన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వంతోనే దేశంలో అభివృద్ధి సాధ్యమని స్పష్టంచేశారు. మోదీ హయాంలో భారత్ లో సమూలమార్పులు తీసుకొచ్చారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల వేళ తెలంగాణ ప్రజలు మార్పుకోరుకున్నారని ఈటల తెలిపారు. అందుకే కాంగ్రెస్ అధికారం కట్టబెట్టారని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఓడిపోయిన అభ్యర్థులు అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అహంకార పాలనకు ఇదే నిదర్శనమని విమర్శించారు.2018 అసెంబ్లీ ఎన్నికల్లో బండి సంజయ్, కిషన్ రెడ్డి ఓడిపోయారు. కానీ ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఈ ఇద్దరు నేతలు పోటీ చేశారు. కరీంనగర్ నుంచి బండి సంజయ్ ఎంపీగా విజయం సాధించారు. అలాగే సికింద్రాబాద్ నుంచి కిషన్ రెడ్డి ఎంపీగా గెలిచారు. కేంద్ర మంత్రి పదవిని చేపట్టారు. ఇప్పుడు ఇదే బాటలో ఈటల రాజేందర్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఓడిపోయిన ఈటల.. ఇప్పుడు లోకసభ ఎన్నికలపై ఫోకస్ పెట్టారు. బీజేపీకి కాస్త కూస్తో పట్టున్న హైదారాబాద్ ను వ్యూహాత్మకంగా ఎంచుకున్నారు.

## మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిగా చల్లా వంశీచంద్ రెడ్డి

### కోస్గీ సభ వేదికగా కాంగ్రెస్ తొలి అభ్యర్థిని ప్రకటించిన సీఎం రేవంత్

**మహబూబ్‌నగర్(జనంసాక్షి):**మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిగా చల్లా వంశీచంద్ రెడ్డిని ఎంపిక చేశారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో సీఎం, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తొలి అభ్యర్థిని ప్రకటించారు. నారాయణపేట జిల్లా కోస్గిలో బుధవారం నిర్వహించిన బహిరంగ సభలో ఈ మేరకు ప్రకటన చేశారు. 50వేల మెజారిటీతో వంశీచంద్‌ను గెలిపించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

### లోక్‌సభ ఎన్నికల వేళ.. మార్చి 3న కేంద్ర మంత్రిమండలి భేటీ

మరోవైపు, 2014 లోక్‌సభ ఎన్నికలను తొమ్మిది విడతల్లో నిర్వహించారు. మార్చి 5న ఎన్నికల ప్రక్రియ మొదలై మే 16న ఫలితాలు వెలువడ్డాయి. 2019లో మాత్రం ఏడు విడతల్లో నిర్వహించారు. మార్చి 10న ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాగా మే 23న ఫలితాలు వచ్చాయి.ఈక్రమంలోనే 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ మార్చి 9 తర్వాత ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. లోక్‌సభతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం శాసనసభలకు ఈ ఏడాది మేలోగా ఎన్నికలు జరగాల్సిఉంది. వీటితోపాటు జమ్మూకశ్మీర్‌లోనూ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఈసీ భావిస్తోంది.

## భారత ఆర్మీలో కీలక మార్పులు

తెలుస్తోంది. వీటిని స్వయంసత్తాక దళాల్లా తీర్చిదిద్దేలా శతఘ్ని, వైమానిక, ఇంజినీరింగ్ వంటి విభాగాలను ఏర్పాటు(కాంబాటైజ్) చేస్తున్నట్లు సెంట్రల్ కమాండ్ ప్రధాన కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. వీటిని 18 కోర్‌గా వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. దీనిలో ఒక డివిజన్ మూడు స్వతంత్ర బ్రిగేడ్లు ఉండనున్నాయి. వీటికి వాస్తవాధీన రేఖ వద్ద కొన్ని ప్రాంతాల బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది.సెంట్రల్ కమాండ్ ఎల్ఏసీలో కొంత భాగాన్ని, నేపాల్ సరిహద్దుల బాధ్యతలు చూస్తోంది. ఇది బిహార్, ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌ల్లో పనిచేస్తోంది..

## ప్రెసిడెంట్‌ను హత్య చేయించిన భార్య

### కుట్రలో భాగమైన మాజీ ప్రధాని!


న్యూఢిల్లీ:రేబియన్ దీవుల్లో మూడో అతిపెద్ద దేశమైన హైతీ అధ్యక్షుడు జోవెనెల్ మొయిజ్ హత్య కేసులో షాకింగ్ విషయాలు బయటపడ్డాయి. 2021 జూలైలో ప్రెసిడెంట్ జోవెనెల్ మొయిజ్ హత్య చేయబడ్డారు. ఆయన హత్యకు ఆయన భార్య మార్టినె మొయిజ్, మాజీ ప్రధాన మంత్రి క్లాడ్ జోసెఫ్ కుట్ర పన్నారని ఆధారాలున్నట్లు హైతీ కోర్టు తెలిపింది. ఈ హత్య కేసు డాక్యుమెంట్లు మీడియాలో లీక్ కావడంతో ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రెసిడెంట్ జోవెనెల్‌ని కొంతమంది కొలంబియాకు చెందిన కిరాయి హంతకులు జూలై 7 2021 రాత్రి ఆయన ఇంట్లోకి ప్రవేశించి హత్య చేశారు.

# జహీరాబాద్‌లో నిమ్స్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

అయినట్టు చెప్పారు. రాష్ట్రంలో పెట్టబడులు పెట్టే వారికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో రక్షణ కల్పిస్తుందని, పరిశ్రమల ఏర్పాటుకు అవసరమయ్యే సౌకర్యాలను కూడా కల్పిస్తుందని అన్నారు. కొత్త ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని చెప్పారు. అలాగే ఏ స్థాయిలో ఉన్నవారైనా తమ ఆలోచనలను ప్రభుత్వంతో పంచుకోవచ్చని అన్నారు. వారి ఆలోచనలను కూడా అభివృద్ధికి ఉపయోగిస్తామని అన్నారు. బుధవారం హైదరాబాద్ లో నిర్వహించిన సీఐఐ విద్య, నైపుణ్యాభివృద్ధి సమావేశానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. అపారమైన అనుభవం ఉన్న పారిశ్రామిక వేత్తలు తమ అనుభవాన్ని రంగరించి తెలంగాణ అభివృద్ధికి బాటలు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే 2050 నాటికి మాస్టర్ ప్లాన్ ఫర్ తెలంగాణ తయారు చేస్తున్నామని, రాష్ట్రం మొత్తం సింగిల్ యూనిట్ గా ప్రపంచంతో పోటీ పడాలన్నదే తమ ఆలోచన అని చెప్పారు. ఓఆర్ఆర్, ట్రిపుల్ ఆర్ మధ్య డ్రైపోర్టులను ఏర్పాటు చేస్తామని, ఫార్మా క్లస్టర్లను ఏర్పాటు చేయడంతో పాలు అక్కడ అన్ని వసతులు కల్పిస్తామని చెప్పారు. విద్య, వైద్యం, రోడ్లు, తాగునీరు ఇలా మౌలిక వసతులన్నీ కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చారు. డిఫరెంట్ ఇన్వెస్టర్లను క్లస్టర్లుగా విడగొట్టనున్నామని సీఎం చెప్పారు. జహీరాబాద్‌లో నిమ్స్ ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిదని, త్వరలో ఏర్పాటు చేయబోతున్నమని సీఎం చెప్పారు. ఇంజినీరింగ్ చదివిన వాళ్లు కూడా 15 వేలకు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని, స్కిల్ విషయంలో ఎక్కడో గ్యాప్ ఉందని తాను భావిస్తున్నానని, దానిని పూర్తి చేయడానికి ప్రయత్నించాలని కోరారు. తాము ప్రారంభించబోయే స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ఇందుకు ఉపయోగపడతాయని భావిస్తున్నట్టు సీఎం చెప్పారు. ఆర్థిక ప్రగతికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాకుండా.. లాభదాయకంగా ఉండేలా నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ఉండేలా నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ఇందిరాగాంధీ విధానపరమైన నిర్ణయం తీసుకుని ఐడీపీఎల్‌ను ప్రారంభించినందునే ఫార్మా రంగంలో హైదరాబాద్ మెరుగైన స్థితిలో ఉందన్నారు. పాలకుల నిర్ణయాలు, విధానాలు రాష్ట్ర ఆర్థిక పురోగతికి తోడ్పడతాయని చెప్పారు. అవుటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్) గురించి గతంలో మాట్లాడితే అవన్నీ అవసరమా అన్నారని.. ఇప్పుడు అదే హైదరాబాద్, తెలంగాణకు లైఫ్‌లైన్‌గా మారిందన్నారు.

# ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తాం

కళాశాల, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలలు, రహదారులు, వంతెనలు ఇతర అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. తర్వాత కోస్గిలో స్వయం సహాయక సంఘాలు (ఎస్‌హెచ్‌జీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయా సంఘాల మహిళలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశ మయ్యారు. సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలు, హాస్టళ్లలో చదివే విద్యార్థుల కు యూనిఫాంలు కుట్టే అవకాశాన్ని ఎస్‌హెచ్‌జీలకు ఇస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. పెద్ద ఎత్తున యూనిఫాంల తయారీకి అవసరమైన అధునాతన కుట్టు మిషన్లు, ఇతర సహాయ సహకారాలు అందజేస్తామని ఆయన వెల్లడించారు. గతంలో కొడంగల్ ప్రాంతంలోని ఎస్‌హెచ్‌జీ మహిళలు కందులు కొనుగోలు చేసి నష్టపోయారని, దాని నుంచి తేరుకునేందుకు ఎంతో కష్టపడ్డారని ముఖ్యమంత్రి అన్నారు. భవిష్యత్తులోని పంటల కొనుగోళ్లను సంఘాల ద్వారానే కొనుగోలు చేయి స్తామని,ఈ క్రమంలో ఆయా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. కొడంగల్ ప్రాంతంలో గతంలో చదువుకోవడానికి బడులు లేవని, చదువుకోవడానికి ఇక్కడ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఉండేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇప్పుడు వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల, ఇంజినీరింగ్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, పశుసంవర్ధక శాఖ కళాశాల, జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేస్తున్నామని, దీంతో రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల విద్యార్థులు ఇక్కడకు రానున్నారన్నారు. కొడంగల్ ప్రాంతం విద్యాకేంద్రంగా మారనుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఎస్‌హెచ్‌జీలతో సమావేశం అనంతరం నారాయణపేట, వికారాబాద్ జిల్లాలోని 3083 మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద రూ.177 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేశారు.× రేవంత్ రెడ్డి పోరాటంతోనే ఒంటరి మహిళలకు పింఛను ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు



రేవంత్ రెడ్డి శాసనసభలో చేసిన పోరాటంతోనే ఒంటరి మహిళలకు పింఛను వచ్చిందని ఆజమ్మ అనే మహిళ అన్నారు.. ఎస్‌హెచ్‌జీలతో సమావేశంలో జోగిని వ్యవస్థ నుంచి బయటపడి దాని నిర్మూలనకు పాటుపడిన ఆజమ్మ మాట్లాడారు. జోగినిగా తాను ఎదుర్కొన్న ఇబ్బందులు, జీవనపోరాటాన్ని వివరించడంతో పాటు స్వయం సహాయక బృందంతో ఎదిగిన తీరును ఆమె వివరించారు. జోగిని వ్యవస్థ విషయాన్ని ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్నప్పుడురేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళితే రేవంత్ రెడ్డి శాసనసభలో కొట్లాడారని, క్యాన్సర్‌తో పోరాడుతున్న ఓ జోగిని వ్యథను శాసనసభలో రేవంత్ రెడ్డి వినిపించారని ఆమె గుర్తు చేశారు. ఆ పోరాటం తోనే ఒంటరి మహిళలకు పింఛను వచ్చిందని ఆమె అన్నారు. ఉచిత బస్సు ప్రయాణంతో లబ్ధిపొందుతున్న తీరును వివరించారు. జోగినిలు ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఇవ్వాలని ఆమె కోరగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. పోలేపల్లికి చెందిన పద్మమ్మ గ్రామ సంఘం భవనం నిర్మించాలని కోరగా వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ముఖ్యమంత్రి ఆదేశించారు. పద కొండేళ్ల క్రితం తన బిడ్డ అనారోగ్యంతో ఉన్నప్పుడు నాడు ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్ రెడ్డి నిమ్స్ వైద్యులతో మాట్లాడి తన బిడ్డను బతికించారని ఆమె గుర్తు చేసుకున్నారు. మొగిలమ్మ అనే దివ్యాంగురాలు వికలాంగుల సమాఖ్య ద్వారా పొదుపు చేస్తున్న విషయాన్ని వివరించారు. దౌల్తాబాద్ కు చెందిన యశోదమ్మ బడికిరాని పిల్లలను బడిలో చేర్పించి విద్యావంతులను చేసిన తీరును వివరించారు. దౌల్తాబాద్‌కు జూనియర్ కళాశాల మంజూరు చేశామని, ప్రతి ఒక్కరూ చదువుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. విద్యతోనే తామంతా పెద్దవాళ్లమయ్యామని చెప్పారు. హస్నాబాద్‌కు చెందిన వసంత అనే మహిళ హిందీలో ప్రావీణ్యం సాధించి వివిధ రాష్ట్రాల్లో పర్యటించి స్వయంసహాయక సంఘాల నిర్మాణం, పొదుపు ఆవశ్యకతపై వివరించిన తీరును వివరించారు. తమ గ్రామంలో ఎస్‌హెచ్‌జీ సమావేశాలకు భవనం నిర్మించాలని కోరగా వెంటనే మంజూరు చేయాలని సీఎస్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా బాహుబలి సినిమాలో కాలకేయునిది ఏ గ్రామమని ముఖ్యమంత్రి అడగగా... తమ గ్రామమని, ఆయన తమ మరిది అని ఆమె సరదాగా బదులిచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పందిస్తూ బాహుబలి విలన్ తమ నియోజకవర్గం పరిధిలోని వాడని చమత్కరిం చారు. ఆమె ప్రసంగం అంతా హిందీలో సాగింది.. ఈ సందర్భంగా అందరికీ హిందీ నేర్పాలని, ఇంగ్లిషు నేర్చుకోవాలని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆమెకు సూచించారు.

**తెలంగాణ ప్రభుత్వం**
**రోడ్లు మరియు భవనాల శాఖ,**

NIT No.29/TS/EE/R&B/KGM/2023-24/ Dt:17.02.2024

భద్రాద్రికొత్తగూడెంజిల్లాలో సత్తుపల్లి-పట్వారిగూడెం రోడ్డులో కి.మీ 10/0 నుండి 17/0 వరకు రోడ్డు సెఫ్టీ ఇంటర్ వెన్షన్స్ సౌకర్యం కల్పించుట. అంచనా విలువ రూ.25లక్షలు.బిడ్ డాక్యుమెంటు జారీ చేయు తేది:21.02.2024 ఉ॥11గం॥ల నుండి తేది: 24.02.2024 మ॥ 2గం॥ల వరకు. బిడ్ దాఖలుకు చివరితేది: 24.02.2024 మ॥ 2.30గం॥ల నుండి. తెరచు తేది: 24.02.2024 సా॥ 4గం॥ల వరకు. సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు పేరు & చిరునామా: శ్రీ వి.వెంకటేశ్వరరావు,బి.టెక్., డిస్ట్రిక్ట్(ఆర్&బి) అధికారి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, (ఆర్&బి) స్పెషల్ డివిజన్: కొత్తగూడెం. ఫోన్: 08744-242779. మిగతా వివరాలకు 'ఈ' ప్రొక్యూర్‌మెంట: మార్కెట్‌ప్లేస్ www.eprocurement.gov.in

సం/-జిల్లా ఆర్ & బి అధికారి
ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (ఆర్ & బి) స్పెషల్ డివిజన్ :కొత్తగూడెం
DIPR No.2778-DP/CL/ADVT/1/2023-24

# అక్షర చిట్‌ఫండ్ చైర్మెన్, మరో ఐదుగురు డైరెక్టర్లపై కేసు

- ఖాతాదారులకు డబ్బులివ్వకుండా మోసగించిన వైనం



కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) : ఖాతాదారులకు సకాలంలో డబ్బు చెల్లించకుండా మోసగించినందుకు అక్షర చిట్ ఫండ్ చైర్మన్ తో సహ మరో ఐదుగురు డైరెక్టర్లపై కరీంనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రజల సొమ్ముతో కూడబెట్టిన సొంత ఆస్తులను జప్తు చేసినందుకు తెలంగాణ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 1999 సెక్షన్ 3 మరియు 4 ప్రకారం ఈ చర్యలు తీసుకున్నారు. అక్షర చిట్ ఫండ్స్ చైర్మన్ పేరాల శ్రీనివాసరావు, ఇద్దరు డైరెక్టర్లైన సూరినేని కొండలరావు, ఉప్పల రాజేందర్ కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. కరీంనగర్‌లోని సీతారాంపూర్‌కు చెందిన శ్రీరామ్ వెంకట్ రెడ్డి విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి అక్షర ఏడు లక్షల రూపాయల చిట్టీ వేయగా, చిట్టీ గడువు ముగిసినప్పటికీ 7 లక్షల రూపాయల మొత్తాన్ని ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేసినందుకు గాను బాధితుడు మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. విచారణలో అనేక అనేక విషయాలు, ప్రజలను మోసం చేసిన విధానం వెలుగులోకి వచ్చాయి. హనుమకొండలోని సుబేదారి, వడ్డేపల్లి ఎక్స్ రోడ్ ఎస్బిహెచ్ కాలనీకి చెందిన పేరాల శ్రీనివాసరావు తండ్రి భీమ్ రావు అనే వ్యక్తి తిరుపతి రెడ్డి అనే వ్యక్తితో కలిసి సంవత్సరంలో హనుమకొండ పట్టణంలో చిట్ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థను ఏర్పాటు చేశారు. తదుపరి తిరుపతిరెడ్డి ఇట్టి సంస్థ నుండి వైదొలగగా శ్రీనివాసరావు భార్య అయిన పేరాల శ్రీవిద్య, సూర్యుని కొండలరావు, పుప్పల రాజేందర్, అలువల వరప్రసాద్, గోనె రమేష్‌లు అయిదుగురు డైరెక్టర్లుగా కొనసాగుతున్నారు. సంస్థను విస్తరించుటకు ప్రజంట్లను మేనేజర్లను నియమిస్తూ జిల్లాలైన కరీంనగర్, జగిత్యాల, నిజామాబాద్, బోధన్, ఆదిలాబాద్, పెద్దపల్లి, గోదావరిఖని,మంచిర్యాల, హైదరాబాద్, ఖమ్మం, నల్గొండ, ఇతర పట్టణాల్లో 54 బ్రాంచీల వరకు ఏర్పాటు చేశామన్నారు. వీరి అక్షర ప్రైవేట్ చిట్ ఫండ్‌లో ప్రజలు సులువుగా నమ్మి చిట్టీలు వేయుటకు అనేకమంది ఏజెంట్లను నియమించుకున్నారు. ప్రజల వద్ద నుండి చిట్‌ఫండ్ రూపంలో వసూలు చేసిన డబ్బు మొత్తాన్ని తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు పొందాలని దురుద్దేశంతో పలుచోట్ల భూములను కొనుగోలు చేస్తూ వచ్చామన్నారు. గడువు ముగిసిన కస్టమర్లకు డబ్బు చెల్లించకుండా వారిని నమ్మించుటకుగాను వారు డిపాజిట్ చేసిన డబ్బు మొత్తానికి డిపాజిట్ బాండ్ల రూపంలో ఇస్తూ కాలయాపన చేస్తూ వచ్చామన్నారు. ఈ బాండ్లు ఖాతాదారులకు ఇచ్చుట కొరకు అక్షర టౌన్షిప్ ప్రైవేట్ లిమిటెడ్, అక్షర టౌన్షిప్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలను నెలకొల్పామన్నారు. ఈ విధంగా ఇచ్చినటువంటి బాండ్ల గడువు ముగిసినప్పటికీ వాటిని తిరిగి రెన్యువల్ చేస్తూ ఖాతాదారులకు అందిస్తున్నామన్నారు. ఈ విధంగా ఏర్పాటు చేసిన సంస్థల్లో కరీంనగర్లో టవర్ సర్కిల్, మంకమ్మతోట, కోతిరాంపూర్, రేకుర్తి నాలుగు బ్రాంచీలను ఏర్పాటుచేసి వాటిలో 800 కస్టమర్లను సభ్యులుగా చేర్చుకోగలిగామన్నారు. అక్షర చిట్‌ఫండ్‌లో 25 లేదా 50 మందిని ఒక గ్రూపుగా ఏర్పాటు చేసి వారి వద్ద నుండి ప్రతినెలా చిట్ ఫండ్ డబ్బులు వసూలు చేస్తూ ప్రతి నెల చిట్‌ఫండ్ ఆక్షన్ చేస్తూ, డివిడెంట్ మొత్తాన్ని వారికి సమానంగా భాగాలుగా పంచుతూ, వచ్చిన మొత్తాన్ని సొంత ఆస్తులు కూడపెట్టేందుకు ఉపయోగించారు. గడువు తేదీ ముగిసినా కొంతమంది కస్టమర్లకు డబ్బు మొత్తాన్ని ఇవ్వకుండా వారికి అధిక వడ్డీ అందిస్తామని దానికిగాను ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేని బాండ్లరూపంలో ఖాతాదారులకు ఇస్తూ మోసగిస్తూ వచ్చారు. కస్టమర్లు డిపాజిట్ చేసిన డబ్బుతో కరీంనగర్ లోని వెదిర, వెలిచాల లో 50 ఎకరాలు వ్యవసాయ భూమి, గాడిపల్లి గ్రామంలో వ్యవసాయ భూములు నగునూరు శివారులో దుర్గామాత ఆలయ సమీపంలో కొంతమంది రైతుల వద్ద నుండి భూములు సేకరించామని విచారణలో తేలిందన్నారు. సీతారాంపూర్ చెందిన శ్రీరామ్ వెంకట్ రెడ్డి అక్షర చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఏడు లక్షల రూపాయల చిట్టి వేద తేదీ ముగిసినప్పటికీని అతని ఏడు లక్షల రూపాయలు తిరిగి ఇవ్వకపోగా పై విధంగా మోసగిస్తూ కాలయాపన చేస్తూ అనేక ఇబ్బందులకు గురిచేరని విచారణలో తేలింది. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పై ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేయడమేగాక వారిలో ముగ్గురైన హనుమకొండ కు చెందిన అక్షర చిట్ ఫండ్ చైర్మన్ చీరాల శ్రీనివాసరావు, హనుమకొండలోని గోపాల్పూర్‌కు చెందిన సూరినేని కొండలరావు, హనుమకొండలోని కాజీపేటకు చెందిన పుప్పల రాజేందర్‌లను బుధవారం అరెస్ట్ చేసి సెకండ్ అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. కేసు పూర్వపరాలు పరిశీలించిన మేజిస్ట్రేట్ నిందితులను 14 రోజుల రిమాండ్ విధించగా, వారిని కరీంనగర్ జైలుకు తరలించారు. గతంలో కూడా వీరిపై పలు పోలీస్ స్టేషన్లయందు నందు అనేక కేసులు నమోదు కాబడి ఉన్నాయన్నారు. కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్, హనుమకొండలోని సుబేదారి పోలీస్ స్టేషన్‌లలో కేసులు నమోదు కాబడి ఉన్నాయని విచారణలో తేలింది.

# వనదేవతల ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి



- ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి

చిట్యాల/మొగుళ్లపల్లి (జనంసాక్షి) : కోరిన వారి కోరికలు తీర్చుతూ కొంగు బంగారమై నిలిచే వనదేవతలైన సమ్మక్క సారలమ్మ తల్లులు ప్రజలను చల్లగా చూస్తూ సుఖ సంతోషాలతో కలకాలం వర్ధిల్లాలని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి వేడుకున్నట్లు తెలిపారు. బుధవారం ములకలపల్లి మొగుళ్లపల్లి గ్రామాల మధ్య నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతర, అలాగే చిట్యాల మండలంలోని వెంచరామి గ్రామ శివారులోని పూరేడు పుట్ట వద్ద వెలిసిన సమ్మక్క సారలమ్మ దేవతల గద్దెలను ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ మేడారాలుగా విలసిల్లు తున్నటువంటి సమ్మక్క సారలమ్మ గద్దెలని జాతరకు వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకొని తాను అధికారంలో ఉన్న సమయంలోనే సంపూర్ణంగా అభివృద్ధి చేయడం జరిగిందని, పెరుగుతున్న రద్దీని దృష్టిలో పెట్టుకొని ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్నటువంటి నాయకులు మరిన్ని సౌకర్యాలు కల్పించి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని ఆయన కోరారు. నైన్ పాక గ్రామ శివారులో ఉన్న శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రజా క్షేమం కోసం పూజలు నిర్వహించారు. ఏకశిలకు నలువైపులా దేవత మూర్తులు కొలువైన ఈ దేవాలయానికి మరమ్మతులు చేపట్టి అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి తను కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టేకుమట్ల జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, మొగుళ్లపల్లి జెడ్పిటిసి జోరుక సదయ్య ఎంపీపీ యారా సుజాత సంజీవరెడ్డి, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, చిట్యాల బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చింతల రమేష్, పుల్లూరు సతీష్, కురుమిళ్ళ కుమారస్వామి, ఎండి శంషుద్దీన్, కచ్చు మల్లేష్ ,శ్రీనివాస్, బొమ్మ శరత్ ,సంగ రాజేందర్, మాజీ సర్పంచ్ సిద్ధంకి భాస్కర్ , నందు నాయక్, దొడ్డే శంకర్, తీగల బాలకృష్ణ, జన్నే యుగంధర్ , గొల్లపల్లి రాజు, వెంకట్ నాయక్, ఉప్పుల కిరణ్, గురుకుంట్ల కిరణ్, కోడల రాజమల్లు ,కుర్మిళ్ళ ప్రశాంత్, పాల్గొన్నారు.

# మేడారం జాతరలో పాముకాటుకు గురైన మహిళ



వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) : మేడారం సమ్మక్క సారలమ్మ జాతర కోసం వచ్చిన ములుగు జిల్లాకు చెందిన కాసెట్టి లక్ష్మి పాము కాటు గురైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. అయితే పాముకు కటుకు గురైన లక్ష్మిని వెంటనే సంబంధిత కుటుంబ సభ్యులు మేడారం సమ్మక్క సారలమ్మ గద్దె సమీపంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా సంబంధిత వైద్యులు పరీక్ష చేసి తగిన చికిత్స అందించడంతో లక్ష్మికి ఎలాంటి ప్రాణహాని జరగలేదు. సిబ్బంది తగిన చికిత్స అందించడం తో కుటుంబ సభ్యులు సంతోషంగా ఉన్నారు.

# ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 21, (జనంసాక్షి) : జిల్లాలో చేపట్టిన ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను పకడ్బందీగా అమలు చేసే విధంగా అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వి. రాములు, హరికృష్ణతో కలిసి జిల్లాలోని తహసిల్దార్లతో ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లాకు సంబంధించి రాష్ట్రస్థాయి సి.ఎం. ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రథమ ప్రాధాన్యతనిస్తూ పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం దిశగా తగు చర్యలు తీసుకోవాలని, దరఖాస్తు అందిన వారం రోజులలోగా పరిష్కరించే విధంగా దృష్టి సారించాలని తెలిపారు. ధరణి పోర్టల్ లో నమోదు అయిన భూ సంబంధిత విషయాలపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరపాలని, దరఖాస్తులను 3 క్యాటగిరీలుగా విభజించి త్వరితగతిన పరిష్కరించాలని, రహదారులు, ప్రాజెక్టుల నిర్మాణం ఇతర అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా చేపట్టిన భూ సేకరణకు సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మీ –సేవ ద్వారా వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని, మంచిర్యాల డివిజన్ పరిధిలో 1025, బెల్లంపల్లి పరిధిలో 205 ధృవపత్రాల సంబంధిత దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయాలని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కొరకు అందిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన లబ్ధిదారుల ఎంపికకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాకు సంబంధించి హై కోర్టు, లోకాయుక్త, హెచ్.ఆర్.సి.లో పెండింగ్ లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని అక్రమ ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి స్వాధీన పరుచుకుని విధంగా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై నిబంధనల మేరకు చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో పూర్తిస్థాయిలో పోలింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని 21 మారుమూల గ్రామాలలో 18 సంవత్సరాల వయసు నుండి అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో పోలింగ్ శాతం తక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు ఓటు యొక్క ఆవశ్యకత వివరించి 18, 19 సంవత్సరాలు వయసు నుండి ఓటరు జాబితాలో నమోదైన వారు ఖచ్చితంగా ఓటు వేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల తహసిల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడిని జయించి పరీక్షల్లో విజయం సాధించాలి

- డీఈఓ శైలజ



బెల్లంపల్లి, ఫిబ్రవరి, 21, (జనంసాక్షి) : ఒత్తిడిని జయించి పరీక్షల్లో విజయం సాదించాలని డీఈఓ శైలజ అన్నారు. బుధవారం బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫేర్ వెల్, స్పోర్ట్స్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రానున్నది పరీక్షల సమయం కావున సమయం చాలా విలువైనదని, సమయాన్ని సద్వినియోగం చేసుకొని, పరీక్షలలో పాసై ఉన్నత లక్ష్యాల కొరకు కృషి చేసి ప్రణాళిక బద్ధంగా చదివి మంచి పౌరులుగా ఎదిగలన్నారు. మీకుటుంబానికి, మీరు చదివిన కళాశాలకు పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వం ఎన్నోరకాల సహాయ సహకారాలు అందించడం వల్ల కళాశాలలో అన్ని సౌకర్యాలతో ఎస్సి, ఎస్టీ, బీసీ విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉన్నదని, మన మంచిర్యాల జిల్లాలోనే అత్యధిక మంది విద్యార్థులు చదువుచున్న కళాశాలని కొనియాడారు. ఎన్ఎస్ఎస్ విభాగం జిల్లా కన్వీనర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్ మాట్లాడుతు జిల్లాలో బెల్లంపల్లి (బాలుర) కళాశాలకు ప్రత్యేక స్థానం ఉందని ఏ కార్యక్రమాన్ని అయిన చాలా ప్రత్యేకంగా నిర్వహిస్తారని, వాలంటర్లు జిల్లా, రాష్ట్రస్థాయిలో సేవా కార్యక్రమల్లో పాల్గొనాలని సూచించారు. ప్రిన్సిపాల్స్ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీ లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థులు మంచి మార్కులతో పాసై మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవలని కోరారు. బెల్లంపల్లి సిఓఈ ప్రిన్సిపాల్ సైదులు మాట్లాడుతు ప్రైవేటు దీటుగా కళాశాల విద్యార్థులు చదువుతున్నారని, ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆశీస్సులు అందించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆవునూరి ఆంజయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఉన్న తక్కువ సమయాన్ని సద్వినియోగించుకొని మంచి మార్కులతో అందరు పాసై కళాశాల పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని విద్యార్థులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యల పాల్గొని విజయవంతం చేశారు.

# పవిత్ర రంజాన్ మాసంలో షబే బరాత్‌కు సకల సౌకర్యాలు కల్పించండి

- ఇఫ్తార్ వేళల్లో ట్రాఫిక్ పోలీసుల తనిఖీల నుంచి మినహాయించండి
- ఫుట్ పాత్, చిరు వ్యాపారులు, హెూటళ్లు, హలీస్ స్టాల్స్, కిరాణా షాపులు, ఫ్రూట్స్, కూరగాయల షాపులకు మినహాయింపు కల్పించండి
- జిల్లా కలెక్టర్‌కు, పోలీస్ కమిషనర్‌కు, మేయర్‌కు, మున్సిపల్ కమిషనర్‌కు, విద్యుత్ ఎస్ఈకి ఎంఐఎం నేతల వినతి పత్రం



కరీంనగర్, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) : పవిత్ర షాబాన్ మాసం సందర్భంగా ఈనెల 25న నిర్వహించుకునే షబే బరాత్ జాగ్నేకి రాత్ జాగారం కు సంబంధించి, ముస్లిం స్మశానవాటికలలో వద్ద ఏర్పాట్లు చేయాలని, మార్చ్ 11 నుండి ప్రారంభమయ్యే పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నగరంలోని అన్ని మస్జిదుల వద్ద, అధికారులు చేయాల్సినటువంటి ఏర్పాట్లపై కరీంనగర్ ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్కు పోలీస్ కమిషనర్ కు, మేయర్ యాదగిరి సునీల్ రావుకు, నగరపాలక సంస్థ కమిషనర్ కు జిల్లా ట్రాన్స్కో ఎన్పీడీసీఎల్ ఎస్ఈలకు బుధవారం వినతిపత్రాలు అందజేశారు. రంజాన్ పండగ ఏర్పాట్లకు ప్రభుత్వం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మేయర్ సునీల్ రావు, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రంజాన్ నెలలో నగరంలో ముస్లిం కాలనీల్లో, మస్జిద్ లలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మసీదుల వద్ద నీటి టాంకర్లను ఏర్పాటు చేయడంతో పాటు నగరంలో నీటి ట్యాంకర్ల కొరత లేకుండా చూడాలని సూచించారు. నగరంలో మసీదుల వద్ద అదనపు క్లీనింగ్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఎక్కడ కూడా అపరిశుభ్ర వాతావరం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డ్రైనేజి లను శుభ్రపరచాలని, మస్జిద్ లలో పనిచేస్తున్న ఇమామ్ లకు , మౌజన్ లకు జీతాలు రిలీజ్ చేయాలన్నారు. రంజాన్ నెల కోసం కరీంనగర్లో ఏర్పాటు చేసిన విధంగా అన్ని మున్సిపల్ ఏరియాలో గ్రామాలలో ఏర్పాటు చేయాలని కోరారు. దింతో పాటు నగరంలో కిరాణా షాపులు, ఫ్రూట్స్, కూరగాయలు, హెూటల్స్, హరీస్ స్టాల్స్ లకు 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని , ఫుట్ పాత్ ల వద్ద అమ్ముకునే చిరు వ్యాపారులను పోలీసులు ఇబ్బందులు పెట్టకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కు.. పోలీస్ కమిషనర్ కు నగరపాలక సంస్థ కమిషనర్కు ఎంఐఎం నేతలు విజ్ఞప్తి చేశారు. వేసవికాలం దృష్ట్యా రంజాన్ నెలలో నమాజ్ సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని అదనపు లోడ్ పడినపుడు ఇబ్బందులు లేకుండా ట్రాన్స్ ఫార్మర్ లు ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రీట్ లైట్స్ ఇబ్బందులు లేకుండా చూడడంతో పాటు మసీదుల వద్ద లైటింగ్ ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు.. చెత్త సేకరణ పూర్తి స్థాయిలో చేపట్టాలని చెత్త సేకరణ ఆటోలు పూర్తిగా అన్ని కాలనీలో తిరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, మేయర్ లు మాట్లాడుతూ రంజాన్ నెలను ప్రశాంతమైన వాతావరణంలో విజయవంతంగా జరుపుకోవాలని సూచించారు. మసీదుల వద్ద శామియానాలు , వాటర్ ఫెసిలిటీ, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. రంజాన్ నెలకు సంబంధించి ఏర్పాట్లపై త్వరలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. అన్ని కాలనిల్లో తాగునీటికి ఎక్కడ ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. మంచినీటి ట్యాంకర్లు అదనంగా ఏర్పాటు చేయాలని సూచించారు..ఓవర్ లోడ్ పడినప్పుడు ఇబ్బందులు లేకుండా ట్రాన్స్ఫార్మర్లు అదనంగా ఉంచడంతో పాటు మొబైల్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయాలన్నారు.. అదనపు శానిటేషన్ టీమ్స్ ని ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ కి సూచించారు.. ఎంఐఎం నేతలు కోరిన విధంగా రంజాన్ మాసం సందర్భంగా షాపులు 24 గంటలు నడుపుకోవడాన్ని పరిశీలించాలన్నారు.. ఫుట్ పాత్ ల పై ఉండే చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. రంజాన్ నెలలో ఇఫ్తార్ తో పాటు సహార్ సమయాల్లో తనిఖీల పేరుతొ ఇబ్బందులు కలిగించద్దని ట్రాఫిక్ పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని పోలీసు కమిషనర్ కు ఎంఐఎం నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మరియు డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎమ్ఐఎం నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీలు ఖమరుద్దీన్, ఆతిన, కోశాధికారి ఇబ్రహీం, కార్పొరేటర్ అఖిల్ ఫిరోజ్, నాయకులు అలీబాబా, అజర్ దబీర్, వివిధ డివిజన్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# రాంజీ గోండు అమరవీరులకు నివాళి

-బండి సంజయ్, ఏలేటి మహేశ్వర్ రెడ్డి



నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి21 (జనంసాక్షి) : కొమురం భీమ్ విజయ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా నిర్మల్ కు విచ్చేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్కి బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కేంద్రంలోని వెయ్యి ఉరిల మర్రి వద్ద అమరవీరుల స్థూపం వద్ద నాయకులు నివాళులర్పించారు. ఈ సంధర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడైతే వెయ్యి ఉరిల మర్రి చెట్టు ఉందో అక్కడే రాంజీ గోండు స్మారక అమరవీరుల స్థూపం ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ మేరకు నిర్మాణ స్థలంలో బండి సంజయ్ గారితో కలిసి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసౌకర్యాలు కల్పించిన మహనీయుడు

# మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్

*స్వాతంత్ర్య సమర యోధుడు, విద్యావేత్త, స్వాతంత్ర భారతదేశంలో మొట్టమొదటి కేంద్ర విద్యా శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి భారత దేశ విద్య వ్యవస్థను నిర్మించి దేశంలోని ప్రజలందరికీ కుల మత జాతి స్త్రీ పురుష భేదం లేకుండా జాతి జనులందరికీ కావలసిన విధంగా విద్యా సౌకర్యాలను అందించిన మహనీయుడు మహానుభావుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్. బహుముఖ ప్రజ్ఞాశాలి నిస్వార్థంతో దేశ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని దేశ ప్రజలను స్వతంత్రం వైపు నడిపించి హిందూ ముస్లిమ్స్ దేశానికి రెండు కళ్ళు అని భావించి హిందూ ముస్లిం ఐక్యత కోసం పోరాటం చేసి దేశానికి స్వతంత్రం తెచ్చేంత వరకు తన పోరాటాన్ని ఆపలేదు పది సంవత్సరాలు జైలు జీవితం గడిపినప్పటికీ దేశ స్వతంత్రమే తన యొక్క ఆశయం దేశ ప్రజలకు విద్యను అందించటమే తన యొక్క ధ్యేయంగా భావించిన మహనీయుడు. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్.*



1888 నవంబర్ 11, మక్కా, హిజాజ్ అంతంలో జన్మించారు తండ్రి ఖైరుద్దీన్ అహ్మద్, తల్లి ఆలియా బేగం. ఈజిప్ట్ లోని కైరోలు అల్-అజహర్ విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసించి అరబిక్, ఉర్దూ, బెంగాలీ, పారసిక్, ఇంగ్లీష్ బహు భాషలో ప్రజ్ఞాశాలిగా నిలిచి. తన తండ్రి ఖైరుద్దీన్ అహ్మద్ భారతదేశంలోని కలకత్తాలో స్థిరపడగా కలకత్తా నుంచి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ స్వతంత్ర ఉద్యమం వైపు అడుగులు వేశాడు.

1912 లో భారతదేశానికి తిరిగి వచ్చి భారత జాతీయ కాంగ్రెస్ లో చేరారు. గాంధీజీకి అత్యంత సన్నిహితులలో ఒకరిగా గుర్తింపు పొందారు. 1920 వ సంవత్సరంలో జరిగిన ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణ ఉద్యమం కీలక పాత్ర పోషించారు. 1930 సంవత్సరంలో జరిగిన ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలోనూ 942వ సంవత్సరంలో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమం వంటి అనేక స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొన్నారు. 1947 లో భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత మొదటి విద్యా మంత్రిగా నియమితులయ్యారు.



**పూసపాటి వేదాద్రి**
కవి, సాహితీ విశ్లేషకులు
9912197694

1940 46 సంవత్సరాల లో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా చేసి 1947 దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత 1947-1958 వరకు భారతదేశ కేంద్ర విద్యా శాఖ మంత్రిగా చేశారు. 14 సంవత్సరాల లోపు బాల బాలికల అందరూ విద్య నేర్చుకోవాల్సిన అవసరము ఆవశ్యకత ఉంది అనే విషయాన్ని దేశ ప్రజలందరికీ తెలియజేసి ప్రాథమిక విద్య తప్పనిసరి చేసిన ప్రముఖుడు. దేశం అభివృద్ధిలో హిందూ ముస్లింలు ఐక్యతగా భాగస్తుల అవ్వాలని. ముస్లిం సమాజం యొక్క అభివృద్ధి ముస్లిం మతంలో ఉన్న బాలికలు స్త్రీల విద్య మీద ఆధారపడి ఉందని చెప్పి నాటి కాలంలో స్త్రీ విద్య అభివృద్ధికి అనేక పాఠశాలలు కళాశాలలో నిర్మించటం వాటిని సరైన విధంగా నిర్వహించే చర్యలను చేపట్టారు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్.

భారతదేశ విద్యా వ్యవస్థను ఆధునీకరించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఇండియన్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ టెక్నాలజీ సంస్థలను స్థాపించారు. ఇండియన్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ మెడికల్ కాలేజీ అభివృద్ధికి కృషి చేశారు. భారతదేశంలో ప్రాథమిక విద్యను ఉచితంగా మరియు నిర్బంధంగా చేయడానికి ఆయన చొరవ తీసుకున్నారు. ఒక గొప్ప పండితుడు, రచయిత, జర్నలిస్ట్ గా కూడా గుర్తింపు పొందారు. "ఆజాద్" అనేది ఆయన కలంపేరు, దీని అర్థం "స్వేచ్ఛ". మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ ఒక గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడు, విద్యావేత్తగా భారతదేశానికి అందించిన సేవలకు గాను 1992 సంవత్సరంలో భారత ప్రభుత్వం మౌలానా అబ్దుల్ కలాం భారతరత్న అవార్డును ప్రకటించటం భారత జాతికే గర్వకారణంగా భావించవచ్చు.

### కుక్కలున్నాయి జాగ్రత్త

మొరుగుతే కానీ నిద్రలేవని
మత్తు
కరిస్తే కానీ కదలని అలసత్వం
కరిచాక అరిచింది ప్రభుత్వ
యంత్రాంగం!
చేతులు కాలాక ఆకులు అన్నట్లు
పిల్లలు చచ్చాక కుక్కలు పట్టాలా
కోర్టులు తీర్పులు చేయాలా!
నష్టాన్ని ఎవరు పూడుస్తారు
ఖజాన మొత్తం ఖాళీ అయినా
పసివాన్ని తిరిగి తేగలమా!
కుక్కలపై నియంత్రణ లేని
యంత్రాంగానికి శిక్ష వద్దా!
ఎలా మెదలాలో పిల్లలకు
శిక్షణా?
ఎప్పుడూ నియంత్రణ చర్యలే
నివారణ చర్యలు ఉండవా
ప్రజల క్షేమం సంక్షేమం ఎక్కడ!
ఇంటికో కుక్కని పెంచండి
ఎన్నికలప్పుడు వొదులండి
జాగ్రత్త.....
అప్పుడు మొదలవుతుంది!!

**జగ్గయ్య.జి**
**9849525802**

### జీవనది తెలుగు...

ప్రసరణ శీలంతో
ప్రవహించే జీవనది
ప్రబోధమై పరిఢవిల్లే
జ్ఞాన నిధి
అక్షరమై అలరారే
విశ్వజ్యోతి
ఆలోచనల చూపులను
వెలిగించే
చైతన్య చేతన
క్రియాశీలక సంఘర్షణై
పరివ్యాప్తమైన జీవన
స్వరం
మనుగడకు గమ్యం
మాటకు శ్రుతి
ఆత్మలో అలికిన తడి
ఆత్మీయతకు
అంకురార్పణ
ఆత్మగౌరవపు కీర్తిపత్రం
అతీత భావావేశం
సృజనకు కొలమానం
నిప్పుసెగ లాంటి
జ్వలనం
ఎగసిపడే నినాద రూపం
కట్టుపడే ఆశయం
పురివిప్పే స్వాభిమానం
ఒదిగి వచ్చే
సంయమనం
మనోరంజక సదృశ
దృశ్యం
చరిత్రే వెలికి తీసిన
సార్వకాలిక సత్యం
భాషల్లో తెలుగే
జగజ్జేయం
కొడిగట్టకుండా
మనం అరచేతులడ్డుదాం
మనోరంజకంగా
భాషాదృశ్యాన్ని
ఆవిష్కరిద్దాం
పరిమళాలను
పరివ్యాప్తం చేద్దాం

**డా॥ తిరునగిరి శ్రీనివాస్**

# 'ఇండియా' కూటమి బలపడుతున్నదా?

*కాంగ్రెస్ పార్టీ తో కూడిన ఇండియా కూటమి బల పడుతున్నదా? అంటే అవును ఇండియా కూటమి బలపడుతున్నది. దేశంలో తాజా పరిస్థితులు అదే చెబుతున్నాయి. పంజాబ్ లోని చండిగడ్ మేయర్ పదవి ని మెజారిటీ లేనప్పటికి తొండి చేసి, ఎన్నికల అధికారిని మేనేజ్ చేసి, అక్రమ పద్ధతిలో దక్కించుకున్న బీజేపీ కి సుప్రీం కోర్ట్ గట్టి షాక్ ఇచ్చింది. ఇక్కడ కాంగ్రెస్, ఆప్ పార్టీ ఐక్యంగా ఉండడం వల్ల మేయర్ పదవి, బీజేపీ ఎన్ని అక్రమ విధానాలకు పాల్పడినా చివరికి ఇండియా కూటమి అభ్యర్థి కే మేయర్ పదవి దక్కింది. దీనితో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ సీఎం కేజీరీ వాల్ ఇండియా కూటమి కలిసి పోటీ చేస్తుందని, కాంగ్రెస్ తో కలిసి ఢిల్లీ లో పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించారు.*



నిజానికి కేజ్రీవాల్‌కు ఇండియా కూటమి వెంట, కాంగ్రెస్ వెంట ఉండాల్సిన పరిస్థితి ఉన్నది. పార్లమెంట్ లో ఇండియా కూటమిని విచ్చగొట్టి లబ్ది పొందాలని బీజేపీ భావిస్తున్నది. ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం సిసోడియా, మరో మాజీ మంత్రి, ఒక ఎంపీ లను జైల్లో పెట్టినారు. కేజీరీ వాల్ ను కూడ ఇబ్బంది పెడుతున్నారు. ఈడీ, సిబిఐ, ఐటి దాడులు, విచారణల పేరిట ఆగం ఆగం చేస్తున్నారు. అటు బీహార్ లో ఇండియా కూటమి ప్రభుత్వం ను సీఎం నితీష్ కుమార్ ను తమ వెంట పెట్టుకుని బీజేపీ కూల్చేసింది. అయినా అక్కడ ఆర్జెడి నేత మాజీ సీఎం లల్లూ ప్రసాద్ యాదవ్ అయినా, మాజీ డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్ అయినా స్ట్రాంగ్ గానే ఇండియా కూటమి లోనే ఉన్నారు. కామ్యూనిస్ట్ పార్టీ లు స్ట్రాంగ్ గానే ఉన్నాయి. బీహార్ లో నితీష్ కుమార్ చీటికి, మాటికీ గోడ దునుకుడు రాజకీయాన్ని బట్ట బయలు చేసి, జనం ఆయనకు, ఛీ అనేట్లు చేయడం లో తేజస్వి విజయం సాధించారు, అని పేర్కొనవచ్చు, ఇండియా కూటమి కి యూపీ లో సమాజ్ వాది పార్టీ నేత, మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ ఎస్సెట్ గా పేర్కొనవచ్చు! ఝూర?ండ్ మాజీ సీఎం హేమంత్ సొరెన్ ను అరెస్ట్ చేయించి, జైల్లో పెట్టించి లబ్ది పొందాలని, బీజేపీ వేసిన పాచిక ఫలించలేదు. అక్కడ కాంగ్రెస్, ఝూర?ండ్ ముక్తి మోర్చా కూటమిని, అంటే ఇండియా కూటమిని బీజేపీ చీల్చేలేక ఫెయిల్ అయిపోయింది. ఇలా బీజేపీ కి ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో గట్టి ఝూట్కాలే పడుతున్నాయి. సుప్రీం కోర్ట్ ఎలోక్ట్రాల్ బాండ్స్ ద్వారా రాజకీయ పార్టీ లు గుప్త చందాలు పొందే విధానం ను రద్దు చేయడం కూడ బీజేపీ కి ఝట్కా లాంటిదే అంటే అతిషయోక్తి కాదు! మరో వైపు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ న్యాయ్ యాత్ర స్పందన చాలా బాగున్నది. ప్రజలు రాహుల్ ఉదాహరణల తో చెబుతున్న విషయాలను గమనిస్తున్నారు. స్పందిస్తున్నారు. పీఎం నరేంద్ర మోడీ మాటలకు, చేతలకు పొంతన లేని, తానా షాహీ పాలన మీద అవగాహనకు వస్తున్నారు. బీహార్, ఉత్తర్ ప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో పార్లమెంట్ ఎన్నికల్లో 'ఇండియా కూటమి' కలిసి పోటీ చేయడం వల్ల మాత్రమే బీజేపీ ని ఓడించే పరిస్థితి ఉంటుంది, అనేది ఇప్పుడు కాంగ్రెస్ సహా ఇండియా కూటమి లోని దాదాపు అన్నీ పార్టీలు గుర్తిస్తున్నట్లు, తాజా రాజకీయ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. అందుకే ఇటు కేజీరీ వాల్ అయినా, అటు అఖిలేష్ యాదవ్ అయినా ఇండియా కూటమి కలిసి పోటీ చేస్తుందని ప్రకటన చేస్తున్నారు, అనిపిస్తున్నది. దేశంలో ఇండియా కూటమి బలం పుంజుకుంటున్నది, అనడానికి, ఐక్యంగా ఉన్నది అనడానికి ఇంతకన్నా మంచి సంకేతం ఏముంటుంది! తెలంగాణ లో కాంగ్రెస్ బలం పుంజు కున్నది. తప్పని సరిగా ఎంపీ స్థానాలు ఈ సారి కాంగ్రెస్ కు 12 దాటుతాయి. బీజేపీ, బిఆర్ఎస్ కలిసి పోటీ చేసినా, విడి విడి గా పోటీ చేసినా లౌకిక వాద తెలంగాణ లో ఆ పార్టీ లకు ప్రయోజనం ఉండదు. ఈ పార్లమెంట్ ఎన్నికల తర్వాత బి ఆర్ఎస్ కు మనుగడ కష్టమే అనక తప్పదు! నేల మీది నిజం ఇది! మొత్తం సౌత్ ఇండియా లో ఇండియా కూటమి దే హవా! అనే పరిస్థితి ఉన్నది. తెలంగాణ లో సీఎం రేవంత్ రెడ్డి పాలన కు ప్రజల మద్దతు బాగున్నది. రాష్ట్రం లో గత పది ఏండ్లుగా లేని ప్రజాస్వామ్యం పునరుద్ధరణ జరిగింది, నోరు తెరిచి స్వేచ్ఛగా జనం ప్రభుత్వం మంచి, చెడ్డలను గురించి మాట్లాడే స్వాతంత్ర్యం, నిరసనలు, డిమాండ్లు తెలిపే పరిస్థితి వచ్చిందని, సంతోషంగా ఉన్నారు. సీఎం ను సైతం సామాన్యుడు కలిసే పరిస్థితి ఉన్నది. కాబట్టి తెలంగాణ లో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ కే జనం నీరాజనం పట్టే పరిస్థితి ఉంది, అంటే అతిషయోక్తి కాదు! వామపక్షాలు, టిజెఎస్ లతో కాంగ్రెస్ పొత్తు ఉండనే ఉన్నది! మొత్తంగా బీజేపీ, ఎన్డిఎ, పీఎం మోడీ, హోమ్ మంత్రి అమిత్ షా ల జాదు ఈసారి దేశంలో ఇండియా కూటమి ముందు పని చేసే పరిస్థితి కనిపించడం లేదు! అయితే ప్రభుత్వం, బీజేపీ ఒడిలో పది ఏండ్లు ఊయల లు ఊగుతున్న మెజారిటీ మీడియా మాత్రం పీఎం మోడీకి ఈ సారి, ఆయన చెప్పిన మాటలనే రిపీట్ చేస్తూ 370 స్థానాలు ఖాయం అంటూ, హ్యాట్రిక్ అంటూ స్టోరీ లు చేస్తూనే ఉన్నారు. ఈ పది ఏండ్లలో పెరిగిన నిరుద్యోగం, అసమానతలు, రైతుల ఆత్మ హత్యలు, సమస్యలు, అధిక ధరలు, రాజకీయ అవినీతి, ప్రశ్నించే వారిని జైలు పాలు చేసిన సంఘటనలు, జైల్లోనే ఉంది మరణించిన స్టాన్ స్వామి, గురించి అక్కరలేదు! పేదరికం వద్దు! సిర్ఫ్ మోడీ, మోడీ అంటూ జీవించడమే కావాలి! వెయిట్ అండ్ సీ! ఏమి జరుగనున్నదో? మార్పు కోసం పరితపించే వారు తమ సత్తా ను చూపే బ్యాలెట్ ముందు నిజాయితీ ప్రదర్శించే సమయం ఆసన్నం అయ్యింది!



**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# ప్రజాస్వామ్యానికి ప్రాణం పోసిన సుప్రీంకోర్టు

అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతున్న భారతదేశంలో నేడు నోట్లు, ఓట్లు, సీట్లు అనే ధోరణిలో ఎన్ని కలు నిర్వహించబడుతున్న తరుణంలో నేడు ఏ ఎన్ని కలు కూడా న్యాయంగా జరుగుతున్న దాఖలాలు కనిపించడం లేదు అనే విమర్శలు సర్వసాధారణంగా వెలువెత్తుతూనేఉన్నా యి. సాధారణంగా ఎన్ని కల్లో అభ్యర్థులు ఓట్ల కోసం ఓటర్లను అనేక విపరీత అంశాలతో పభ్రావితం చేస్తూ పజ్రాస్వా మిక హననానికి పాల్పడుతున్నారనే విమర్శలు అనేకంగా వెలుగుచుస్తూ నేఉన్నా యి. ఎన్ని కల అపహాస్య ప్రక్రియలో భాగంగా తాజాగా మరో కొత్తతరహాలో చండిఘడ్ మేయర్ ఎన్ని కల అనంతరం ప్రిసైడింగ్ అధికారి అనిల్ మాసీ బ్యా లెట్ పత్రాలను తారుమారు చేసి కెమెరాలకు అడ్డంగా దొరికిపోవడాన్ని గమనించవచ్చు . ఎన్ని కల విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన ఒక ప్రిసైడిజింగ్ అధికారి తానే స్వయంగా బ్యాలెట్ పత్రాలను తారుమారు చేసి విరుద్ధ ఫలితాలను ప్రకటిస్తే ఇక 'ఆ ఎన్నికల ఫలితాలు బూటకం' అని చెప్పడంలో ఏమాతంస్రందేహం లేదు.

చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ( బి.జె.పి) నుంచి మనోజ్ సోంకర్, పతిప్రక్షాల కూటమి (ఆప్ - కాంగ్రెస్) అభ్యర్థిగా కుల్దీప్ సింగ్ పోటీచేశారు. ఈ ఎన్నికలో సంఖ్యాపరంగా చూసుకుంటే ఆప్ - కాంగ్రెస్ అభ్యర్థివిజయం సాధించాల్సి ఉన్ననూ అలా జరగలేదు. ఓటు వేసిన ఆప్ - కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఎనిమిదిమందికౌన్సిలర్లబ్యాలెట్ పత్రాలను ప్రిసైడింగ్ అధికారిఅనిల్ మాసీతారుమారు చేసివాటిని చెల్లవని ప్రకటించి తద్వారా ప్రత్యర్థి పార్టీ అయిన బీజేపీ అభ్యర్థి విజయం సాధించినట్లుగా ప్రకటించడం వివాదానికి దారి తీసిన విషయాన్ని సృష్టంగా గమనించవచ్చు. మొత్తం 36 మందిసభ్యులు గల చండీగఢ్ కార్పొరేషన్ కౌన్సిల్‌కు ఎన్నికలు జరుగగా చండీగఢ్ మేయర్ ఎన్నికల లెక్కింపు జరిపిన రిటర్నింగ్ ఆఫీసర్ అనిల్ మాసీ ఆప్ - కాంగ్రెస్ కూటమి 20 ఓట్లు సాధించగా వాటిలో 8 ఓట్లు అస్పష్టంగా ఉన్నాయి అని పేర్కొని దరిమిలా ఆ ఓట్లు చెల్లవని ప్రకటించి అప్రజాస్వామికంగా వ్యవహరించిన తీరు ఏమాత్రమూ సహేతుకం కాదు. తత్ఫలితంగా ఆ బలాబలాలు తారుమారు కావడం అప్రజాస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తుందని చెప్పవచ్చు. అంతిమంగా అలా చెల్లిన ఓట్లలో ఆప్ అభ్యర్థికి 12, బిజెపి అభ్యర్థికి 16 ఓట్లు వచ్చాయని నిర్ధారించి 16 ఓట్లతో బి.జె.పి అభ్యర్థి మనోజ్ సోంకర్ గెలిచినట్లుగా రిటర్నింగ్ అధికారి అనిల్ మాసీ ప్రకటించడం వివాదానికి ఆజ్యం పోసిందని చెప్పవచ్చు. ఓట్లలెక్కింపు సజావుగా జరిగి ఉంటే కాంగ్రెస్ పార్టీమద్దతు కలిగిన ఆప్ అభ్యర్థి సునాయాసంగా గెలిచి ఉండేవారు అనేదిజగమెరిగిన నగ్నసత్యం. కాని ఫలితం తారుమారు కావడంతో ఈ చండీగఢ్ మేయర్ ఎన్నికల ఓట్ల లెక్కింపు తీరును సవాల్ చేస్తూ ఆప్ కౌన్సిలర్ కుల్దీప్ ఎన్నికపై స్టే ఇవ్వాలని ముందుగా హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు నిరాకరించడంతో ఆయన సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేయడం గమనార్హం.

చండీగఢ్ మేయర్ ఎన్నికల తీరును సవాల్ చేస్తూ ఆప్ కౌన్సిలర్ కుల్దీప్ దాఖలు చేసిన పిటిషన్పైసి.జె.ఐ. జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ పార్థీవాలా మరియు జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారణను చేపట్టింది. బ్యాలట్ పత్రం మీద ఓటరు వేసిన గుర్తును స్వయంగా రిటర్నింగ్ అధికారిఅనిల్ మాసిహ్ చేతితో చెరిపేసి ఫలితాన్ని తారుమారు చేసిన దృశ్యాన్ని సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తిడి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోనిసుప్రీంకోర్టుధర్మాసనం వీడియోలో చూసితీవ్రఅసహనాన్ని వ్యక్తీకరించడాన్ని గమనించవచ్చు. ఎన్నికల నిర్వహణ, కౌంటింగ్ సమయంలో ప్రిసైడింగ్ అధికారివ్యవహరించిన తీరును సుప్రీంకోర్టు ధర్మాసనం తీవంగ్రా తప్పుపట్టడాన్ని చాలా సృష్టంగా గమనించవచ్చు. ఎన్నికల చివరిదశను కోర్టుగదిలో పరిశీలించి ఓట్లలెక్కింపును




సుప్రీంకోర్టు ధర్మాసనం స్వయంగా వీక్షించడం సుప్రీంకోర్టు చరిత్రలోనే తొలిసారి కావడం గమనార్హం. మొత్తం ఎన్నికల పక్రియను చెల్లనిదిగా పక్రటించడం లేదని, ఓట్ల లెక్కింపు ప్రక్రియలో అవకతవకలను మాత్రమే పరిగణనలోకి తీసుకుని రిటర్నింగ్ అధికారిఅనిల్ మాసిహ్ 'ఎక్స్' గుర్తులు వేసి చెల్లవని ప్రకటించిన 8 ఓట్లు ఆప్ అభ్యర్థికే దక్కుతాయి అని ధర్మాసనం వెల్లడించడాన్ని సృష్టంగా గమనించవచ్చు. ఫలితంగా మేయర్ ఎన్నికలను నిర్వహించిన రిటర్నింగ్ అధికారి పనితీరును తప్పు పడుతూ జనవరి30 నాడు నిర్వహించిన మేయర్ ఎన్నికల ఫలితాలను రద్దు సుప్రీంకోర్టు ధర్మాసనం రద్దు చేసిచేసింది. అంతిమంగా చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) అభ్యర్థి కుల్దీప్ కుమారును 'చట్టపరంగా విజేత' అని సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రకటిస్తూ మంగళవారం తీర్పుని వెలువరించడం విశిష్ట ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. అంతిమంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రజాస్వామ్యానికి ప్రాణం పోసిందని చెప్పవచ్చు.

ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ తన పదవిని అడ్డం పెట్టుకొని ఎన్నికల ఫలితాలను మార్చేందుకు ప్రయత్నించిన తీరును సుప్రీంకోర్టు తీవంగ్రా దుయ్యబట్టి అంతిమంగా ఇది 'ప్రజాస్వామ్య హత్య' సుప్రీంకోర్టు వ్యాఖ్యానించడం గమనార్హం. రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన బీజేపీనేత అనిల్ మాసిహ్ ఈ ఎన్నికల్లో తీవ్రమైన అక్రమాలకు పాల్పడినట్టు గుర్తించిన పధ్రాన న్యాయమూర్తిజస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆయనపైవిచారణకు ఆదేశించడాన్ని పజ్రాస్వామిక పౌరసమాజం స్వాగతించడాన్ని సునిశితంగా గమనించవచ్చు. రిటర్నింగ్ ఆఫీసర్ అనిల్ మాసిహ్ వ్యవహరించిన తీరు అంతిమంగా 'ప్రజాస్వామ్యానికే మాయనిమచ్చ'గా మిగిలిపోతుందని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. ఎన్నికల ప్రక్రియను హైజాక్ చేశాడన్న కారణంగా ఎన్నికల అధికారిపైసుప్రీంకోర్టు తీవస్ర్థాయిలో వ్యాఖ్యలు చేయడం భారతదేశ చరిత్రలో ఇదేతొలిసారిఅని చెప్పవచ్చు.

భారతీయ జనతా పార్టీ ( బి.జె.పి) అడ్డదారుల్లో అధికారాన్ని చేజిక్కించుకునేఅక్రమ పక్రియకు సుప్రీం కోర్టు తన తీర్పుతో నియంత్రించడంతో వివిధ రాజకీయ పక్షాలతో పాటు ప్రజలను, పజ్రాస్వామికవాదులు స్వాగతించడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. కిందిస్థాయిల్లో ప్రజాస్వామ్యాన్ని ఎలా విధ్వంసం చేస్తున్నారో అనేదానికి ఈ చండీఘడ్ మేయర్ ఎన్నిక ఉదంతం మచ్చుతునకగా మిగులుతుందని చెప్పవచ్చు. అంతిమంగా చండీగఢ్ మేయర్ ఎన్నికల వ్యవహార తీరుపైసుప్రీంకోర్టు తీర్పు అనునిత్యం సత్యం, న్యాయం, ధర్మం అని పవచ్ర నాలు వల్లించేభారతీయ జనతా పార్టీకి చెంపపెట్టుగా పేర్కొనవచ్చు. ఏది ఏమైననూ ఎన్నికల కమీషన్ ఇలాంటి పజ్రాస్వామ్య హత్యా ఘటనలు పునరావృతం కాకుండా కఠిన మార్గదర్శకాలు అమలుపరుస్తూ సజావుగా ఎన్నికల పక్రియని నిర్వహించేదిశగా ముందుకు సాగాల్సిన అవసరం తప్పకుండా ఉంది.



**జేజేసీపీ బాబూరావు**
రీసెర్చ్ స్కాలర్,
9493319690

# బ్రిటిష్ వారిని ఎదిరించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

ఆయన పేరు వింటేనే బ్రిటిష్ వారికి వెన్నులో వణుకు పుడుతుంది. ఆయనో విప్లవ సింహం, చూడడానికి ఆజాను బాహుడిలా వుండి ఒంటి చేత్తో వంద మందిని కొట్టే శక్తి సామర్థ్యాలు వున్నాయని తెలుస్తుంది. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడ గడ లాడించిన కొదమ సింహం. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కాదు ఉగ్ర నరసింహ రెడ్డి వారు. రాయలసీమలో బ్రిటిషు వారిని ఎదిరించిన 1857 నాటి మొదటి భారత స్వాతంత్ర్య యుద్ధానికి పదేళ్ళ ముందే, బ్రిటిషు దుష్పాలనపై ఎదిరించి తిరుగుబాటు చేసిన తెలుగు వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి. 1846 జూన్ నెలలో మొదలైన నరసింహారెడ్డి తిరుగుబాటు 1847 ఫిబ్రవరిలో ఆయన మరణంతో ముగిసింది. రాయలసీమలో రాయలకాలం నుండి పాలెగాళ్ళు ప్రముఖమైన స్థానిక నాయకులుగా ఉండేవారు. అట్లాంటి వారిలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఒకడు. దొరతనాన్ని ఎదిరించి వీరమరణం పొందినారు. నిజాము నవాబు రాయలసీమ ప్రాంతాలను బ్రిటిషు వారికి అప్పగించడంతో పాలెగాళ్ళు బ్రిటిషు ప్రభుత్వం అధికారంలోకి వచ్చారు. బ్రిటిషు ప్రభుత్వం వారి ఆస్తులు, మాన్యాలపై కన్నేసి, వాటిని ఆక్రమించుకునే ఉద్దేశంతో, వారి అధికారాలకు కోత విధిస్తూ పాలెగాళ్ళ వ్యవస్థను రద్దుచేసి, వారికి నెలవారీ భరణాల ఏర్పాటు చేసింది. ఉయ్యాలవాడ గ్రామం కర్నూలు జిల్లాలో ఉంది. ఉయ్యాలవాడకు పాలెగాడుగా నరసింహారెడ్డి తండ్రి పెదమల్లారెడ్డి ఉండేవాడు. నరసింహారెడ్డి తాతగారు జమీదారు చెంచుమల్ల జయరామిరెడ్డి కి పిల్లలు లేకపోవడం వల్ల నరసింహారెడ్డిని దత్తత తీసుకున్నాడు. తండ్రి తరపున నెలకు 13 రూపాయల, 12 అణాల, 9 పైసలు భరణంగా వచ్చేది. అయితే తాతగారైన, జయరామిరెడ్డి రోగం తో మరణించాడనే నెపంతో అతనికి ఇస్తూ వచ్చిన భరణాన్ని మరణంతో రద్దుచేసింది బ్రిటిషు ప్రభుత్వం. నరసింహారెడ్డి కర్నూలు జిల్లాలోని రూపనగుడి గ్రామములో జన్మించి, ఉయ్యాలవాడలో పెరిగి పెద్దవాడయ్యాడని పురాతన గాద ద్వారా తెలుస్తుంది. ఇతను కడప, కర్నూలు, అనంతపురం, బళ్లారి జిల్లాలలో 66 గ్రామాలకు అధిపతి. రూపనగుడి, ఉయ్యాలవాడ, ఉప్పులూరు, గుళ్లదుర్తి, కొత్తకోట మొదలైన గ్రామాలలో ఇతను నిర్మించిన కోటలు, బురుజులు ఈనాటికీ ఉన్నాయి. నరసింహారెడ్డి తల్లి నీలమ్మ ఉయ్యాలవాడ నగరికాపు పెదమల్లారెడ్డి రెండవ భార్య. ఈమె జమీందారు చెంచుమల్ల జయరామిరెడ్డి చిన్న కుమార్తె. నరసింహారెడ్డికి ముగ్గురు భార్యలు. మొదటి భార్య సిద్దమ్మ వలన కొడుకు దొరసుబ్బయ్య జన్మించాడు. రెండవ భార్య పేరమ్మ వలన ఒక కుమార్తె, మూడవ భార్య ఓబులమ్మ వలన ఇద్దరు కుమారులు జన్మించారు.

నరసింహారెడ్డి దగ్గర ఓబళాచార్యుడు అనే ఆస్థానకవి ఉండేవాడు. కర్నూలు ప్రాంతంలో ప్రసిద్ధికెక్కిన కృష్టిపాటి వేంకటకవికితో ఓబళాచార్యునికి నశ్యం పై జరిగిన రెండు పద్యాలను వేటూరి ప్రభాకరశాస్త్రి తమ చాటుపద్యమణిమంజరిలో ప్రస్తావించాడుఅని అంటారు. ఒకానొక సమయంలో వేంకటసుబ్బయ్య కవి నరసింహారెడ్డి ఆస్థానానికి రాగా, రెడ్డి అతనిని సత్కరించి, కావ్యగానం చేయాలని కోరాడు. 1846 జూన్‌లో నరసింహారెడ్డి తన నెలసరి భరణం కొరకు అనుచరుణ్ణి కోయిలకుంట్ల ఖజానాకు పంపగా, అక్కడి తహసిల్దార్, ఆ వ్యక్తిని తిట్టి, నరసింహారెడ్డి వస్తేనే ఇస్తాను పొమ్మనడంతో రెడ్డి తిరుగుబాటు మొదలైంది. నరసింహారెడ్డి తాతయ్య జయరామిరెడ్డి కాలములోనే అనగా సా.శ.1800 లోనే అంగ్లేయులు నొస్సం సంస్థానమును లోబరుచొకొని, ఈ రాజవంశానికి నెలకు 11 రూపాయలు భరణం ఏర్పాటు చేసారు. 1845 వరకు ఈ భరణం నరసింహారెడ్డికి చెల్లించడం జరిగింది. ఆసంవత్సరం నరసింహారెడ్డి తనకు రావలసిన భరణం కొరకై కోయిలకుంట్ల తహసిల్దారుకు తన భటునుని పంపాడు. ఆ తహసిల్దారు అది ఇవ్వకుండా నరసింహారెడ్డి పై దుర్భాషలాడాడు. ఆ భటుడు ఉయ్యాలవాడకు పోయి జరిగిన విషయం తెలిపాడు. అది విన్న నరసింహారెడ్డి అటువంటి అవమానం భరించటం కంటే చావే మేలు అని తలిచాడు. అదే భటునితో నేనే వస్తానని తహసిల్దారుకు కబురుపంపాడు.

మాన్యాలు పోగొట్టుకున్న ఇతర కట్టుబడి దారులు రెడ్డి నాయకత్వంలో చేరారు. వనపర్తి, మునగాల, జటప్రోలు, పెనుగొండ, అవుకు జమీందార్లు, హైదరాబాదుకు చెందిన సలాం ఖాన్, కర్నూలుకు చెందిన పాపాఖాన్, కొందరు బోయలు, చెంచులు కూడా నరసింహారెడ్డితో చేరినవారిలో ఉన్నారు. 1846 జూలై 10 న రెడ్డి 500 మంది బోయసైన్యమును తీసుకొని, పట్టపగలు కోయిల కుంట్ల పట్టణముపై దండెత్తాడు. తహసీల్దారుని పట్టి, తలను నరికి, ధనాగారములో హరిసింగును చంపి, దానిని దోచుకొని, కచ్చేరీ అంతటినీ దగ్ధం చేసి తహసిల్దారు శిరస్సును, హర్సింగు శిరస్సును తెచ్చి నొస్సం దగ్గరనున్న నయనాలప్ప కొండలో గల ఒక శివాలయం గుహలో దాచాడు. కడపలో ఉన్న కలెక్టరకు, పోలీసు సూపరిండెంటుకు ఈ హత్యా విషయం తెలిసి వారిని పట్టు కోవడం ప్రారంభించారు. వారు రెడ్డిని ప్రశ్నించగా రెడ్డి తనకేమీ తెలియదని తెలుపగా నంద్యాల నారాయణరాజును, వారి బంధువు నంద్యాల వెంకటరమణరాజును బంధించి కారాగారములో ఉంచారు.

అపరాధ పరిశోధకులు తరువాత శివాలయములో ఉన్న శిరస్సులను కొనుగొన్నారు. రెడ్డి అనుచరులగు గోసాయి వెంకన్న, ఒడ్డె ఓబన్న అనువారిని బంధించి నిజానిజాలను తేల్చారు. బ్రిటిషు ప్రభుత్వం రెడ్డిని పట్టుకోవడానికి సైన్యాన్ని దింపింది. కెప్టెన్ నాట్, కెప్టెన్ వాట్సన్‌ల నాయకత్వాల్లో వచ్చిన దళాలు రెడ్డిని పట్టుకోలేక వెనుదిరిగాయి. రెడ్డిని పట్టి ఇచ్చినవారికి వేయిరూపాయల బహుమానాన్ని బ్రిటిషు ప్రభుత్వం ప్రకటించింది. అటుపై, నరసింహారెడ్డి వేల కొలది సైన్యములను సమకూర్చుకొని గిద్దలూరు దగ్గర వాట్సన్‌తో ఘోర యుద్ధం చేసాడు. సైన్యాన్నంతటినీ నష్టపోయిన రెడ్డి, నల్లమల కొండలలోనికి తప్పించుకొని పారిపోయాడు. ఆంగ్లేయులు ఆతనిని కనిపెట్టటానికి ప్రయత్నాలు చేశారు, కాని ఫలించలేదు. తరువాత జూలై 23న మరలా కెప్టెన్ వాట్సన్ నాయకత్వంలో వచ్చి గిద్దలూరు వద్ద విడిది చేసి ఉండగా, అర్ధరాత్రి రెడ్డి, తన సైన్యంతో విరుచుకుపడి బ్రిటిషు సైన్యాన్ని పారద్రోలాడు. నరసింహారెడ్డి కుటుంబాన్ని పట్టుకుని కడపలో ఖైదుచేసింది ప్రభుత్వం. వారిని విడిపించుకునేందుకు కడప చేరాడు రెడ్డి. 1846 అక్టోబర్ 6న నల్లమల కొండల్లోని పేరుసోమల వద్దగల జగన్నాథాలయంలో ఉన్నాడని తెలుసుకున్న కడప కలెక్టర్ కాక్రేన్ సైన్యంతో ముట్టడించదలచాడు. నరసింహారెడ్డి వద్ద ఒక వంటమనిషి వుంటే వారికి బ్రిటీషువారు డబ్బు ఆశ చూపి నరసింహారెడ్డిని పట్టుకొన్నారు. ఆవంట మనిషి నరసింహారెడ్డికి విపరీతముగా సారాయి పట్టించి ఆతని తుపాకీలో నీళ్ళు పోసినారు. ఆసమయములో నరసింహారెడ్డిని బంధించి కోయిలకుంట్లకు తెచ్చారు.

నరసింహారెడ్డితో పాటు 945 మందిపై కేసు పెట్టారు. వీరిలో 483 మందిపై నేరం రుజువు కాలేదు. 273 మందిని పూచీకత్తుపై వదిలిపెట్టారు. 112 మందికి 14 నుంచి 5 ఏళ్ళ దాకా శిక్షలు పడ్డాయి. కమిషనర్ కేసు విచారణ జరిపి, నరసింహారెడ్డి ప్రభుత్వంపై తిరుగుబాటు చేయడమేకాక, హత్యలకు, దోపిడీలకు, పాల్పడినట్లు తీర్పు చెబుతూ, ఉరిశిక్ష విధించాడు. 1847 ఫిబ్రవరి 22న ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని కలెక్టర్ కాక్రేన్ సమక్షంలో బహిరంగంగా ఉరితీసింది బ్రిటిషు ప్రభుత్వం. విప్లవకారులని భయభ్రాంతులను చేయడానికి నరసింహారెడ్డి తలను 1877 దాకా కోయిలకుంట్ల కోటలో ఉరికొయ్యకు వ్రేలాడదీసే ఉంచారు. సైరా నరసింహారెడ్డి తెలుగు చలనచిత్రం వీరి చరిత్ర ఆధారంగా తెరకెక్కింది. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, రేనాటి సూర్యుడుగా కొలవబడే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవితం ఆధారంగా ఈ సైరా నరసింహారెడ్డి సినిమా నిర్మించబడింది. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పాత్రలో చిరంజీవి నటించాడు. ఈ చిత్రం విజయవంతం గా నడిచింది. వారి పోరాట స్ఫూర్తి ఎనలేనిది. నేటి తరం వారు జీవిత చరిత్ర ను తెలుసుకోవాలి. వారిని ఈ వర్ధంతి రోజు అయినా స్మరించుకుందాం.



**కామిడి సతీష్‌రెడ్డి,**
తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు
9848445134

# చేవెళ్ల, మహబూబ్ నగర్ స్థానాలు బిజెపివే



- కొండా విశ్వేశ్వర్ రెడ్డి గుణవంతుడు
- మోడీ హ్యాట్రిక్ పిఎం కావడం ఖాయం
- కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట్ రమణారెడ్డి

**వికారాబాద్ రూరల్, ఫిబ్రవరి 21 (జనం సాక్షి)**

చేవెళ్ల, మహబూబ్ నగర్ స్థానాలను బిజెపి కైవసం చేసుకోవడం ఖాయమని కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట్ రమణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం బిజెపి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కోకట్ మాధవరెడ్డి అధ్యక్షతన బిజెపి నాయకులు హరిత రిసార్ట్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట్ రమణారెడ్డి, రాణి రుద్రమదేవి, మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, బద్దం మహిపాల్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకట్ రమణారెడ్డి మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ఇన్చార్జిగా ఉన్న రెండు పార్లమెంట్ స్థానలలో ముఖ్యమంత్రికి ఓటమిని చూపిస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కామారెడ్డి లో ఓటమిని చూపించామని, 60 రోజుల్లో మరోసారి ఓటమిని చూపిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఇన్చార్జి గా ఉన్న చేవెళ్ల, మహబూబ్నగర్ రెండు చోట్ల ఓటమిని చూపిస్తామన్నారు. చేవెళ్ల పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థి దిక్కులేక ఇతర పార్టీ నుండి అభ్యర్థిని తీసుకొచ్చి పోటీ లో పెట్టారని ఎద్దేవా చేశారు. ప్రజల మనసులో మోడీ ఉన్నారని, ప్రజలు మోడీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. ప్రజలు బిజెపి పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని, మరొకసారి మోడీ దేశ ప్రధానిగా కావాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. గతంతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రంలోబిజెపి పార్టీకి ఓటు బ్యాంకు పెరిగిందని అన్నారు. గతంలో బిజెపికి నాలుగు స్థానాలు వచ్చాయని, ఇప్పుడు 17 స్థానాలు బిజెపి పార్టీ కైవసం చేసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు సదానంద రెడ్డి, శివరాజ్, బసవలింగం, పాండు గౌడ్, కే పీ రాజు, రాము, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత యువకుడి కళా సేవ

- విభిన్నమైన కళలో అశోక్ ప్రతిభ
- మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డు సంస్థ నుండి గౌరవ డాక్టరేట్

**దౌల్తాబాద్ ఫిబ్రవరి,21 (జనం సాక్షి):**

దౌల్తాబాద్ మండల పరిధిలోని యాంకి గ్రామంలో సామాన్య కుటుంబానికి చెందిన సున్నపు ఆశప్ప , నర్సమ్మ దంపతులకు జన్మించిన చిత్రకారుడు డాక్టర్ సున్నపు అశోక్ తను కుంచె పడితే చిత్రం చిరునవ్వు నవ్వుతుంది బొమ్మకి ప్రాణం వస్తుంది. సుద్ధ ముక్క చింత గింజ కంది పప్పు అరటి పండ్లు కోడి గుడ్డు పెంకులు బియ్యం గింజలు రావి చెట్టు ఆకులు ఇలా ఏ వస్తువు అయిన అశోక్ చేతిలో పడితే చూడచక్కని కళాఖండం అవుతుంది తను సూక్ష్మ చిత్ర కళరూపాలతో అందరి మన్నాలు పొందారు అశోక్ చదువుకున్నది తక్కువే అయిన తన హస్త కళా పరిమళంతో పలు జాతీయ, అంతర్జాతీయ అవార్డులు రికార్డులు పలు వేధికాలపైన సత్కారాలు అందాయి తాజాగా మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ నుండి గౌరవ డాక్టరేట్ అవార్డ్ వరించింది. తను చిన్ననాటినుండి నేటివరకు కనబరిచిన ప్రతిభ పాటవలను ఇప్పుడి వరకు అందుకున్న పలు అవార్డులు. రికార్డుల తను చిత్రకళ రంగంలో రాణిస్తున్న కృషిని ప్రత్యేక పరిగణలోకి తీసుకుని మ్యూజిక్, ఆర్ట్స్ యూనివర్సిటీ హరియణ



అనుబంద సంస్థ మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్ ప్రతినిధుల సమన్వయంతో గతంలో అశోక్ని గౌరవ డాక్టరేట్తో సత్కరించారు. ఈ మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగిన ఓ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ గంగాపురం కిషన్ రెడ్డిని అశోక్ మర్యాదపూర్వకంగా కలిశారు. అక్కడ జరిగిన విలేకర్ల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదగా గౌరవ డాక్టరేట్ అవార్డ్ బంగారు పతకం జ్ఞాపిక ధ్రువీకరణ పత్రంను అశోక్ అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అశోక్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కావలి వెంకటయ్య పగడాకుల శ్రీనివాసులు ఉమ్మడి పాలమూరు జిల్లా రాజకీయ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు. అశోక్కి డాక్టరేట్ అవార్డ్ అందడం పట్ల తన తల్లిదండ్రులు సంతోషించారు. గ్రామస్తులు స్థానిక ఉపాధ్యాయులు మండలవాసులు తోటి మిత్రులు హర్ష వేక్తం చేస్తూ అశోక్ ని అభినందించారు. ఇలాంటి వారు సమాజానికి చాలా అవసరమని ఇలాంటి వారిని ప్రభుత్వం గుర్తించి సహాయ సహకారాలు అందించాలని పలువురు పేర్కొన్నారు.

# న్యూరో సైన్స్ పురోగతి కోసం కృషి చేయాలి

## కేఎల్ డిమ్డ్ టూబీ యూనివర్సిటీ చైర్మన్ కోనేరు సత్యనారాయణ

**మొయినాబాద్ ఫిబ్రవరి 21,(జనం సాక్షి):**

న్యూరో సైన్స్ పురోగతి కోసం ఇండియా ట్రాన్స్ చేస్తున్న అభివృద్ధి కృషి ఎంతో అభినందనీయమని కేఎల్ డిమ్డ్ టూబీ యూనివర్సిటీ చైర్మన్ కోనేరు సత్యనారాయణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అజీజ్నగర్ సమీపంలో గల కేఎల్ డీమ్డ్ టూబీ యూనివర్సిటీ కళాశాలలో న్యూరో సైన్స్ పురోగతి కోసం ఇండియా ఫ్రాన్స్ సంయుక్త సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం పారిష్ బ్రేన్ ఇన్సిటిట్యూట్, ఫ్రాన్స్ తోర్బిన్ సహకారంతో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వారు నిర్వహించారు. ఈ రంగంలో భారతీయ, ఫ్రాంచ్ నిపుణుల



మధ్య సహకారాన్ని విజ్ఞాన మార్పిడిని ప్రోత్సహించడానికి నిర్వహించడం జరుగుతుందన్నారు. మానసిక ఆరోగ్య సవాళ్లను సమర్థవంతంగా పరిష్కరించడానికి సాంప్రదయ పద్ధతులను కలపడం ద్వారా అవకాశం ఉందన్నారు. ఫ్రాన్స్ని తోర్బిన్ విశ్వవిద్యాలయం, పారిష్ బ్రేన్ ఇన్సిటిట్యూట్ గ్రూప్ అధికారులు ప్రొఫెసర్ డెనియల్ రాకోసియా, బయోమెడికల్ రిసర్చ్ డాక్టర్ ఎలగ్జాండర్. వారు పాల్గొని మాట్లాడుతూ వివిధ దేశాల్లో జరుగుతున్న న్యూరో సైన్స్ పురోగతి పట్ల అవగాహన పెంచుకోని అభివృద్ధి కోసం కృషి చేద్దామన్నారు. ఇలాంటి సమావేశం నిర్వహించడం అభినందనీయమని సూచించారు. ఈ సమావేశంలో వివిధ పరిశోధకులు, నిపుణులు పాల్గొని పేషన్లలో సమావేశం జరిపారు. సహకార స్ఫూర్తితో ప్రేరణ పొందపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నిపుణులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# పేదల సాధికారతలో డిజిటల్ ఇండియా పాత్రపై కార్యశాల

**పటాన్చెరు, ఫిబ్రవరి 21(జనం సాక్షి)**

గ్రామీణ ప్రాంతాలలోని పాలనపై డిజిటల్ ఇండియా ప్రభావం, తెలంగాణలో అన్వేషణాత్మక అధ్యయనం అనే అంశంపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్లో ఒకరోజు కార్యశాలను నిర్వహించినట్టు ప్రాజెక్టు డైరెక్టర్, గీతం అధ్యాపకుడు డాక్టర్ గుర్రం అశోక్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ రీసెర్చ్ (ఐసీఎస్ఎస్ఆర్) సౌజన్యంతో దీనిని నిర్వహించినట్టు తెలిపారు.



పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలోని నిర్వహించిన ఈ కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎసోహెచ్ఎస్) డీన్ ప్రొఫెసర్ కామయ్య ముఖ్య అతిథిగా పాల్గొని, అట్టడుగు స్థాయిలో డిజిటల్ ఇండియా విధాన పరిశోధన అవశ్యకతను నొక్కిచెప్పారన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జీఎహెచ్ఎస్ డైరెక్టర్ సన్నీ జోస్ నర్మాప్కు హాజరైన అతిథులను స్వాగతించినట్టు తెలిపారు. అట్టడుగు వర్గాలను సాధికారపరచడంలో డిజిటల్ ఇండియా యొక్క సామర్థ్యాన్ని మౌలానా అబుల్ కలాం ఉర్దూ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ నిషినికాంత్ కోల్గే ప్రముఖంగా ప్రస్తావించడంతో పాటు ఇటువంటి కార్యక్రమాలకు మహాత్మా గాంధీ మద్దతు గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారన్నారు. గ్రామీణ తెలంగాణాలో లింగ భేదం, డిజిటల్ టెక్నాలజీలపై హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ షీలా సూర్యనారాయణన్ లోతైన అవగాహన కల్పించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రాజెక్టు డైరెక్టర్ హోదాలో తాను పరిశోధనా ఫలితాలను, అధ్యయనం సిఫారసులను సమర్పించగా, వాటిపై చర్చకు బిట్స్ హైదరాబాద్ ప్రొఫెసర్ భీమేశ్వరెడ్డి, డాక్టర్ కృష్ణారెడ్డి చిట్టెడి రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరించినట్టు తెలియజేశారు. దీనికి అదనంగా నలుగురు ప్రతివాదులు, క్షేత్రస్థాయి పరిశీలకులు ఈ కార్యశాలలో పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నట్టు వెల్లడించారు. గీతం ఆధ్యాపకులు, విద్యార్థులు పలువురు ఈ కార్యశాలలో చురుకుగా పాల్గొని విజయవంతం చేసినట్టు తెలిపారు.



# ఆడకూతరు పెండ్లికి అభిమన్యు రెడ్డి ఆర్థిక సహాయం

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

రాజాపూర్ మండలంలోని దొండ్లపల్లి గ్రామనికి చెందిన దుబ్బ ఆంజనేయులు కూతురు రాజేశ్వరి వివాహానికి బుధవారం 10 వేల రూపాయలను బిఆర్ఎస్ యువనేత, దోండ్లపల్లి ఎంపీటీసీ చించోడు అభిమన్యు రెడ్డి యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి రంజిత్ గౌడ్, వార్డు మెంబెర్ లింగం, శశిధర్, నాగరాజు, కురువ రాము, నరేష్, శ్రీనివాస్, వంశీకృష్ణ గౌడ్, శ్రీను బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ కేటుగాళ్ల మాయాజాలం.. ఇద్దరికీ టోకరా

**సైబర్ నేరానికి గురైన ఓ ప్రైవేట్ ఉద్యోగితోపాటు అడ్వకేట్**

**సైబర్ నేరగాళ్ల నుంచి అప్రమత్తంగా ఉండాలని సిఐ సూచన**



**అమీన్పూర్ జనం సాక్షి:**


ఆన్లైన్, సాంకేతికతను ఆధారంగా చేసుకొని సైబర్ నేరగాళ్లు పెట్రేగిపోతున్నారు. తాజాగా అమీన్పూర్ పట్టణంలోని భవానిపురం కు చెందిన ఓ ప్రైవేటు ఉద్యోగికి పార్ట్ టైం జాబ్ ఇస్తామంటూ సెల్ ఫోన్కు ఓవాట్సాప్ మెసేజ్ వచ్చింది. మెసేజ్ కి వెంటనే స్పందించగా సదరు నిర్వాహకులు అతనికి వాలెట్ ఐడి క్రియేట్ చేసి ఇచ్చారు. సదరు ఉద్యోగి పలు దఫాలుగా డబ్బులు కూడా చెల్లించాడు. మొత్తం 15 లక్షల 37వేలు చెల్లించగా సైబర్ కేటుగాళ్లు కమిషన్ ఆశ చూపెట్టారు. కమిషన్ ఇవ్వాలని అడగగా సైబర్ కేటుగాళ్లు స్పందించకపోవడంతో డబ్బులు మోసపోయానని సదరు వ్యక్తి గమనించాడు.

సైబర్ వలలో అడ్వకేట్..

ప్రైవేటు ఉద్యోగినే కాకుండా ఓ అడ్వకేట్ ను సైతం సైబర్ నేరగాళ్లు తమ ఉచ్చులో దించి సైబర్ మోసానికి పాల్పడ్డారు. హెచ్ఎంటి స్వర్ణపురి కాలనీకి చెందిన ఓ అడ్వకేట్ నకిలీ ఆన్లైన్ ట్రేడింగ్ తో 25 లక్షల 71వేలు పోగొట్టుకున్నాడు. గత నెల 8వ తేదీన ట్రేడింగ్ కు సంబంధించిన ఓ మెసేజ్ వాట్సాప్కు వచ్చింది. దీంతో అపరిచిత వ్యక్తి చెప్పిన విధంగా ఆన్లైన్ ట్రేడింగ్లో అకౌంట్ కోసం తమ వివరాలను యాప్లో నమోదు చేయాలని సూచించాడు. అపరిచిత వ్యక్తులు ద్వారా ఐడి క్రియేట్ చేసి ఇచ్చారు. సదరు అడ్వకేట్ నగదును ఆన్లైన్ ఇన్వెస్ట్ చేస్తూ వచ్చాడు. పెట్టిన నగదు తో పాటు లాభాలను కూడా చూపిస్తూ అపరిచిత వ్యక్తులు నమ్మబలికారు. బాధితుడు పలు దఫాలుగా 25 లక్షల 70 ఒక వేలు ఇన్వెస్ట్ చేయగా, తాను పెట్టిన నగదు తో పాటు వచ్చిన లాభాలని సైబర్ కేటుగాలని ప్రశ్నించాడు. దీంతో సైబర్ నేరగాళ్ల నుంచి ఎటువంటి స్పందన లేకుండా పోయింది. తీరా తాను మోసపోయినట్లు గ్రహించిన అడ్వకేట్ సైబర్ క్రైమ్గా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై అమీన్పూర్ సిఐ నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని సిఐ సూచించారు.

# మంత్రి సీతక్క రాజకీయ ఎదుగుదను ఓర్వలేక విమర్శలు

**కాప్రా, ఫిబ్రవరి 21 (జనం సాక్షి)**



ఇరవై యేండ్ల రాజకీయ జీవితంలో ఒక్క అవినీతి మచ్చ లేని నాయకురాలు ఆదివాసి ఆడబిడ్డ మంత్రి సీతక్క అని సాగబోయిన పాపారావు, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్అన్నారు. ప్రజా సేవ తప్ప మరొకటి తెలియని నిస్వార్థ నాయకురాలు సీతక్కపై కావాలని కొందరు ప్రతి పక్ష నేతలు బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మంత్రి సీతక్క పేరుని, కీర్తిని కించపరచడానికి కొందరు దుర్మార్గులు అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఆదివాసి మహిళగా నిస్వార్థంగా ప్రజలకు సేవలు అందిస్తూ మంత్రిగా ఎదిగితే చూసి ఓర్వలేక అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఆకాశం మీద ఉమ్మేస్తే తిరిగి తన మీదనే పడ్డట్టుగా ఆదివాసి ఆడబిడ్డపై బురదజల్లే ప్రయత్నం అది తిరిగి వాళ్లకే చుట్టుకుంటుందన్నారు. ములుగు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో వనరుల పరిరక్షణ కోసం పాటుపడుతున్న మంత్రి సీతక్కను ప్రత్యక్షంగా ఎదురుకోలేక సీతక్క పిఏను అడ్డం పెట్టుకొని నీచ రాజకీయాలకి పాల్పడుతున్న దుర్మార్గులను ఆదివాసీ సమాజం ఎన్నడూ సహించదని హెచ్చరించారు. అందుకే గత ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పిన బుద్ధి మారలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివాసి ఆడబిడ్డ సీతక్కపై అసత్య ఆరోపణలు మానుకోకపోతే కొమరం భీం పోరాట స్ఫూర్తిని, సమ్మక్క సారలమ్మ ఉద్యమ తెగింపును చాటి చెప్పేందుకు ఆదివాసీ విద్యార్థి లోకం సిద్ధమవుతుందని హెచ్చరించారు.

# స్త్రీ జననేంద్రియ వ్యాధులపై అవగాహన అవసరం




- అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి
- ఎండోమెట్రియోసిస్ పై అవగాహన

**హైదరాబాద్, ఫిబ్రవరి 21 (జనం సాక్షి)**

స్త్రీ జననేంద్రియ వ్యాధులపై మహిళలు అవగాహన కలిగి ఉండాలని అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి తెలిపారు. ఎండోమెట్రియోసిస్ అవేరెనెస్ నెలలో భాగంగా డాక్టర్ రూమ్ సిన్హాతో కలిసి పెయిర్ అకాడమీ అపోలో హాస్పిటల్స్ జూబ్లీహిల్స్ ఓపెన్ ఎయిర్ యాంఫీ థియేటర్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండోమెట్రియోసిస్ అనేది ప్రపంచవ్యాప్తంగా ఉన్న మిలియన్ల మంది మహిళలను ప్రభావితం చేసే ఒక ఆరోగ్య పరిస్థితి అన్నారు. మహిళల ఆరోగ్య సంరక్షణ విషయంలో సహాయపడేందుకు ఎండో మార్చ్, ఎండోమెట్రియోసిస్ సొసైటీ ఆఫ్ ఇండియా, పెయిర్తో భాగస్వామ్యం కలిగి ఉన్నందుకు సంతోషిస్తున్నామని తెలిపారు. మహిళలు ఆరోగ్య సమస్యలపై ఓపెన్గా మాట్లాడేందుకు ఇవి ఎంత గానో ప్రోత్సహిస్తాయని చెప్పారు. అనేది ఒక సాధారణ, దీర్ఘకాలిక, స్త్రీ జననేంద్రియ స్థితి అన్నారు. ఎండోమెట్రియోసిస్తో ప్రపంచంలో 247 మిలియన్లు, భారతదేశంలో 42 మిలియన్ల మంది ప్రభావితం అవుతున్నారని తెలిపారు. ఇది గర్భాశయం లైనింగ్ లాంటి కణజాలం గర్భాశయం వెలుపల పెరిగే పరిస్థితి అన్నారు. ఎండోమె ట్రియోసిస్ ఉన్న స్త్రీలు దీర్ఘకాలిక కటి నొప్పి, అల సట, నిరాశ, వంధ్యత్వానికి గురవుతారన్నారు. రోగ నిర్ధారణ 6 నుంచి 10 ఏళ్లు ఆలస్యం అవుతుందన్నారు. ఇది మహిళల జీవన నాణ్యతను గణనీయంగా తగ్గిస్తుందని తెలిపారు. ఏడేళ్లుగా సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ రూమా సిన్హా నేతృ త్వంలో అపోలో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్య క్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ముని స్పల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ డాక్టర్ దివ్య దేవరాజన్ మాట్లాడు తూ సమాజంలో 50 శాతం మంది మహిళలు ఉన్నారన్నారు. సమాజంతో పాటు కుటుంబాలు ఆరోగ్యంగా ఉండాలంటే మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎండోమెట్రి యోసిస్ తో సంబంధం ఉన్న నొప్పి, వంధ్యత్వం వంటి సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఎండోమెట్రియోసిస్ అపోహలను తొలగించడంలో సహాయపడుతుందని తెలిపా రు. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ ఎంటర్ప్రైజెస్ సీఎస్ఆర్ వైస్ చైర్పర్సన్ ఉపాసన కామినేని మాట్లాడుతూ మహిళలు ఎక్కువగా మాట్లాడాలన్నారు. తమ భావాలను వ్యక్తం చేయడానికి ముందుకు రావాలన్నారు. మన జీవితాల ద్వారా ఎదుటి వారి మనస్తత్వంలో మార్పు తీసుకురాగలమన్నారు. మహిళలు తగిన సంరక్షణ సకాలంలో అందుకోవడంలో సహాయపడగలమని తెలిపారు.




# వీధి కుక్కల బెడద లేకుండా శాశ్వత పరిష్కారం

## మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

**మేడిపల్లి (జనం సాక్షి)**

వీధి కుక్కల బెడదా నుండి శాశ్వత పరిష్కారం చూపే దిశగా కృషి చేస్తాం అని పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం రోజున జంతు జనన నియంత్రణ, వీధి కుక్కల కోసం యాంటీ రేబిస్ టీకాలు ఇచ్చే బ్లూక్రాస్ సంస్థతో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఎంఓయూ చేసుకున్నట్లు మేయర్ వెంకట్ రెడ్డి, కమీషనర్ త్రిళేశ్వర్ రావు తెలిపారు. బ్లూ క్రాస్ సంస్థ ప్రతినిధి కుమారికి ఎంఓయూ పత్రాలను అందజేశారు. ఈ సందర్బంగా మేయర్ మాట్లాడుతూ....వీధి కుక్కల బెడదకు శాశ్వత విముక్తి కల్పించేందుకు మరింత విస్తృతమైన ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో గతంలో ఏబీసీ (ఎనిమల్ బర్త్ కంట్రోల్) నందు 50% వీధి కుక్కలకు ఆపరేషన్లు జరిగాయని మిగిలిన వాటికి కూడా పూర్తి చేయాలని, అలాగే ఆపరేషన్లు చేసిన కుక్కలకు ఖచ్చితంగా రేడియం ట్యాగ్ వేయాలని సూచించారు. ఇతర ప్రాంతాలు, మున్సిపాలిటీల నుంచి అక్రమంగా డంప్ అవుతున్న కుక్కలపై నిఘా పెంచాలని, అధికారులు ఒక నిర్దిష్ట ప్రాంతాన్ని ఎంపిక చేసుకొని ఆ ప్రాంతంలోని మొత్తం కుక్కలకు ఆపరేషన్లు చేసిన తరువాత మరో ప్రాంతంలోని కుక్కలకు ఆపరేషన్లు చేయాలని మేయర్ సూచించారు. కుక్క కాటుకు గురైన వెంటనే చికిత్స అందించేలా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని యూ.పీహెచ్ సీ. మరియు బస్తీ దవాఖానలలో యాంటీ రేబీస్ టీకాలు కూడా అందుబాటులో ఉన్నాయని మేయర్ తెలిపారు. బ్లూ క్రాస్ ప్రతినిది కుమారి మాట్లాడుతూ.. యాంటీ రేబీస్ టీకాలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల ద్వారా కుక్కల సంఖ్యను తగ్గించడమే సంస్థ ఉద్దేశమన్నారు. మొదటి రోజు 16వ డివిజన్ లోని గణేష్ నగర్ నందు కుక్కలను పట్టే కార్యక్రమాన్ని చేపట్టామని త్వరలో నగరం మొత్తం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి సతీష్ గౌడ్,మేనేజర్ జ్యోతి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మురళి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య నగర్ సమస్యల పరిష్కారానికి సహకరిస్తా..

## శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ పరిధి ఆదిత్య నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతోపాటు కాలనీ సమగ్రాభివృద్ధికై చిత్తశుద్ధితో ముందుకు సాగుతానని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆదిత్య నగర్లో 43 లక్షల రూపాయల నిధుల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణపు పనులను ఆయనపరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై స్థానికులతో కలిసి చర్చించారు. ఆదిత్య నగర్ కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా సిసి రోడ్ల నిర్మాణం కొరకు ప్రజలు ఎదురు చూడడం జరిగిందని, ప్రస్తుతం 43 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల పనులు పూర్తయితే మాదాపూర్ డివిజన్ పరిధి ఆదిత్య నగర్ లో మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు. పలు అభివృద్ధి పనులకు, కాలనీ అవసరాల కోసం ఆదిత్య నగర్ వాసులు తనను ఎప్పుడైనా కలవచ్చని, ఏ రకమైన ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకొనివస్తే కచ్చితంగా ముందుండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆదిత్య నగర్, సిసి రోడ్డు పనులు పూర్తయితే స్థానికులకు ఒక భరోసా ఏర్పడినట్టేనని, రాకపోకల సమస్యలు చాలావరకు తీరినట్టేనని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని, నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాంతాలలో దశలవారిగా అభివృద్ధి పనులు చేపడుతామని, అసంపూర్తి గా మిగిలిపోయిన పనులు త్వరలోనే పూర్తి చేస్తామని ఎమ్మెల్యే గాంధీ హామీని ఇచ్చారు. ఈ సందర్బంగా కాలనీ వాసులు మాట్లాడుతూ మేము అడిగిన వెంటనే ఆదిత్య నగర్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే బాధ్యతతో ముందుకు రావడం జరిగిందని, 43 లక్షల రూపాయలను వెచ్చించి సీసీ రోడ్డు పనులను కొనసాగిస్తుండడం చాలా సంతోషకరంగా ఉందని, దీనికి సహకరించిన ఎమ్మెల్యే గాంధీకి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆదిత్య నగర్ లో ఉన్న ఈద్గా ప్రదేశాన్ని సైతం ఎమ్మెల్యే పరిశీలించి ముస్లిం సోదరులు ప్రార్థనలను చేసుకోవడానికి అనుకూలంగా ఈద్గా స్థలాన్ని అభివృద్ధి చేస్తానని, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఏఇ ప్రశాంత్, జలమండలి డిజిఎం శరత్ రెడ్డి, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాంబశివరావు, బాబు మియా, ఖాసీం, లియాకత్, సలీం తదితరులు పాల్గొన్నారు.



జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
22 ఫిబ్రవరి 2024

# బిఆర్ఎస్, కాంగ్రెస్ డీఎన్ఏ ఒక్కటే

- పనిగట్టుకుని బిజెపిపై గ్లోబల్ ప్రచారం
- అసెంబ్లీ ఎన్నికల్లోనూ దుష్ప్రచారం
- ఎన్ని జిమ్మిక్కులు చేసినా మోడీని ఆపలేరు
- బిజెపి 370సీట్ల లక్ష్యం
- రాష్ట్రంలో ఒంటరిగానే మెజార్టీ ఎంపిలు గెలుస్తాం
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

బిఆర్ఎస్, కాంగ్రెస్ డీఎన్ఏ ఒక్కటేనని ఆపార్టీ లు అవినీతి,కుటుంబ రాజకీయాలే నిదర్శనం అని కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ బిజెపిపై అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఆ రెండు పార్టీలు కుమ్మక్కై దుష్ప్రచారం చేసినా బిజెపి మూడు స్థానాల నుంచి 8మంది ఎమ్మెల్యేలను గెలుచుకుంది అని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లోనూ అదే ప్రచారం సాగిస్తున్నారని అది బిజెపికే లాభం అవుతుందన్నారు.బి ఆర్ ఎస్,కాంగ్రెస్ పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం లేకపోతే కేసీఆర్ ప్రభుత్వ అవినీతిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.ఎందరు ఏకమైన ప్రజల విశ్వాసం నరేంద్రమోడీకి ఉందని మోడీని ఆప్ శక్తి ఎవరికీ లేదని స్పష్టం చేశారు.ఈ సారి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి సొంతంగా 370 సీట్లు ఎన్డీఏకు 4వందలకుపైగా ఎంపి స్థానాలు గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్రంలో అన్ని రంగాలకు కేంద్రం వేలాది కోట్ల నిధులు వెచ్చిందని అన్నారు.పాలమూరు యునివర్సిటీ అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం విధ్మరించిన ప్రధాని నరేంద్ర మోడీ విద్యా,సాంకేతిక విద్యారంగానికి ప్రాధాన్యత ఇచ్చి వంద కోట్ల నిధులు మంజూరు చేశారని తెలిపారు. గతంలో భారత్ అంటే ప్రపంచ దేశాలు చిన్న చూపు చుసేవని నేడు ప్రధాని కృషి వల్ల అగ్ర దేశాల సరసన భారత్ ను నిలబెట్టారన్నారు.అలాగే గత ప్రభుత్వాలు అవినీతి అధర్మ పాలన సాగించాయి గత 10ఏళ్లలో బిజెపి ప్రభుత్వం ఒక్క మచ్చ లేని అవినీతి లేని న్యాయవంతమైన ధర్మ పాలన అందిస్తున్నారని అన్నారు.ప్రజలు రాబోయే ఎన్నికల్లో ధర్మ పాలన కావాలా అధర్మ పాలన కావాలో నిర్ణయించుకోవాలని అన్నారు.ప్రధాని విరామం లేకుండా పేదల సంక్షేమం,మహిళ సాధికారత, అంతర్గత, బాహ్య భద్రత, సాంస్కృతిక పునరుద్ధరణ,విదేశాలలో భారతదేశ గౌరవాన్ని పెంచడం వంటి అనేక రంగాలలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా ఊహకు కూడా అందని అసాధారణ అభివృద్ధి సాధించిందన్నారు. అభివృద్ధి దార్శనికతను, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పాలన, కేంద్ర పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లడం ద్వారా 2024 లోక్ సభ ఎన్నికల్లో ప్రజల మద్దతు కూడగట్టి యావత్ దేశ ప్రజల విశ్వాసాన్ని చూరగొనీ ఈ సారి బిజెపి కి సొంతంగా 370సీట్లు వచ్చేలా పని చేయాలని పిలుపనిచ్చారు.ఈ సమావేశంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డి కే.అరుణ,మాజీ ఎంపి. ఎ పి.జితేందర్ రెడ్డి,బి.శాంతి కుమార్ ,రాష్ట్ర నాయకులు నాగురావు నామ జీ, కే.రతంగ్ పాండు రెడ్డి, కొండయ్య, యాత్ర ఇంఛార్జి శ్రివర్ధన్ రెడ్డి, పి.శ్రీనివాసులు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులులక్ష్మీ శ్యామ్, నాయకులు సత్య యాదవ్, రఘువీర్ యదవ్, సత్య రాఘుపాల్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## జన్వాడ దళితులపై జరిగిన దాడిపై ప్రభుత్వం స్పందించాలి

### నిందితులను కఠినంగా శిక్షించాలి

**జహీరాబాద్ ఫిబ్రవరి 21 (జనంసాక్షి)**

రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి జన్వాడలో దళితులపై మనువాద ముఠా చేసిన దాడులపై ప్రభుత్వం మాట్లాడక పోవడం సిగ్గు చేటు అని దళిత సాలిడారిటీ మూవ్ మెంట్ జిల్లా అధ్యక్షుడు హేమానంద్ అన్నారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీఓ రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్వాడ గ్రామంలో చర్చిపై దాదాపు వంద మంది దాడి చేసి చావ బాదిన సంఘటన అందులో ఇరవై మంది దళితులను గాయపర్చడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. జై శ్రీరామ్ నినాదాలతో చర్చి మీద దాడి చేసిన మత ఉన్మాద గుండాలు తెలంగాణలో మత సామరస్యానికి ప్రమాదం తలపెడుతున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితుల పై మతం పేరుతో దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. దళిత ఎమ్మెల్యేలు ఈ దాడిపై స్పందించక పోవడం సిగ్గు చేటు ఓట్ల కోసం దళిత క్రైస్తవ సమాజాన్ని మోసం చేస్తున్న నాయకులని ప్రశ్నించాలి అని పిలుపునిచ్చారు. తెలంగాణాలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎం ఉపాధ్యక్షులు ప్రదీప్ ప్రధాన కార్యదర్శి చిరంజీవి, కోశాధికారి మోహన్, సలహాదారులు ధన్ రాజ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు ఎంపికైన వీపనగండ్ల విద్యార్థి గౌతమ్ చక్రి

**వీపనగండ్ల, ఫిబ్రవరి 21 (జనం సాక్షి)**

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయిలో నిర్వహించిన జిల్లా స్థాయి టాలెంట్ పరీక్ష ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వనపర్తి నందు బుధవారం నిర్వహించడం జరిగింది. ప్రధానోపాధ్యాయురాలు తారాబాయి తెలంగాణ ఫిజికల్ సైన్స్ ఫోరం మరియు బయో సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో ఆన్లైన్ పద్ధతిన పరీక్ష నిర్వహించడం జరిగింది .ఇందులో మొత్తం జిల్లా నుండి 32 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అత్యధిక మార్కులు సంపాదించి మొదటి స్థానంలో విద్యార్థి కె. జానకిరామ్ టీఎస్ఎంఎస్, రెండవ స్థానం లో నిఖిల్ కుమార్ తిప్పడం పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి, మరియు మూడవ స్థానంలో వీపనగండ్ల కేంద్రానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి గౌతమ్ చక్రి మూడో స్థానంలో విజేతగా నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది. విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానం అకాడమిక్ మానిటరింగ్ అధికారి వనపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్టిఫికెట్స్ అందజేసి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిజికల్ సైన్స్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు భానం విష్ణు మరియు మధుసూదన్ రావు బయో సైన్స్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు టి. మల్లికార్జునుడు మరియు మల్లేష్ , జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీ వేణుగోపాల్ రెడ్డి, రవీందర్ గౌడ్, నరేష్ కుమార్, రాజశేఖర్ ,శ్రీనివాసులు, మోహన్, జగదీష్, ప్రేమలత మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జిల్లాస్థాయి సైన్స్ పోటీ పరీక్షలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్స్ అందజేశారు. జిల్లా సైన్స్ పోటీ పరీక్షలో మూడవ స్థానంలో విజేతగా నిలిచి రాష్ట్రస్థాయి సైన్స్ పోటీ పరీక్షకు ఎంపికైన వీపనగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి గౌతమ్ చక్రికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, సిఆర్పి వెంకటేష్ ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## జిల్లా ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే

- ఆసుపత్రి పరిసరాల అపరిశుభ్రత పై అధికారులపై మండిపాటు
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సానిటరీ సూపర్వైజర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని అధికారులకు సూచించిన ఎమ్మెల్యే
- ప్రభుత్వ ఆస్పత్రిలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలి



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 21(జనం సాక్షి):**

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న పరిసరాలను ఎమ్మెల్యే పరిశీలించి రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి పరిసరాలు చెత్త చెదారాలతో, మెడికల్ వ్యర్థాలతో అపరిశుభ్రంగా ఉండడాన్ని ఎమ్మెల్యే గమనించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోకుండా ఇంత నిర్లక్ష్యం ఏంటని ఆసుపత్రి అధికారులను ప్రశ్నించారు. ఆసుపత్రి పరిశుభ్రతను చూసుకోవడం లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సానిటరీ సూపర్వైజర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రికి కేవలం నిరుపేద కుటుంబాల ప్రజలు వైద్యం కోసం వస్తుంటారని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన భాధ్యత జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులపై ఉందన్నారు. వివిధ రోగాలతో ఆసుపత్రికి వస్తె ఇక్కడ కొత్త రోగాలు వచ్చేలా పరిసరాలు ఉండడం ఏంటని మండిపడ్డారు. ఆసుపత్రి పరిసరాలు నిరంతరం పరిశుభ్రంగా ఉంచేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని రోగులను ఇక్కడి సిబ్బంది ఎలాంటి ఇబ్బందులకు గురి చేయ వద్దన్నారు. కాన్పులు, ఇతర వైద్య సేవలకు ఆస్పత్రి కింది స్థాయి సిబ్బంది రోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఎట్టి పరిస్థితుల్లో రోగుల నుంచి డబ్బులు వసూలు చేయ వద్దన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామిఇచ్చారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పదవి విరమణ జీవితంలో ఒక భాగం మాత్రమే



- ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సర్వేశ్వర్ రెడ్డి
- కళాశాల ల్యాబ్ అటెండెంట్ మనోహర్ పదవీ విరమణ

**చేర్యాల ఫిబ్రవరి 21 (జనం సాక్షి) :**

పదవి విరమణ జీవితంలో ఒక భాగం మాత్రమే అని చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి. సర్వేశ్వర్ రెడ్డి అన్నారు. చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ ల్యాబ్ అటెండెంట్‌గా పని చేస్తున్న బీర్కూరి మనోహర్ పదవి విరమణ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షత వహించి మాట్లాడారు. బీర్కూరి మనోహర్ ప్రభుత్వ కళాశాలలో గత 32 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని అప్పటి నుండి కళాశాలలోని అధ్యాపకులతో విద్యార్థులతో మంచి అనుబంధాన్ని పెంచుకొని తన విద్య ధర్మాన్ని సక్రమంగా నిర్వహించారని ఆయన సేవలను కొనియాడారు. తనకు కేటాయించిన విధులని కాకుండా కళాశాలలోని విద్యార్థులకు సౌకర్యం కలిగించే పనులను చేస్తూ తన మంచితనాన్ని చాటుకున్నారని అన్నారు. తన విధులనే కాకుండా కళాశాల బయట సామాజిక కార్యకర్తగా మంచి పేరు సంపాదించారన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం యోగ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను ఆరోగ్యం కోసం పని చేస్తూ మంచి తనానికి మారు పేరు అని అభినందించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ కౌన్సిలర్ ఆడెపు నరేందర్, లెక్చరర్లు అనందాసు వెంకటేశ్వర్లు, డి.మధు, బి.విద్యాసాగర్, కే.శ్రీధర్, ఎల్ .పరశురాములు, జి.రవి, ఏ.సమ్మయ్య, పద్మలత, ఎన్ శ్యాంసుందర్, కవిత, స్వప్న, బి.చంద్రమోహన్, బి అనూష, రేవతి, ఉపాధ్యాయులు పెండం శ్రీకాంత్, పెండెం ఉమారాణి, బీరుకూరి శివకుమార్, కార్యాలయ సిబ్బంది బి.స్వప్న, భవాని ప్రసాద్, పాల్గొన్నారు.

## గురుకులాల్లో ఆత్మహత్యలు బాధాకరం

- వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకొని ఆత్మహత్యలను నివారించాలి
- భారత జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షులు దారమోని గణేష్



**కల్వకుర్తి ఫిబ్రవరి 21(జనం సాక్షి)**

గత కొంతకాలంగా తెలంగాణ రాష్ట్రంలోని గురుకుల పాఠశాలలో చదువుతున్న బాలికల వరుస ఆత్మహత్యలు కలచివేశాయని దీనిపై రేవంత్ రెడ్డి సర్కారు తక్షణం స్పందించి విద్యార్థినిల ఆత్మహత్యలకు గల కారణాలు క్షుణ్ణంగా తెలుసుకోవాలని విద్యార్థిలు ఎవరు కూడా మానసికంగా కృంగిపోకుడదని విద్యార్థులు అధైర్య పడవద్దని దారమోని గణేష్ తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యార్థుల్లో వరుస ఆత్మహత్యలు చేసుకోవడం అనేది ఎంతగానో భావించిందని గురుకులాల్లోని విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని రెండు వారాల క్రితం భువనగిరి గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థుల ఆత్మహత్య చేసుకోగా మళ్లీ సూర్యాపేట జిల్లాలోని ఇమాంపేట పాఠశాలలో వారం రోజులు గడవకముందుకే మళ్ళీ విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడం ఎంతగానో కలిచి వేసిందని ఇది చాలా బాధాకరమని గురుకుల విద్యార్థులు పరీక్ష ఒత్తిడిలో ఉన్నారా లేక మరేమైనా సమస్యలతో బాధపడుతున్నారా అనేది ప్రభుత్వం ఆలోచించాలని దారమోని గణేష్ అభిప్రాయపడ్డారు. ఆడపిల్లలు ఆత్మహత్య చేసుకోవడం లాంటివి జరిగినప్పుడు కౌన్సిలింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి వారికి ఆత్మస్థైర్యాన్ని నింపే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలని దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపాలని ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం అధికారులను ఆదేశించాలని విద్యార్థులు ఎవరు అధైర్య పడద్దని బిఆర్ఎస్ పార్టీ మరియు భారత జాగృతి అండగా ఉంటుందని దారమోని గణేష్ తెలిపారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన పరివార్ సభ్యులు



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట జిల్లాకు కృష్ణబివికారాబాద్ రైల్వే లైన్ మంజూరు చేయడం వల్ల సంఘ్ పరివార్ నాయకులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం పరివార క్షేత్ర నాయకులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నారాయణపేటకు వచ్చిన సందర్భంగా రైతాంగ సమస్యలపై భారతీయ కిసాన్ సంఘం విశ్వహిందూ పరిషత్ ఏబీవీపీ శిశుమందిర్ క్షేత్రాల పదాధికారులను ప్రాంత సమస్యల గురించి వివరించారు. రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ. జిల్లా అధ్యక్షులు కావలి వెంకటేష్ జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి విశ్వహిందూ పరిషత్ నాయకులు కేతన్ రఘు డాక్టర్. రిటైర్డ్ టీచర్ నర్సింలు ప్రవీణ్ తదితరులు కలిసి నారాయణపేట జిల్లాకు వికారాబాద్ కృష్ణ రైల్వే లైన్ సాంసంగ్ అనుమతులు ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే 69 జీవో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.



## విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో మంచి జీపీఏలను సాధించాలి

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో మంచి జిపిఎ లను సాధించేందుకు కృషి చేయాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్ గ్రామీణ మండలానికి చెందిన రాంచంద్రపూర్, ధర్మాపూర్, మణికొండ, కోడూరు, కోటకదిర, గాజులపేట, ఫతేపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే ఆత్మీయ కానుక 2డి/3డి డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్‌ను ఆయా పాఠశాలల ప్రధానాచార్యులకు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా ను 10 వ తరగతి ఉత్తీర్ణత శాతంలో మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని, అందుకు తగ్గట్టుగానే విద్యార్థులను తర్ఫీదు ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, ఎంఇఓ జయశ్రీ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, వెంకటేశ్వరమ్మ, ఉషా, రవీందర్ గౌడ్, ఖాజా, రహెమాన్, వెంకటమ్మ మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## మొఖం చాటేసే ఖర్మ పట్టలేదు

### అవినీతి నిరుపించకపోతే పరువు నష్టం దావా వేస్తా

### విండో చైర్మన్ నర్సింహా రెడ్డి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

సమావేశానికి రాకుండా మొఖం చాసేశారని డైరెక్టర్లు చేసిన ఆరోపణను నారాయణపేట సింగిల్ విండో చైర్మన్ నర్సింహ రెడ్డి తీవ్రంగా ఖండించారు. బుధవారం విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన 40ఏళ్ల రాజకీయంలో ఎప్పుడు ఎ తప్పు చేయలేదని అన్నారు. సమయం లేక పోవడంతో హాజరు కాలేదు అన్నారు.కానీ కొందరు డైరెక్టర్లు తనపై అవిశ్వాసం పెట్టాలని చేసిన ప్రయత్నం బెడిసి కొట్టడంతో రాజకీయం చేస్తున్నారని లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. కానీ ఇంతవరకు విండో నిబందలమెరకే పనులు చేపట్టామన్నారు.తనపై చేసిన ఆరోపణలు నిరుపించకపోతే పరువు నష్టం దావా వేస్తానని స్పష్టం చేశారు. కాగా మంగళ వారం కొరంలేక వాయిదా పడిన సమావేశం మార్చి 11న నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



## ముఖ్యమంత్రి బహిరంగ సభకు తరలి వెళ్తున్న వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యేలు

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

ముఖ్యమంత్రి నియోజకవర్గమైన కొడంగల్ నియోజకవర్గంలోనిలోని కోస్గి పట్టణంలో బుధవారం జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం నుండి బయలుదేరుతున్న వాహనాలకు మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్యెల్యే జి. మధుసూదన్ రెడ్డి తో కలిసి మహబూబ్ నగర్ ఎమ్యెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, అజ్మత్ అలీ, మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు టంకర కృష్ణయ్య యాదవ్, మహబూబ్ నగర్ పట్టణ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.




## తనిఖీల్లో లోపాలున్న ఈవీఎంలను హైదరాబాద్‌కు తరలింపు

### జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్

**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 21 జనం సాక్షి:**

రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జాతీయ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మొదటి స్థాయి తనిఖీలో లోపలున్న ఈవియం యంత్రాలను ఈసిఐఎల్ హైదరాబాద్ కు తరలించడం జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బిఎం సంతోష్ తెలిపారు. బుధవారం జిల్లా పిజెపి సముదాయంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఓపన్ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి స్థాయి తనిఖీ లో లోపలున్న 34 బ్యాలట్ యూనిట్లు, 02 కంట్రోల్ యూనిట్లు, 05 వివి ప్యాట్లు, తెలంగాణ శాసనసభ ఎన్నికలు -2023లో నాన్ ఫంక్షనల్ బి-కేటగిరి 18 వి.వి.ప్యాట్స్ యంత్రాలను ఈసిఐఎల్ హైదరాబాద్‌కు తరలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సి సెక్షన్ సూపరిండెంట్ నరేష్, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# దేవాలయ భూములు హాంఫట్



- కోట్లు విలువ భూములకు ప్రైవేట్ పట్టాలు
- మంత్రి కొండా సురేఖ చర్యలు తీసుకోవాలని వినతి

**జనగామ/సూర్యాపేట, ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** పలు జిల్లాల్లో అనేక దేవాలయ భూములు ఆక్రమణకు గురయ్యాయి. కౌలుకు తీసుకున్న వారు కూడా చెల్లించడంలేదు. అలాగే అధికారులు కూడా గట్టిగా చర్యలు తీసుకోవడం లేదు. ఇంత జరుగుతన్నా దేవాదాయ శాఖ అధికారుల దృష్టి పెట్టడం లేదు. జనగామ, సూర్యపేట జిల్లాల్లో దేవాదాయ భూములు ఆక్రమణపై మంత్రి కొండా సురేఖ దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. గత ప్రభుత్వం ఆక్రమణలపై పెద్దగా పట్టించుకోలేదని అంటున్నారు. జనగామ జిల్లా బచ్చన్నపేట శ్రీచెన్నకేశవ స్వామి భూములు అన్యా క్రాంతం అయ్యాయి. ఇక్కడి భూస్వాములు వాటిని తమపేర పట్టాలు చేయించుకున్నారు. వీటిపై పలుమార్లు వార్తలు వచ్చినా గత ప్రభుత్వం పట్టించు కోలేదు. సర్వే నంబర్లు మార్చి రైతుబంధు సహా అనేక పథకాలు పొందుతున్నారు. దేవాదాయ భూముల పక్కనే ఉన్న సర్వే నెంబర్ వేసి రిజిస్ట్రేషన్ చేయించుకొని రైతుబంధు పథకం కూడా పొందుతున్నారు. భూములను స్వాధీనంచేస్తే ఆయా దేవాలయాల్లో దూప, దీప నైవేద్యాలతో పాటు మహోత్సవాలను నిర్వహించేందుకు అవకాశం లభిస్తుందని పూజారులు ఆశపడుతున్నారు. ఆత్మకూర్(ఎస్) మండలం కందగట్ల లక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయం పరిధిలో 654 ఎకరాల భూమి ఉంది. ముందుగా కౌలుకు చేశారు. ఆ తర్వాత కౌలు చెల్లించడం మానేశారు. ఏకంగా పక్కా భూముల సర్వే నెంబర్ వేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. దేవాలయం మొత్తం శిథిలావస్థకు చేరింది. అక్కడ దేవాలయ భూములను పరిరక్షించే వారు కరువయ్యారు. అర్వపల్లి మండల కేంద్రంలోని యోగానంద లక్ష్మీ నర్సింహ ్మస్వామి ఆలయం పరిధిలో 750 ఎకరాల భూమి ఉండగా 650 ఎకరాల భూమి కౌలుకు తీసుకొని సేద్యం చేస్తున్నారు. సంవత్సరానికి రూ.500 మాత్రమే చెల్లించి కౌలు చేస్తున్నారు. మరో 100 ఎకరాలు అక్రమణకు గురయ్యాయి. ఎంతో మంది ఇళ్లు కట్టుకొని నివాసముంటున్నారు. రిజిస్ట్రేషన్లు కూడా మారిపోయాయి. మోతె మండలం ఉంద్రుగొండ లక్ష్మీనర్సింహ్మ స్వామి దేవాలయం కింద 100కు పైగా ఎకరాలు ఉండేది. కౌలు కు తీసుకున్న వారు ఏకంగా ఆక్రమించు కున్నారు. మద్దిరాల మండలం గోరెంట్ల వేంకటేశ్వరస్వామి, శివాలయాల కింద 150 ఎకరాల భూమి ఉంటే సుమారు 30 ఎకరాల భూమి అన్యా క్రాంతమైంది. నాగారం మండలంలోని ఫణిగిరి లక్ష్మీ నర్సింహ్మా స్వామి దేవాలయం, శ్రీరామ ఆలయానికి సంబంధించిన భూముల ను కూడా పట్టాలు చేసుకున్నట్లు సమాచారం. చివ్వెంల మండలం దురాజ్‌పల్లి లింగమంతుల స్వామి గుడి కింద 26 ఎకరాల దేవాలయ భూమి ఉండగా 15 గుంటలు సబ్‌స్టేషన్ నిర్మాణానికి అందజేశారు. అది పోనూ మిగిలిన భూమిలో 5 ఎకరాల దాకా అన్యాక్రాంతమైనట్లు తెలుస్తుంది. చివ్వెంల మండలం ఉంద్రుగొండ ఫారెస్టు భూమి 2వేల ఎకరాలకు పైగా ఉం డగా 100 ఎకరాల దాకా చుట్టు పక్కలా వారు అక్రమించు కున్నారు. పెన్‌పహాడ్ మండలం లోని నాగుల పహాడ్ త్రికుటేశ్వర దేవాలయం కింద 4 ఎకరాల భూమి ఉండాల్సి ఉంది. కేవలం ఎకరం మాత్రమే ఉంది. పక్కా రైతులు అక్రమించు కొని పట్టాలు చేయించు కున్నారు. హుజుర్‌నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలోని వేణుగోపాల స్వామి దేవా లయం పరిధిలో 650 ఎకరాలుంటే 350 మంది రైతులు సేద్యం చేస్తున్నారు. ఎకరానికి రైతులు రూ.3వేలు కౌలు చెల్లిస్తున్నారు. దీనిలో కూడా 100 ఎకరాలు అన్యాక్రాంత మైనట్లు తెలుస్తుంది. మోతె మండలంలోని ఉర్లుగొండ లక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయం పరిధిలో 80 ఎకరాల భూమి ఉండాలి. 15 ఎకరాల భూమి అన్యాక్రాంతమైంది. ఎస్సారెస్పీ కాల్వల కింద 6 ఎకరాల భూమి పోయింది. కౌలు కూడా కొంత మంది చెల్లించడం లేదని తెలుస్తుంది. వీటిని స్వాధీనం చేసుకుని ఆలయాలను అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.

> గుట్టు చప్పుడు గాకుండా గుడిని గుడిలో లింగాన్ని మింగేసే ఈ కబ్జాబాబుల దర్జాకు ఎట్టకేలకు అడ్డుకట్ట పడనుంది. ధూప,దీప నైవేద్యం, దేవాలయాల పరిరక్షణ కోసం దాతలు వితరణ చేసిన భూములను పర్యవేక్షించడంలో దేవాదాయశాఖ నిర్లక్ష్యం వహించింది. దీంతో వేలాది ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయి.కొన్ని చోట్ల లీజుదారుల కబంధహస్తాల్లో భూమి చిక్కుకుపోయింది. భూము లపై నిర్దిష్ట సమాచారం లేకపోవడం, సర్వే నిర్వహించకపోవడంతో భూబ కాసురుల చెర నుంచి విముక్తి చేయలేకపోయింది.



# జనసంద్రంగా మారిన మేడారం

## దారులన్నీ అటే అన్నట్లుగా ప్రజల కదలిక

**ములుగు, ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** మేడారం జనసంద్రంగా మారిపోయింది. దారులన్నీ అటువైపే అన్నట్టుగా అక్కడి జనసందోహం అడుగులు వేస్తున్నారు. నేడు మహాజాతర ప్రారంభం సందర్భంగా సమ్మక్క-సారలమ్మల భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. దీంతో ఆలయం ప్రాంగణాలన్నీ భక్తులతో నిండిపోయాయి. భక్తులు పెద్ద సంఖ్యలో జంపన్నవాగులో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. కాగా మేడారం మహాజాతరకు సర్వం సన్నద్ధమైంది. బుధవారం సారలమ్మర రాకతో నాలుగు రోజుల జాతర షురూ అయ్యింది. ఈ మేరకు తెల్లవారుజాము నుంచే తల్లి కొలువైన కన్నెపల్లిలో కార్యక్రమాలు మొదలయ్యాయి. పొద్దున్నే సారలమ్మ ఆలయాన్ని శుద్ధి చేసి అలికి ముగ్గులతో అలంకరించారు. ప్రధాన పూజారి అయిన కాక సారయ్య పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ఆదివాసీ పూజారులు రహస్య పూజలు చేస్తారు. ఈ సమయంలోనే పూజారి సారయ్యను సారలమ్మ ఆవహిస్తుంది. తర్వాత సారలమ్మను (సారయ్య రూపంలో) ఆలయం నుంచి గ్దదెల వైపు పూజారులు తీసుకొస్తారు. రాత్రి పగిడిద్దరాజు, గోవిందరాజులను కూడా గద్దెలపైకి తీసుకొస్తారు. మహాజాతర మొదలవనున్న వేళ మేడారం ఇప్పటికే జనసంద్రంగా మారిపోయింది. దారులన్నీ అటువైపే అన్నట్టుగా పరిస్థితి మారిపోయింది. సమ్మక్క గారాల బిడ్డ అయిన సారలమ్మ ధైర్యానికి, వీరత్వానికి, త్యాగానికి ప్రతీక. 12వ శతాబ్దాంలో తమ గిరిజన ప్రాంతాన్ని కాపాడుకునేందుకు కాకతీయలతో సారలమ్మ యుద్ధం సాగించిన తీరును, వీరమరణం ద్వారా ఆమె త్యాగాన్ని భక్తులు స్మరించుకుంటూ దైవంగా కొలుస్తారు. తల్లిని మొక్కితే సంతానం ప్రాప్తిస్తుందని, రుగ్మతలు పోతాయని భక్తుల విశ్వాసం. ఫలితంగా మేడారానికి సాగుతున్న సమయంలో సారలమ్మకు కన్నెపల్లిలో భక్తులు ఎదురెల్లి మంగళహారతులు ఇస్తారు. సంతానం కలగాలని, సమస్యలు తీరాలని తడి బట్టలతో భక్తులు వరం పడతారు.

**మేడారంలో భక్తుల కోలాహలం – జంపన్నవాగులో పుణ్యస్నానాలు**

మేడారం జాతరకు వచ్చిన భక్తులతో జంపన్నవాగు జన సంద్రమైంది. మేడారం వన దేవతల దర్శనానికి వచ్చిన భక్తులు మొదట జంపన్నవాగు వద్దకు చేరుకుని అక్కడ పుణ్య స్నానాలు ఆచరించారు. భక్తులతో జంపన్నవాగు ఇరువైపులా కిక్కిరిసిపోయింది. పుష్క లంగా నీరు ఉండడంతో కొంతమంది భక్తులు జంపన్నవాగులో, మరి కొంతమంది భక్తులు జంపన్న వాగు వద్ద ఏర్పాటు చేసిన బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ వద్ద స్నానాలు చేశారు. ఇసుక వేస్తే రాలనంత భక్త జనంతో జంపన్నవాగు ప్రాంతం సందడిగా మారిం ది. పుణ్యస్నానాలు ఆచరించిన వారు గ్దదెల వద్దకు చేరుకునేందుకు కూడా బాగా సమ యం పడుతోంది. క్యూలైన్లు కిక్కిరిసి పోయాయి. గంటల తరబడి క్యూలైన్లో నిలుచోవాల్సి వస్తోందని భక్తులు తెలిపారు. మేడారం శ్రీ సమ్మక్క – సారలమ్మ మహా జాతర దృష్ట్యా ములుగు, భద్రాది కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల్లో ఇసుక విక్రయాలను నిలిపివేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ తెలిపింది.

# ట్రైబల్ ఆర్ట్,హ్యాండ్లూమ్స్,హ్యాండీక్రాఫ్స్ సమ్మేళంను ప్రారంబించిన మంత్రి సీతక్క...



**మేడారం, ములుగు,ఫిబ్రవరి 21(జనంసాక్షి):** దేశ వ్యాప్తంగా ఉన్న ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ట్రైబల్ ఆర్ట్,హ్యాండ్లూమ్స్,హ్యాండీక్రాఫ్స్ సమ్మేళం ఏర్పాటు చేయడం జరిగింది అని మంత్రి సీతక్క అన్నారు. మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో మేడారం మహా జాతర సందర్భంగా మేడారం హరిత హెూటల్ ప్రాంగణంలోని మీటింగ్ హాల్ లో ఏర్పాటు చేసిన ట్రైబల్ ఆర్ట్,హ్యాండ్లూమ్స్,హ్యాండీక్రాఫ్స్ ఎక్స్పో ను రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయా(సీతక్క) ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్ గవర్ణమెట్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ట్రైబల్ ఆర్ట్, హ్యాండ్లూమ్స్, హ్యాండీక్రాఫ్స్ ఎక్స్పో ద్వారా శ్రీ సమ్మక్క, సారలమ్మ జాతరలో దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రకాల ట్రైబల్ ఆర్ట్, హ్యాండ్లూమ్స్ ,హ్యాండీక్రాఫ్స్ ఎక్స్పో ఏర్పాటు చేసి ప్రదర్శన చేయడం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. మేడారం జాతరకు వచ్చే భక్తులను ఆకట్టుకునే విధంగా దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు చెందిన 20 మంది ట్రైబల్ కళాకారులు తయారు చేసిన దుస్తులు,వస్తువులను ఈ సమ్మేళనం లో ఏర్పాటు చేసి వాటిని అమ్మకాలకు పెట్టడం జరిగిందని తెలిపారు. సెంట్రల్ టెక్స్టైల్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన థీమ్ పేవిలియం లో దేశవ్యాప్తంగా ఉన్నటువంటి గిరిజన సాంప్రదాయ సంస్కృతుల కళాఖండాలను ప్రదర్శించడం జరుగుతుందని అన్నారు.



# చేతివాటం ప్రదర్శిస్తున్న బెల్లం వాలంటర్స్

**మేడారం/మంగపేట ఫిబ్రవరి21(జనంసాక్షి)** మేడారం జాతరలో తల్లుల గద్దెల వద్ద ఉంటున్న బెల్లం వాలంటర్స్ తమ యొక్క చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. భక్తులకు బెల్లం(బంగారం) కావాలి అంటే చేతిలో నోటు పెడితే గాని అమ్మవారి బంగారం చేతిలో పడని పరిస్థితి కొంతమంది వాలంటరీ లు డబ్బులు చేతిలో పెడితేనే అమ్మవారి ప్రసాదమైన బెల్లం (బంగారం) భక్తులకు చేరుతుంది.డబ్బులు ఇచ్చిన వారికే బంగారానివ్వడాన్ని కొంతమంది భక్తులు బెల్లం వాలంటరీల తీరును వ్యతిరేకిస్తున్నారు.

# మేడారం లో మెరుగైన వైద్య సదుపాయాలు



**ములుగు ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** మేడారం జాతరుకు తరలివస్తున్న ప్రజలకు ఎటువంటి వైద్య పరమైన ఇబ్బంది లేకుండా వైద్యం అందిస్తున్న వైద్య బృందం జాతరలో మొదటి రోజు అయినా బుధవారం సుమారు వెయ్యి మంది కి పైగా భక్తులకు మలేరియా, వైరల్ ఫీవర్,పీడ్స్ మొదలైన చికిత్స అందిచడం జరిగింది. మరియు పరిస్థితి విషమంగా ఉన్నవారిని ములుగు మెడికల్ కాలేజీ ఆసుపత్రికి పంపిచడం జరుగుతుంది.అలాగే వేళలావారిగా 15 మంది వివిధ శాఖలకు సంబంధించిన డాక్టర్లు మరియు 30 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. అలాగే జాతరలో 33 మొబైల్ హెల్త్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయి అని డాక్టర్ మధుసూదన్ తెలిపారు.నాలుగు రోజుల పాటు జరగనున్న జాతరలో ఉచిత వైద్యం అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వం.జిల్లా వైద్యశాఖ మరియు ఆరోగ్యశాఖ ములుగు బుదవారం రోజున వైద్య శాలలో దాదాపుగా 1000 మందికి పైగా మెరుగైన వైద్యం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా.వాసు ప్రకాష్ ,డా.సతీష్ (అనస్థీషియా),డా. శర్మలత ,డా.భవ్య ,డా.అతిం (ఈఎన్టి), డా.అరుణ్ , డా.నిఖిల్ రెడ్డి( పిదియాట్రిక్స్) డా.శ్రీకాంత్ , డా.అనుదిప్ ( జనరల్ మెడిసిన్),డా.రీతు రాజ్ , డా.భీమేష్ రెడ్డి ,డా.పి.మని దీప్ ( జనరల్ సర్జరీ) డా.శ్రీకాంత్, డా.నిహల్ ( ఆర్థోపెడిక్) ,డా. అనిల్ కుమార్ (కార్డియో స్పెషలిస్ట్) 15మంది డాక్టర్స్ అలాగే పారామెడికల్ బృందం ,30మంది షిఫ్ట్ వారిగా విధంగా 40 నుండి 50 మందిని ఏర్పాటు చేశారు . సమాచార బృందం మరియు ప్రథమ చికిత్సా, మొబైల్ ఎలక్ట్రానిక్ హనాలు కూడా అందుబాటు లో ఉన్నాయని డా.మధుసూధన్ తెలిపారు.

# బిజెపి నాయకులు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి

## ఎన్నికలలో కాంగ్రెస్ బిఆర్ఎస్ మద్యే పోటీ

## స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘన్పూర్, ఫిబ్రవరి 21, (జనంసాక్షి) :** రాష్ట్రానికి ఎలాంటి నిధులు తీసుకురాని బిజెపి పార్టీ తెలంగాణలో ఓటుఅడిగే హక్కు బిజెపి పార్టీ కి లేదని, బిజెపి నాయకులు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాల ని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి చిల్లర రాజకీయాలుమానుకోవాలని అన్నారు.రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ బిఆర్ఎస్ మద్యే పోటీ అని,బిజెపి పార్టీ మతం పేరుతో ముసుగు పెట్టుకొని వస్తున్నదని ఓట్లరాజకీయం చేయాలని రాముని అక్షిం తల పేరుతో ఇల్లు గడపగడప తిరిగారని, మాది సెక్యు లర్ పార్టీ అని మత చాందస పార్టీ అయినా బిజెపితో మాకు పనేమిటి అనిఅన్నారు.బిజెపిరాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి బండి సంజయ్ చిల్లర రాజకీయాలు మాను కోవాలని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణలో బిజె పి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి బండి సంజయ్ కు విలువలు లేవని ఐదు సీట్ల కంటే ఎక్కువ గెలవలేని వీరు 17 సీట్లలో పోటీ చేస్తున్న మాపై విమర్శలు చేయ డమేంటి అని అన్నారు.శాసనసభ ఎన్నికలలో 4 వేల ఓట్లు రాకుండా డిపాజిట్లు కోల్పోయిన వారు కూడా మాట్లాడుతున్నారని బిజెపినాయకత్వంపై బిజెపి పార్టీ పైన విమర్శలు చేశారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి తిరిగి హామీలు ఇచ్చారని, ప్రభుత్వం ఏర్పడి ఇన్ని రోజులు అవుతున్న కనీసం ఇచ్చిన మాటను నిలుపుకోలేని ప్రభుత్వాన్ని ప్రజలు ఈసడించుకుంటున్నారని రానున్న పార్లమెంటు ఎన్నిక ల్లో తప్పకుండా ఈ ప్రభుత్వ విధానాలను ఎండగట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. కేసీఆర్ ఇప్పటికీ రాష్ట్ర ప్రజలను మర్చిపోలేదని ఓటింగ్ శాతంలో మనము ఎక్కువగానే ఉన్నామని రానున్న పార్లమెంటు ఎన్నికలలో తప్పకుండా మన సత్తాఏంటో నిరూపించుకోవాలని అన్నారు. హామీలను నెరవేర్చని కాంగ్రెస్ సర్కారు ఆరు గ్యారెంటీలు 13 హామీల పేరిట ప్రజలను మోసంచేసి అధికారంలోకి వచ్చిందనికాంగ్రెస్ పార్టీ అధికార మే లక్ష్యంగా,హద్దులు లేని అమలుకాని వీలుకాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని అన్నారు. ఆరుగ్యారంటీల పేరిట13 హామీలు, కాంగ్రెస్ పార్టీ అభయహస్తం మేనిఫెస్టో పేరిట, వివిధ డిక్లరేషన్ ల పేరిట దాదాపు 420 హామీలు ఇచ్చారని ఇచ్చిన హామీలను అమలు చేయలని కోరితే 53,193 కోట్లు బడ్జెట్ లో పెట్టారని ,వీరూ పెట్టిన బడ్జెట్ ఏ మూలాన సరిపోదన్నారు. మొత్తంగా ఎన్నికల ముందు ప్రజలను భ్రమల్లో పెట్టి మోసపూరితమైన హామీలుఇచ్చి అధికారం లోకి వచ్చినతర్వాత హామీలను మర్చిపోయి ప్రజలకు మొండిచేయి చూపించారన్నారు. రైతు ఋణ మాఫీ, రైతు భరోసా పేరిట రైతులను మోసం చేశారన్నారు. నిరుద్యోగ భృతి, యువ వికాసం పేరిట యువతను మోసంచేశారని,మహాలక్ష్మి పేరిట మహిళలను మోసం చేశారన్నారని అంబెడ్కర్ అభయహస్తం పేరిట ఎస్సిల ను, ఎస్టీలను మోసం చేశారని, ఇందిరమ్మ ఇళ్ల పేరిట పేద ప్రజలను మోసం చేశారని,ఆరు గ్యారెంటీల పేరిట తెలంగాణ ప్రజలను మోసం చేశారన్నారు. చేయూత పేరిట పెన్షన్లను 2000 నుండి 4000 కు పెంచుతామని చెప్పివృద్ధులను, వితంతులను, వికలాంగులను మోసం చేశారని మండిపడ్డారు. అలాగే 13 శాతం ఓట్లు రాని బిజెపి పార్టీ బీఆర్ఎస్ గురించిమాట్లాడటం విడ్డూరమ న్నారు.కిషన్ రెడ్డి తెలంగాణకు తెచ్చిన నిధులు ఎంటో చెప్పాలని ,సంస్కృతి లేకుండా మాట్లాడుతున్నారని, కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులకు జాతీయ హెూదా, ఖాజీపేట కు కోచ్ ఫ్యాక్టరీ తేలెకపొయారన్నారు. ఈ సమావేశంలో బెలిదే వెంకన్న, చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బూర్ల శంకర్,గన్ను నరసింహులు, దైద ఎలిషన్. రజాక్ యాదవ్, రాజేష్ నాయక్, రాపోలు మధుసూద న్ రెడ్డి, సింగపురం జగన్, రవీందర్, ఐలోని సుధాకర్, పోకల నారాయణ, రాజు,వెంకటస్వామి, గట్టు రమేష్, ఐలయ్య, గట్టు చేరాలు, రవీందర్, ప్రభాకర్, జాకబ్ తదితరులు పాల్గొన్నారు.



# మినీ మేడారం జాతరకు వెళ్లే భక్తులు బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**చిట్యాల ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :** మండలంలోని వెంచరామి – కురుమపల్లి గ్రామ శివారులోని పూరేడు గుట్టలో జరిగే సమ్మక్క – సారలమ్మ మినీ మేడారం జాతరకు వెళ్లే భక్తులు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈమేరకు బుధవారం భూపాలపల్లి డిపో కు చెందిన ఆర్టీసీ బస్సును చిట్యాల మండలం అందుకుతండ గ్రామం వద్ద ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి, ఆర్టీసీ డిఎం జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం అదే బస్సులో అధికారులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే జాతర వరకు బస్సులో ప్రయాణం చేశారు.అనంతరం జాతరలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్ ను స్విచ్చాన్ చేసి ప్రారంభించి, అమ్మ వార్లను దర్శనం చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ వనదేవతలైన శ్రీ సమ్మక్క సారలమ్మ దేవతల ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ,అష్టైశ్వర్యాలతో పాడిపంటలతో కలకాలం వర్ధిల్లాలని దేవతలను వేడుకున్నట్లు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామయ్య, ఎంపీ ఓ రామకృష్ణ, నాయకులు ముకిరాల మధు వంశీకృష్ణ, గూట్ల తిరుపతి, మూల శంకర్ గౌడ్, దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయకొమురు, రాజ్ మహమ్మద్, జాతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
22 ఫిబ్రవరి 2024

# ఖమ్మం ఎంపీ టిక్కెట్ కోసం ముక్కోణపు గోల..!

## తమ వారి కోసం పోటీలో నిలిచింది ఆ ముగ్గురు మంత్రులే





**ఖమ్మంజిల్లా బ్యూరో / భవాని సింగ్ (జనంసాక్షి):** ఖమ్మం ఎంపీ టిక్కెట్ కోసం నిన్న మొన్నటి వరకు ఆశావహుల సంఖ్య పెరగగా తాజాగా ఈ పోటీ కొత్త మలుపు తిరిగింది. కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ పోటీ చేస్తారని కొద్ది రోజులు హడావుడి చోటుచేసుకోగా, మరి కొన్ని రోజులు ప్రియాంక పోటీ చేస్తారని ప్రచారం హోరెత్తింది. కాగా సోనియా రాజస్థాన్ రాజ్యసభ స్థానం నుంచి పార్లమెంటుకు వెళ్లనుండగా, ప్రియాంక రాయబరేలీ లోక్ సభ స్థానం నుంచి పోటీ పడనున్నట్లు స్పష్టమైంది. ఇదిలా ఉండగా ఖమ్మం ఆడబిడ్డగా చెప్పుకునే కేంద్ర మాజీ మంత్రి, ఖమ్మం మాజీ ఎంపీ రేణుకా చౌదరిని రాజ్యసభ స్థానానికి పంపేందుకు అధిష్టానం నిర్ణయించడంతో ఖమ్మం ఎంపీ టిక్కెట్ పోటీ నుంచి ఆమె వైదొలిగినట్లైంది. ఫలితంగా ఈ పోటీ కొత్త మలుపు తిరిగింది.

**పోటీ కొత్త మలుపు..**

ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా పోటీలో ఉన్న జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల కుటుంబ సభ్యులు మాత్రమే ప్రధాన అభ్యర్థులుగా తెరపై కనిపిస్తున్నారు. ఖమ్మం ఎంపీ స్థానానికి 12 మంది దరఖాస్తు చేసుకోగా ఇందులో రేణుక చౌదరి, రాష్ట్ర కాంగ్రెస్ అగ్రనేత వి హనుమంతరావు మినహాయించి ఆ ముగ్గురు అభ్యర్థులే ప్రధాన పోటీలో ఉన్నట్లు స్పష్టమవుతుంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని ఖమ్మం ఎంపీ స్థానంపై మొదటి నుంచీ కన్నేశారు. ఈ క్రమంలో తీవ్రంగా పావులు కలిపారు. అధిష్టానం వద్ద దరఖాస్తు చేసుకునే సమయం లోనూ ఖమ్మం నుంచి హైదరాబాద్ కు భారీ కార్ల ర్యాలీతో తరలివెళ్లి దరఖాస్తు చేసుకోవడం అందరి దృష్టిని ఆకర్షించింది. అలాగే ఖమ్మం జిల్లాకు చెందిన మరో మంత్రి, రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించే రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సైతం ఖమ్మం ఎంపీ టికెట్ ను తన సోదరుడు ప్రసాద్ రెడ్డికి ఇప్పించేందుకు తీవ్రంగానే ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఆయన సీఎం తర్వాత తానే అన్నట్లుగా వ్యవహరిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లోనూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో సవాల్ చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 9 స్థానాలను గెలిపించిన ఖ్యాతిని పొంగులేటి గడించారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో తానే అన్నట్లుగా కొన్ని సంకేతాలను సైతం పంపారు. ఈ క్రమంలో ఆయన సోదరుడు ప్రసాద్ రెడ్డి ఖమ్మం ఎంపీ స్థానం కోసం దరఖాస్తు చేసుకోవడం పై ఆసక్తి నెలకొంది. అలాగే ఖమ్మం జిల్లా రాజకీయాల్లో సీనియర్ నేత, నాలుగు దశాబ్దాల రాజకీయ చరిత్ర కలిగిన ఉద్దండుడు, ప్రస్తుత వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం ఖమ్మం ఎంపీ టికెట్ ను తన తనయుడు యుగంధర్ కి ఇప్పించుకునేందుకు తీవ్రంగానే పావులు కదుపుతున్నారు. గడిచిన నాలుగు దశాబ్దాలుగా ఖమ్మం జిల్లా రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తూ ముఖ్య మంత్రులు నందమూరి తారక రామారావు, చంద్రబాబు నాయుడు, కేసీఆర్ల వద్ద పని చేసిన అనుభవం కలిగిన తుమ్మల నాగేశ్వరరావు ప్రస్తుతం వ్యవసాయ శాఖ మంత్రిగా కొన సాగుతూ రాష్ట్ర క్యాబినెట్లో కీలకంగానే వ్యవహరిస్తు న్నారు. ఆయన సైతం తనయుడికి టికెట్ కోరుతూ అధిష్టానం వద్ద పోరాటం చేస్తున్నారు. కాగా రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేత వి హనుమంతరావు సైతం ఖమ్మం ఎంపీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకోవడం ఇక్కడ విచిత్రమైన విషయంగా కనిపిస్తోంది. కాగా ఆయన స్థానికేతరుడు కావడంతో విహెచ్ పేరును పరిశీలించే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. దీంతో రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా వ్యవహరిస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ల మధ్య అవాంఛనీయ పోటీ నెలకొంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఏకతాటిపై నడుస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తొమ్మిది స్థానాలు కైవసం చేసుకోవడంలో ఈ ముగ్గురు నేతలు కీలకపాత్ర పోషించారు. అయితే తాజాగా ఖమ్మం ఎంపీ టికెట్ కోసం ఈ ముగ్గురి నడమే అవాంఛనీయ పోటీ నెలకొనడం చర్చనీయాంశంగా మారింది. ఈ పరిస్థితి నేపథ్యంలో అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో ముగ్గురు మంత్రుల పోటీని నివారించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాల్సి ఉంది. ఏదేమైనా ఒక్కరినే సంతృప్తి పరిచే అవకాశం ఉండడంతో మరో ఇద్దరికి అసంతృప్తి తప్పని పరిస్థితి కనిపిస్తోంది.

## ఖమ్మం ఫోర్టు అభివృద్ధి పనులపై సమీక్షించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం ఫిబ్రవరి,21, (జనంసాక్షి):** నగరం నడిబోడ్డున ఎళ్ళా చిరిత్ర కలిగిన ఖమ్మం ఖిల్లాను మంచి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు డిపిఆర్ రూపొందించి నివేదిక సమర్పించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆర్కియాలజీ, పర్యాటక శాఖ అధికారులతో ఖమ్మం ఫోర్టు అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యాటకులను ఆకర్షించే విధంగా నిపుణులైన కన్సల్టెంట్లతో మౌళిక సదుపాయాలు ఖమ్మం ఖిల్లాలో రోప్‌వే, త్రాగునీరు, టాయిలెట్స్, పార్కింగ్, ఫుడ్‌కోర్టు, మెట్ల రైలింగ్, ల్కెటింగ్, గజిబోస్, సీటింగ్ బేంచీలు, విద్యుత్ సరఫరా కోట ప్రాంత పరిరక్షణతో కూడిన ఇతర పర్యాటక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి అన్నారు. ఆర్కియాలజీ అండ్ మ్యూజియం శాఖ డిప్యూటీ డ్కెరెక్టర్ నారాయణ, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఇంజీనర్లు రామకృష్ణ, శ్రీదర్, జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.




## గ్రీన్ ఫీల్డ్ హైవేకు ఖమ్మం ధ్వంసాలాపురం గ్రామం వద్ద

### ఎగ్జిట్ పాయింట్ ఇవ్వాలి అని రైతులు ఆందోళన

**ఖమ్మం అర్బన్ ,ఫిబ్రవరి 21(జనంసాక్షి):** గ్రీన్ ఫీల్డ్ హైవే రావటంతో తమ గ్రామాలకు మంచి జరుగుతుంది అనే నమ్మకం తో తమ కోట్ల రూపాయల విలువైన భూమిని గ్రీన్ ఫీల్డ్ హైవేకు ఇచ్చామని, ఐనప్పటికీ ఖమ్మం -ధ్వంసాలాపురం గ్రామం వద్ద ఎగ్జిట్ పాయింట్ ఇవ్వక పోవటం తో ఆగ్రహించిన రామకృష్ణాపురం, ధ్వంసాలాపురం గ్రామాలకు చెందినిన సుమారు 200 మంది రైతులు బుధవారం ఆందోళన చేపట్టారు. అంతేగాక గ్రీన్ ఫీల్డ్ హైవే పనులను నిలిపి వేసి ఆందోళనకు దిగారు. ఈ సందర్భముగా రైతులు మాట్లాడుతూ తమ గ్రామాలకు మంచి జరుగుతుంది అనే ఉద్దేశ్యంతో తాము తమ భూములు ఇచ్చామని చివరకు మాగ్రామాల కు సంబంధం లేకుండా ఎగ్జిట్ పాయింట్ ఇవ్వక పోవటం బాధాకరం అని అన్నారు. ఈ జాతీయ రహదారి తమ గ్రామా ప్రజల కోసం కాకుండా ఇతరుల కోసం ఐతే తమ భూములు ఎందుకు ఇస్తామని, ఇంత అన్యాయం, ఈ నిర్లక్ష్యం ఎక్కడైనా ఉందా వారు ప్రశ్నించారు. పక్కనే గ్రీన్ ఫీల్డ్ హైవే వెళుతున్న చింతకాని, బోనకాల్ , మధిర, ముదిగోండ మండలలో ప్రజలుఎవరికీ ఎక్కా, దిగా ఛాన్స్ లేదని రైతులు అన్నారు. తమ సమస్యలను జిల్లా మంత్రులు, ఎంపీ చెప్పమని వారి మాటలను ఆదేశాలు సైతం లెక్కచేయ కుండా నేషనల్ హైవే అథారిటీ అధికారులు ఉంటున్నారు అని రైతులు అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రం నుంచి పొరుగునే ఉన్న తెలుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కు దారి చేసే ప్రధాన రహదారి అని ఇప్పటికే ఉన్న రోడ్ నుంచి కొత్తగా వేసే నేషనల్ హైవే కి కనెక్షన్ ఇవ్వాలని అన్నారు. ఇప్పటికైనా నేషనల్ హైవే అథారిటీ అధికారులు స్పందించి గ్రీన్ ఫీల్డ్ హైవే (%చీ=-365 దీ+%) నిర్మాణంలో బొనకల్ రోడ్డు కలుపుతూ ఖమ్మం -ధ్వంసాలాపురం గ్రామం వద్ద ఎగ్జిట్ పాయింట్ డిమాండ్ చేసారు. లేని పక్షం లో నిర్మాణ పనులు అడ్డుకుంటాం రైతులు హెచ్చరించారు. ఇప్పటికైనా డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవ చూపాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో రైతులు వాకా సితారామిరెడ్డి, పిన్నెల్లి శ్రీ ను, కురుగుంట్ల నరసింహా రెడ్డి, కురుగుంట్ల అప్పిరెడ్డి.మందడపు ప్రభాకర్ రెడ్డి.మందడపు రామకృష్ణ రెడ్డి,ముందడపు బ్రహ్మ రెడ్డి,గాదే నర్సయ్య,శెట్టి మోహన్ రావు.పోతురాజు ఉపేంద్ర, ఓర్స నవీన్,మేడరపువేంకటేశ్వర్లు మరియు రామకృష్ణాపురం, ధ్వంసాలాపురం, చింతకాని, బోనకల్, మదిర, ముదిగోండ మండలలో ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులు వ్యసనాలకు అలవాటు కావద్దు

### మంచి భవిష్యత్ కోసం లక్ష్యం పెట్టుకొని కష్టపడాలి

### జిల్లా రాహుల్ హెగ్డే



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** జిల్లాలోని మేళ్లచెరువు పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఎస్ఐ, సిబ్బంది రేవూరు రోడ్డులో వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒక విద్యార్థి వద్ద కొంత గంజాయి లభించిందని, అతని సమాచారం మేరకు నిఘా ఉంచి జగ్గయ్యపేటకు చెందిన రోహిత్ అనే యువకుడిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని, అతని వద్ద 120 గ్రాముల గంజాయి గుర్తించి సీజ్ చేశామని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు.బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థి, సరఫరా చేసే వ్యక్తి ఇరువురిపై ఎన్డీపీఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.జిల్లాలో గంజాయి వినియోగించే వారి, అమ్మే వారి, సరఫరా చేసే వారి పూర్తి సమాచారం ఉందన్నారు. అందరిపై నిఘా ఉంచామన్నారు.గంజాయి సరఫరా, అమ్మకం, త్రాగటం నేరమని, ఈ రకమైన నేరానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి వల్ల యువత భవిష్యత్ ని కోల్పోతున్నారని అన్నారు.గ్రామీణ యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు.చిన్న చిన్న ప్యాకెట్ లలో గ్రామాలకు గంజాయి తెచ్చి యువతకు, విద్యార్థులకు అలవాటు చేసిన తర్వాత అధిక ధరలకు విక్రయి స్తారని, ఇలాంటి వారి మాయలో పడొద్దని, గంజాయి మత్తుకు బానిసలు కావద్ద న్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల, పిల్లల అలవాట్లను గమనించాలని, వారు తప్పుదోవ పట్టకుండా చూడాలన్నారు. గంజాయి నిర్మూలనలో పోలీసు వారితో సహకరించి సమాచారం అందించి, మీ పిల్లల భవిష్యత్తును కాపాడాలని అన్నారు. గంజాయి పట్టుబడి చేయడంలో బాగా పని చేసిన ఎస్ఐ,సిబ్బందిని అభినందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోదాడ టౌన్ సీఐ రాము, మేళ్లచెరువు ఎస్ఐ పరమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ కొలువు సాధించినందుకు గర్వపడాలి

### జిల్లా ఎస్పి చందాన దీప్తి




**నల్గొండటౌన్, ఫిబ్రవరి 21(జనంసాక్షి):** జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో నూతనంగా ఎంపికైన ట్రైనీ కానిస్టేబుల్స్ కు 9 నెలల శిక్షణ నిమిత్తం సంగారెడ్డి,కామారెడ్డి,వికారాబాద్ జిల్లాల నుండి వచ్చిన ఏఆర్ విభాగానికి చెందిన 203 మంది పురుష అభ్యర్థుల శిక్షణ కార్యక్రమ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వల చేసి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన ట్రైనీ కానిస్టేబుళ్ళకు ముందుగా అభినందనలు తెలిపి మాట్లాడుతూ వేలాది మంది అభ్యర్థులతో పోటీపడి తుది పరీక్షలో అర్హత సాధించి ఎంపికై శిక్షణ కోసం పోలీస్ శిక్షణా కేంద్రానికి వచ్చి తొమ్మిది నెలలు పాటు క్రమశిక్షణతో వ్యహరిస్తూ శిక్షణ సమయంలో ఇండోర్ మరియు ఔట్ డోర్ లలో శిక్షకుడు తెలిపే ప్రతి అంశాలపై పట్టు సాధిస్తూ తొమ్మిది నెలలు పూర్తి చేసుకొని ముందుకు సాగాలని అన్నారు.పోలీస్ శాఖలో సమాజంలో ప్రజా సేవ చేయుటకు మంచి అవకాశం ఉంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రజా సేవ చేస్తూ సమాజంలో మంచి గుర్తింపు పొందాలని అన్నారు. ఈ తోమ్మిది నెలల పాటు కోనసాగే ఈ శిక్షణ విజయవంతంగా పూర్తికొని అప్పగించిన విధుల్లో రాణిస్తూ ముందు ముందు ఉన్నత స్థాయిలకు వెళ్తూ పోలీస్ శాఖకు మీ కుటుంబ సభ్యులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమములో డిటిసి ప్రిన్స్‌పాల్ అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, వైస్ ప్రిన్స్‌పాల్ డిఎస్పీ విఠల్ రెడ్డి,యస్.బి డీఎస్పీ రమేష్, సైబర్ క్రైమ్ డిఎస్పీ లక్ష్మి నారాయణ, సిఐలు గోపి,సత్యనారాయణ, కొండల్ రెడ్డి,కరుణాకర్, ఆర్ఐలు హరిబాబు,సూరప్ప నాయుడు, యస్.ఐలు మరియు ఆవుట్ డోర్, ఇన్‌డోర్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## మోడల్ స్కూల్ పిలుస్తోంది..

- ఆరో తరగతిలో చేరితే ఇంటర్ వరకు ఉత్తమ విద్య
- ఈ నెల 22వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ



**నాంపల్లి ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సైతం కార్పొరేట్ స్థాయి విద్యను అందు బాటులోకి తీసుకొచ్చేందుకు కొన్నేళ్ల కిందట మోడల్ స్కూళ్లను ప్రారంభించింది. ఈ పాఠశాలల్లో ఆధునిక సదుపాయాలతో వసతి కల్పించడమే కాక 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు రెండు ఒకేషనల్ కోర్స్,ఇంగ్లిష్ మీడియం విద్య బోధిస్తున్నారు. కేవలం పాఠాలకే పరి మితం కాకుండా విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యం వెలికి తీసేందుకు కృషి చేస్తున్నారు. ఇందులో ప్రవేశా నికి ఇటీవల నోటిఫికేషన్ విడుదలైంది. మండలంలో మోడల్ స్కూళ్లు ఉండగా.. ప్రస్తుతం ఇందులో 709 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.

**ఆరో తరగతిలో ప్రవేశం**

మోడల్ స్కూళ్లలో ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు బోధన సాగుతోంది. ఆరు నుంచి పదో తరగతి వరకు ఒక్కో తరగతికి వంద సీట్లు ఉంటాయి. అయితే, ఆరో తరగతిలో మాత్రమే పరీక్ష ద్వారా విద్యార్థులకు ప్రవే శాలు కల్పిస్తారు. అనంతరం పదో తరగతి వరకు చదువుకోవచ్చు. కాగా, మిగతా తరగతుల్లో ఎవరైనా విద్యార్థులు వెళ్లిపోతే ఆ సీట్లు ప్రవేశపరీక్ష ద్వారా భర్తీ చేస్తారు. ఇక పదో తరగతిలో ఉత్తమ జీపీఏ సాధించిన వారికి ఇంటర్ లో ప్రవేశాలు కల్పిస్తారు. ఇంటర్లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపు, ఒక్కో గ్రూప్లో 40 మందిని తీసుకుంటారు. కాగా, మోడల్ స్కూళ్లలో విద్యార్థినీ, విద్యార్థులకు ప్రవేశాలు కల్పించ నుండగా.. హాస్టల్ వసతి మాత్రం ఇంటర్ చదివే విద్యార్థినులకే మాత్రమే ఉంటుంది. ఆన్లైన్ లోనే దరఖాస్తులు 2024 - 25వ విద్యాసంవత్సరానికి మోడల్ స్కూల్లో ప్రవేశం పొందాలనుకునేవారు http:/ telangana gms.cgg.gov.in .కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణపత్రాలు, ఆధార్ కార్డు వివరాలు నమోదు చేయాలి. రాత పరీక్షలో ప్రతిభ కనబర్చిన వారికి 6వ తరగతిలో ప్రవేశాలు కల్పిస్తారు. మిగతా తరగతుల్లో ఖాళీ సీట్లకు సైతం ప్రవేశపరీక్ష ద్వారానే అవకాశమిస్తారు. ఇక అనంతరం ఎస్సెస్సీలో వచ్చిన మార్కుల ఆధారంగా ఇంటర్మీ డియట్లో ప్రవేశాలు కల్పించనున్నారు. కాగా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీహెచ్సీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులైతే రూ. 125, ఇతరులైతే రూ.200 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

**ఒక్కరోజే గడువు**

మోడల్ స్కూళ్లలో ప్రవేశపరీక్ష కోసం విద్యార్థులు ఈ నెల 22వరకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆరో తరగతిలో ప్రవేశానికి ఏప్రిల్ 7న ఉదయం 10. నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7 నుంచి 10వ తరగతుల్లో ప్రవేశానికి అదేరోజు మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్ష జరగనుం ది. ఈ పరీక్షలో మంచి మార్కులు సాధించిన విద్యా ర్థుల జాబితా ను మే 25న విడుదల చేసి, మే 27 నుం చి 31వ తేదీ వరకు ధ్రువపత్రాలను పరిశీలిస్తారు.

**సద్వినియోగం చేసుకోవాలి**



ఆసక్తి కలిగిన విద్యార్థులు మోడల్ స్కూళ్లలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి. ప్రభు త్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడంపై ప్రత్యేక దృష్టి సారించింది. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 22వరకు అవకాశం ఉంది.

**మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కవిత**

## పట్టభద్రుల ఓటు నమోదుకు గడువు పెంపు

### అర్హులు ఓటు నమోదు చేసుకోవాలి

### జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ వెంకట్రావు

**సూర్యాపేట ప్రతినిధి ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు వచ్చే నెల 14 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు బుధవారం ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వివిధ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఎస్పీ నాగేశ్వరరావుతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్బంగా జిల్లాలో అర్హులైన పట్టభద్రులు ఇంకా మిగిలి ఉన్న వారు మార్చి 14 వరకు ఓటరుగా నమోదు కావాలని సూచించారు.ఇప్పటి వరకు జిల్లాలోని డివిజన్ల వారీగా సూర్యాపేటలో 24039, కోదాడ 11167, హుజూర్ నగర్ 12085 మొత్తం 47291 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. సూర్యాపేటలో 31 కేంద్రాలు, కోదాడ 22, హుజూర్ నగర్ 18 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.జిల్లాలో 18 సంవత్సరాలు నిండి అర్హత ఉన్న వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 24 %ఎ%న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురింపబడునని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఖర్చు చేసే ధరల పట్టికపై ఏమైనా సందేహాలు, సూచనలు ఉంటే పార్టీల ప్రతినిధులు అందించాలని అన్నారు.ప్రతి మూడు నెలలకు ఒక్కసారి స్పెషల్ సమ్మరి నిర్వహిస్తామని తెలిపారు.పోలింగ్ కేంద్రాల మార్పుపై పార్టీల నాయకులతో చర్చించారు.తదుపరి జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలకు సంబంధించి వివిధ అంశాల్లో ఎన్నికల నిర్వహణ సిబ్బందికి ఎన్నికల సంఘం నిబంధనల మేరకు దాదాపు 50కి పైగా శిక్షణలు ఇచ్చామని, నిర్దేశించిన సమయం నాటికి మరికొన్ని శిక్షణలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో వివిధ పార్టీల అధ్యక్షులతో పరిచయ కార్యక్రమం చేపట్టాలని అన్నారు.ఎన్నికల షెడ్యూల్ వెలుబడిన వెంటనే మోడల్ కోడ్ ఆప్ కండక్ట్ అమలులోకి వస్తుందని తెలిపారు.



# లాభాలకు బ్రేక్..!



- 430 పాయింట్లు పతనమైన సెన్సెక్స్
- 141 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- రియాల్టీ మినహా అన్ని సూచీలకు నష్టాలే

దేశీయ స్టాక్ మార్కెట్లలో వరుస ఆరో రోజుల లాభాలకు బ్రేక్ పడింది. బుధవారం బెంచ్ మార్క్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ ఇవాళ ఉదయం 73,267.48 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. సెన్సెక్స్ భారీగా పెరడంతో ఐటీ, ఫైనాన్షియల్, ఫార్మారంగాల భారీగా అమ్మకాలు జరిగాయి. దాంతో ప్రారంభంలో వచ్చిన లాభాలన్నీ ఆవిరయ్యాయి. ఒక దశలో 73,267.80 పాయింట్ల గరిష్ఠానికి చేరుకున్న సెన్సెక్స్.. ఇంట్రాడేలో 72,450.56 పాయింట్ల కనిష్ఠానికి చేరుకున్నది. చివరకు 434.30 పాయింట్ల నష్టంతో 72,623.09 వద్ద ముగిసింది.

నిఫ్టీ సైతం 141.90 పాయింట్ల నష్టంతో 22,055.05 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,227 షేర్లు పురోగమించగా.. 2078 షేర్లు క్షీణించాయి. 69 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో బీపీసీఎల్, కోల్ ఇండియా, హీరో మోటోకార్ప్, పవర్ గ్రిడ్ కార్ప్, ఎన్‌టీపీసీ అత్యధికంగా నష్టపోయాయి. టాటా స్టీల్, ఎస్‌బీఐ, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్ లాభపడ్డాయి. రంగాల వారీగా చూస్తే రియాల్టీ, పీఎస్‌యూ బ్యాంక్ మినహా మిగిలిన అన్ని సూచీలు నష్టాల్లోనే ముగిశాయి. బీఎస్ఈలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కోశాతం చొప్పున పడిపోయాయి.






# సోనీతో విలీనానికి మళ్లీ రెడీ

## అంతలోనే 'జీ'కి భారీ షాక్..

**జీ సంస్థలో 2000 కోట్ల నిధులు దారిమళ్లింపు: సెబీ**

ముంబై: జీ ఎంటర్‌టైన్మెంట్ సంస్థలో సుమారు 2000 కోట్లు దారి మళ్లినట్లు తెలుస్తోంది. సోనీ గ్రూపు సంస్థతో ఇటీవల జీ కంపెనీ కలిసిన విషయం తెలిసిందే. సెక్యూర్టీస్ అండ్ ఎక్స్‌చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా(సెబీ) నిధుల దారిమళ్లింపుపై దర్యాప్తు చేపట్టింది. దానికి సంబంధించిన నివేదికను రిలీజ్ చేసింది. సుమారు 2000 కోట్లు ఆ కంపెనీ డైవర్ట్ చేసినట్లు తెలుస్తోందని సెబీ తెలిపింది. సెబీ అధికారులు అంచనా వేసి దాని కన్నా పది రెట్ల అమౌంట్ దారిమళ్లినట్లు సెబీ అంచనా వేస్తోంది. దారి మళ్లిన నిధులపై స్పష్టం లేదని, ఆ అమౌంట్ పెరిగే అవకాశాలు ఉన్నట్లు సెబీ పేర్కొన్నది. జీ సంస్థ సీనియర్ అధికారులతో పాటు వ్యవస్థాపకులు సుభాశ్ చంద్ర, ఆయన కుమారుడు పునిత్ గోయంక, బోర్డు సభ్యులను సెబీ విచారిస్తున్నట్లు తెలుస్తోంది.

# ఫోన్‌పేకి సూపర్‌స్టార్ మహేశ్‌బాబు వాయిస్



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు వాయిస్ ఇక దుకాణాల్లో వినిపించనున్నది. ప్రముఖ డిజిటల్ చెల్లింపుల సర్వీస్ ప్రొవైడర్ ఫోన్‌పేకు వాయిస్‌ను అందించారు. దాంతో ఫోన్‌పే ద్వారా ట్రాన్సాక్షన్ చేసిన ప్రతీసారి మహేశ్ బాబు వాయిస్ వినిపించనున్నది. యూజర్లను ఆకట్టుకునేందుకు ఈ ప్రయత్నం చేసింది. గతంలో బాలీవుడ్ సీనియర్ నటుడు అమితాబ్ బచ్చన్ సైతం ఇదే తరహాలో వాయిస్‌ను అందించారు. ఆ తర్వాత వాయిస్ ఇచ్చిన నటుడు మహేశ్ బాబే.

ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఫోన్‌పే నుంచి క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసిన సమయంలో మనీ రిసీవ్.. థాంక్యూ బాస్ అంటూ అంటూ మహేశ్ బాబు కంప్యూటర్ జనరేటెడ్ వాయిస్ వినిపడనున్నది. ఇందు కోసం మహేశ్ వాయిస్‌తో కొన్ని శాంపిల్స్ తీసుకొని ఏఐతో వాయిస్‌ని జనరేట్ చేసింది ఫోన్‌పే సంస్థ. ఇదిలా ఉండగా.. కరోనా మహమ్మారి అనంతరం దేశవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులు పెరిగిన విషయం తెలిసిందే. జాతీయ రాజధాని నుంచి మారుమూల పల్లెల వరకు డిజిటల్ చెల్లింపులు భారీగా పెరిగాయి. ఫోన్‌ఫే, గూగుల్‌పే, పేటీఎం చెల్లింపులు అందుబాటులోకి వచ్చాయి.

## ఛాట్‌జీపీటీకి పోటీగా మన 'హనుమాన్'!

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రోజురోజుకి అభివృద్ధి చెందుతున్న వేళ భారత్ కూడా దీనికి పోటీగా.. అలాంటి సేవలని అందించాలనే ఉద్దేశ్యంగా అంబానీకి చెందిన రిలయన్స్, ఇతర ఐఐటీల సమన్వయంతో ఏర్పాటైన 'భారత్ జీపీటీ' వచ్చే నెలలో కొత్త ఏఐ మోడల్ లాంచ్ చేయడానికి సంకల్పించింది.భారత్ జీపీటీ లాంచ్ చేయనున్న ఏఐ మోడల్‌కు 'హనుమాన్' అని నామకరణం చేశారు. ఈ హనుమాన్ ఏఐ మోడల్ మొత్తం 11 భాషల్లో సేవలను అందించనున్నట్లు సమాచారం. ఇందులో విద్య, ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక, పరిపాలన రంగాలకు చెందినవి ఉంటాయి.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 534 | ₹ 64 |
| వరంగల్ | ₹ 536 | ₹ 64 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**
హైదరాబాద్

| | |
|---|---|
| ₹62,550 (24 క్యారెట్లు) | ₹57,340 (22 క్యారెట్లు) |

| చెన్నై | |
|---|---|
| ₹57,840 (22 క్యారెట్లు) | ₹46,130 (18 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹76,500

# భారత్‌లో 250 మంది ఉద్యోగులపై నోకియా వేటు




స్మార్ట్‌ఫోన్ పరిశ్రమలో పాపులర్ బ్రాండ్ నోకియా భారత్‌లో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. పునర్వ్యవస్థీకరణ ప్రణాళికల్లో భాగంగా భారత్‌లో 250 మంది ఉద్యోగులపై వేటు పడనుంది. నోకియా చేపట్టిన మార్పుల కారణంగా వందలాది ఉద్యోగులు కొలువులు కోల్పో వాల్సిన పరిస్థితి నెలకొంది.

నోకియా 5జీ టెక్నాలజీ పట్ల భారత్‌లో డిమాండ్ తగ్గడంతో కంపెనీ పలు సమస్యలు ఎదుర్కొంటోంది. నోకియా టెక్నాలజీ పై గతంలో భారీగా వెచ్చించిన కొన్ని బడా దేశీ కంపెనీలు ప్రస్తుతం దీనిపై మునుపటిలా ఖర్చు చేసేందుకు మొగ్గుచూపకపోవడంతో భారత్ మార్కెట్‌లో నోకియా నెగ్గుకురాగలగడం సంక్లిష్టంగా మారింది.

దీంతో నోకియా తన మనీ, టెక్నాలజీ, లీగల్ స్టఫ్ ఇన్‌ఛార్జ్‌ల వంటి పలు కీలక పొజిషన్స్‌ను వదిలించుకోవాలని చూస్తోంది. ఇక నోకియా తన కార్యకలాపాలను మొబైల్ నెట్‌వర్క్స్, క్లౌడ్, నెట్‌వర్క్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి మూడు విభాగాలుగా విభజించనుంది. ప్రతి విభాగం భారత్‌లో నోకియా వ్యాపారాల్లో వివిధ విభాగాలపై దృష్టి సారిస్తాయి.

# జనవరిలో 47 లక్షల కొత్త ఫోలియోలు


న్యూఢిల్లీ: మ్యూచువల్ ఫండ్స్ పరిశ్రమలో జనవరిలో 46.7 లక్షల కొత్త ఫోలియోలు నమోదయ్యాయి. డిజిటల్ మార్గాల ద్వారా ఫండ్స్‌లో సులభంగా ఇన్వెస్ట్ చేసే వెసులుబాటుకుతోడు, ఆర్థిక సాధనాల పట్ల పెరుగుతున్న అవగాహన ఈ వృద్ధికి తోడ్పుడుతున్నట్టు నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ముఖ్యంగా గడిచిన ఏడాది కాలాన్ని పరిశీలించినా, నెలవారీగా ఫోలియోల పెరుగుదల 22.3 లక్షలుగా ఉన్నట్టు మ్యూచువల్ ఫండ్స్ సంస్థల అసోసియేషన్ (యాంఫి) తాజా డేటా వెల్లడిస్తోంది.

ఈ ఏడాది జనవరి చివరికి మ్యూచువల్ ఫండ్స్ పరిశ్రమ వ్యాప్తంగా ఉన్న మొత్తం ఫోలియోలు 16.96 కోట్లకు పెరిగాయి. క్రితం ఏడాది జనవరి చివరికి ఉన్న 14.28 కోట్ల ఫోలియోలతో పోలిస్తే 19 శాతం పెరుగుదల కనిపిస్తోంది. ఇక 2023 డిసెంబర్ చివరి నుంచి ఈ ఏడాది జనవరి చివరికి ఫోలియోలలో 3 శాతం వృద్ధి నమోదైంది. ఒక మ్యూచువల్ ఫండ్ పథకంలో ఒక ఇన్వెస్టర్ పెట్టుబడికి సంబంధించి ఇచ్చే గుర్తింపును ఫోలియో (పెట్టుబడి ఖాతా)గా చెబుతారు. ఒక ఇన్వెస్టర్‌కు ఒకటికి మించిన పథకాల్లో పెట్టుబడులు కలిగి ఉంటే, అప్పుడు ఒకటికి మించిన ఫోలియోలు ఉంటాయి.

**పెరుగుతున్న అవగాహన**

"డిజిటల్ పరిజ్ఞానం పెరగడం, ఖర్చు చేసే ఆదాయంలో వృద్ధి, ఆర్థిక అక్షరాస్యత అనేవి సంప్రదాయ ఫిక్స్‌డ్ డిపాజిట్లు, పోస్టాఫీస్ సేవింగ్ స్కీమ్‌లు కాకుండా ఇతర సాధనాల వైపు చూసేలా చేస్తున్నాయి. ఇదే మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు ఇతోధికం కావడానికి దోహం చేస్తున్నాయి"అని వైట్‌ఓక్ మ్యూచువల్ ఫండ్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ ప్రతీక్ పంత్ తెలిపారు. మెజారిటీ ఇన్వెస్టర్లు మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులకు డిజిటల్ ఛానళ్లనే ఎంపిక చేసుకుంటున్నట్టు చెప్పారు. ఈ ఏడాది జనవరిలో నమోదైన 46.7 లక్షల ఫోలియోలలో ఈక్విటీలకు సంబంధించి 34.7 లక్షలుగా ఉన్నాయి. దీంతో జనవరి చివరికి ఈక్విటీ పథకాలకు సంబంధించిన ఫోలియోలు 11.68 కోట్లకు చేరాయి. జనవరిలో హైబ్రిడ్ ఫండ్స్‌కు సంబంధించి 3.36 లక్షల ఫోలియోలు కొత్తగా నమోదయ్యాయి. దీంతో హైబ్రిడ్ పథకాలకు సంబంధించి మొత్తం ఫోలియోల సంఖ్య 1.31 కోట్లకు చేరింది. డెట్ పథకాలకు సంబంధించిన ఫోలియోలు వరుసగా ఐదో నెలలోనూ క్షీణతను చూశాయి. జనవరిలో డెట్ పథకాలకు సంబంధించి 74.66 లక్షల ఫోలియోలు తగ్గాయి. గడిచిన కొన్ని సంవత్సరాల్లో మ్యూచువల్ ఫండ్స్‌లో ఫోలియోలు, పెట్టుబడులు గణనీయంగా పెరిగినప్పటికీ.. దేశ జనాభాలో ఈ సాధనాల వ్యాప్తి ఇప్పటికీ 3 శాతం మించలేదని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. మొత్తం 45 మ్యూచువల్ ఫండ్స్ సంస్థల నిర్వహణలోని ఆస్తులు జనవరి చివరికి రూ.53 లక్షల కోట్లకు చేరుకోవడం గమనార్హం.



## జాతీయం అంతర్జాతీయం

# మేడారం జాతర అద్భుతం

**ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :** ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగ, తెలంగాణ కుంభమేళగా పిలిచే మేడారం సమ్మక్క సారక్క జాతర నేటి నుంచి ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'మేడారం జాతర.. గిరిజనుల అతిపెద్ద పండుగల్లో ఒకటి. ఈ జాతర భక్తి, సంప్రదాయం, సమాజ స్ఫూర్తిల గొప్ప కలయిక. మనం సమ్మక్క- సారక్కలకు ప్రణమిల్లుదాం. వారు అభివ్యక్తీకరించిన ఐక్యతా స్ఫూర్తిని, పరాక్రమాన్ని గుర్తు చేసుకుందాం. మన సాంస్కృతిక వారసత్వానికి చిరకాల స్ఫూర్తిగా నిలిచే ఈ సమ్మక్క-సారక్క మేడారం జాతర ప్రారంభోత్సవానికి శుభాకాంక్షలు' అంటూ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది. కాగా, తెలంగాణలో అతి పెద్ద మహా కుంభవేళగా భావించే మేడారం మహాజాతర రెండేళ్లకు ఒకసారి జరుగుతుంది. ఈ ఏడాది బుధవారంఈ మహాజాతర మొదలైంది. జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తులు ఇప్పటికే భారీ సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. ఇంకా పెద్ద ఎత్తున భక్తులు వస్తూనే ఉన్నారు. తెలంగాణతోపాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు భారీగా మేడారం తరలి వస్తున్నారు. సమ్మక్క తనయుడు కన్నెపల్లిలో కొలువైన జంపన్న మంగళవారం రాత్రి 7.09 గంటలకు బయలుదేరి 8 గంటలకు వాగు ఒడ్డున ఉన్న గద్దెపైకి చేరుకున్నాడు. పూజారి పోలెబోయిన సత్యం కన్నెపల్లిలోని ఇంటిలో పూజా సామగ్రిని శుద్ధిచేసిన అనంతరం జంపన్న గద్దెకు అలుకుపూతలు నిర్వహించి ఆయన ప్రతిరూపమైన డాలు, కర్రకు ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. గ్రామ మహిళలు ఊరు పొడవునా నీళ్లారబోస్తూ జంపన్నను సాగనంపారు. కన్నెపల్లిలోని సారలమ్మ గుడిలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. సారలమ్మను కన్నెపల్లి నుంచి మేడారం గద్దెలపైకి తెచ్చే ప్రక్రియ ఇవాళ మొదలైంది. ఆదివాసీ సంప్రదాయం ప్రకారం సాయంత్రం ఆరు గంటలకు పూజలు నిర్వహిస్తారు. ఆదివాసీ పూజారులు, మంత్రి సీతక్క, ములుగు కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్లు, ఏఎస్పీలు కలిసి కన్నెపల్లి నుంచి సారలమ్మను మేడారంలోని గద్దెల వద్దకు తీసుకొస్తారు.

# మాజీ అధ్యక్షుడు జొవెనల్ మర్డర్ మిస్టరీ వీడింది

- హైతీ అధ్యక్షుడు హత్య కేసులో షాకింగ్ విషయాలు
- ప్రెసిడెంట్‌ను హత్య చేయించిన భార్య
- కుట్రలో భాగమైన మాజీ ప్రధాని!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :** రేబియన్ దీవుల్లో మూడో అతిపెద్ద దేశమైన హైతీ అధ్యక్షుడు జొవెనెల్ మొయిజ్ హత్య కేసులో షాకింగ్ విషయాలు బయటపడ్డాయి. 2021 జూలైలో ప్రెసిడెంట్ జొవెనెల్ మొయిజ్ హత్య చేయబడ్డారు. ఆయన హత్యకు ఆయన భార్య మార్టినె మొయిజ్, మాజీ ప్రధాన మంత్రి క్లాడ్ జోసెఫ్ కుట్ర పన్నారని ఆధారాలున్నట్లు హైతీ కోర్టు తెలిపింది. ఈ హత్య కేసు డాక్యుమెంట్లు మీడియాలో లీక్ కావడంతో ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రెసిడెంట్ జొవెనెల్‌ని కొంతమంది కొలంబియాకు చెందిన కిరాయి హంతకులు జూలై 7 2021 రాత్రి ఆయన ఇంట్లోకి ప్రవేశించి హత్య చేశారు. ఈ ఘటనలో ప్రెసిడెంట్ భార్య కూడా గాయపడినట్లు ఆ సమయంలో స్థానిక మీడియా తెలిపింది. జొవెనెల్‌ని హత్య చేసి.. ఆయన స్థానంలో ప్రెసిడెంట్ పదవి చేపట్టడానికి ఆయన భార్య ఈ హత్య చేయించదని న్యాయమూర్తి వాల్తర్ వెస్సర్ కేసు విచారణ సమయంలో చెప్పారు. కేసు విచారణ సమయంలో వేర్వేరు సందర్భాల్లో ఆమె ఇచ్చిన వాంగ్మాలం పరస్పర విరుద్ధంగా ఉండడంతో ఆమెపై అనుమానం కలిగిందని కేసు డాక్యుమెంట్స్‌లో ఉంది. ఆ తరువాత సాగిన విచారణలో ప్రధాన మంత్రి క్లాడ్ జోసెఫ్, మాజీ పోలీస్ డైరెక్టర్ జెనరల్ లియోన్ చార్లెస్ కూడా ప్రెసిడెంట్ హత్య కుట్రలో భాగంగా ఉన్నారని తెలిసింది. ప్రెసిడెంట్ జొవెనెల్ హత్య కేసులో ఇప్పటివరకు దాదాపు 50 మందిని హైతీ పోలీసులు అరెస్టు చేశారు. అమెరికాలోని మియామీలో హైతీ ప్రెసిడెంట్ హత్య కేసు విచారణ ప్రత్యేకంగా సాగుతోంది. ఈ హత్యకు కుట్ర అమెరికాలోని మియామీలో జరిగిందని ఆధారాలుండడంతో అమెరికా ప్రభుత్వం దీనిపై సీరియస్ అయింది. పైగా దక్షిణ అమెరికా దేశమైన కొలంబియా మాజీ సైనికులే ఈ హత్య చేశారు.ప్రెసిడెంట్ జొవెనెల్ హత్య తరువాత 2021 నుంచి హైతీలో ఎన్నికలు జరగలేదు. ఆ దేశంలో ప్రత్యక్షంగా ఎలాంటి ప్రభుత్వం లేదు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ నాయకులు కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం లేదు. హైతీ రాజధానిలో విచ్చలవిడిగా క్రిమినల్ గ్యాంగ్స్ ఉండడమే దీనికి కారణం. ఆ క్రిమినల్ గ్యాంగ్స్ వద్ద అత్యాధునిక ఆయుధాలున్నాయి. ప్రస్తుతం హైతీలో ఈ క్రిమినల్ గ్యాంగ్స్ రాజ్యమేలుతున్నాయి. కేవలం 2023లోనే ఈ గ్యాంగ్స్ 4800 మందిని హత్య చేసినట్లు ఐక్యరాజ్యసమితి నివేదిక తెలిపింది. వీరిని అడ్డుకునేందుకు కెన్యా దేశ పోలీసుల సహాయంతో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలోని మిలిటరీ బలగాలు త్వరలోనే రంగంలో దిగనున్నాయి.

# ఎస్జీటీ పోస్టులకు బీఈడీ అభ్యర్థుల అనుమతిపై ఏపీ హైకోర్టు స్టే

**డిఎస్సీపై విచారణ అనంతరం స్టే విధిస్తూ ఆదేశాలు**


**అమరావతి, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :** సెకండరీ గ్రేడ్ టీచర్స్(ఎస్‌జీటీ) పోస్టుల భర్తీకి బీఈడీ అభ్యర్థుల అనుమతిపై ఏపీ హైకోర్టు స్టే విధించింది. ఆ అభ్యర్థులను అనుమతించబోమని రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్ ఉన్నత న్యాయస్థానానికి తెలిపారు. బీఈడీ అభ్యర్థులను ఎస్‌జీటీ పోస్టులకు అనుమతించడంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. తొలుత మంగళవారం విచారణ చేపట్టిన కోర్టు.. బుధవారానికి వాయిదా వేసింది. బీఈడీ అభ్యర్థులను అనుమతించే రూల్‌పై బుధవారం స్టే విధిస్తూ ఆదేశాలు జారీచేసింది. మంగళవారం జరిగిన విచారణలో ఉన్నత న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎస్‌జీటీ పోస్టుల భర్తీకి బీఈడీ అభ్యర్థులను ప్రభుత్వం అనుమతించడాన్ని ప్రాథమికంగా తప్పుపట్టింది. ఈ నిర్ణయం సుప్రీంకోర్టు తీర్పునకు భిన్నంగా ఉందని స్పష్టం చేసింది. విద్యార్థులతో ప్రయోగాలు చేస్తామంటే ఒప్పుకొనేది లేదని తేల్చిచెప్పింది. ఒకానొక దశలో డీఎస్సీ నోటిఫికేషన్‌పై స్టే ఇచ్చేందుకు ధర్మాసనం సిద్ధపడింది. హాల్ టికెట్లు జారీచేయవద్దని వ్యాఖ్యానించింది. అడ్వొకేట్ జనరల్(ఏజీ) శ్రీరామ్ స్పందిస్తూ మధ్యంతర ఉత్తర్వులివ్వొద్దని అభ్యర్థించారు. హాల్ టికెట్లను ఈనెల 22 నుంచి జారీచేస్తామన్నారు.

ఈ నేపథ్యంలో ప్రభుత్వం తరఫున కోర్టుకు వివరాలు సమర్పించేందుకు విచారణను 21కి వాయిదా వేయాలని కోరారు. ఈ మేరకు ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టి తాజా ఆదేశాలు ఇచ్చింది. ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి విడుదలచేసిన ఏపీ డీఎస్సీ-2024కు సంబంధించి సెకండరీ గ్రేడ్ టీచర్స్ పోస్టుల భర్తీకి బీఈడీ అభ్యర్థుల అనుమతిపై ఏపీ హైకోర్టు 'స్టే' విధించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే చాలా మంది బీఈడీ అభ్యర్థులు ఎస్‌జీటీ పోస్టులకు దరఖాస్తు చేసుకున్నారు. ఫీజు చెల్లింపు గడువు కూడా ఫిబ్రవరి 21తో ముగియనుంది, ఫిబ్రవరి 22 వరకు దరఖాస్తుల సమర్పణకు గడువు ఉంది. కోర్టు నుంచి స్టే ఆర్డర్ వచ్చిన నేపథ్యంలో బీఈడీ అభ్యర్థులకు ఎస్‌జీటీ పోస్టులకు దూరంగా పెట్టనున్నారు. అయితే ఇప్పటికే దరఖాస్తు ఫీజు రూ.750 చెల్లించిన బీఈడీ అభ్యర్థులకు ప్రభుత్వం ఫీజులను తిరిగి వాపసు చేయనుందా లేదా అనేది తెలియాల్సి ఉంది. కోర్టు ఆదేశాలతో ఇప్పటివరకు ఎస్‌జీటీ పోస్టులకు దరఖాస్తు చేసుకోలేకపోయిన బీఈడీ అభ్యర్థులు ఇక దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరంలేకుండా పోయింది. బుధవారం జరిగిన విచారణలో ఎస్‌జీటీ పోస్టులకు బీఈడీ అభ్యర్థులను ప్రభుత్వం అనుమతించడాన్ని హైకోర్టు ప్రాథమికంగా తప్పుపట్టింది. ఈ నిర్ణయం సుప్రీంకోర్టు తీర్పునకు భిన్నంగా ఉందని స్పష్టం చేసింది. విద్యార్థులతో ప్రయోగాలు చేస్తామంటే ఒప్పుకొనేది లేదని తేల్చిచెప్పింది. ఒకానొక దశలో డీఎస్సీ నోటిఫికేషన్‌పై స్టే ఇచ్చేందుకు ధర్మాసనం సిద్ధపడింది. హాల్‌టికెట్లు జారీచేయవద్దని వ్యాఖ్యానించింది.

అడ్వొకేట్ జనరల్(ఏజీ) శ్రీరామ్ స్పందిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వొద్దని అభ్యర్థించారు. హాల్‌టికెట్లను ఫిబ్రవరి 22 నుంచి జారీ చేస్తామన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తరఫున కోర్టుకు వివరాలు సమర్పించేందుకు విచారణను 21కి వాయిదా వేయాలని కోరారు. ఈ మేరకు ధర్మాసనం విచారణను బుధవారానికి వాయిదా వేసింది. ఇక బుధవారం విచారణ ప్రారంభంకాగానే.. స్టే విధిస్తూ కోర్టు నిర్ణయం తీసుకుంది. ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్(టీజీటీ) పోస్టులకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు తమ టెట్ స్కోర్ తాజా సమాచారాన్ని బుధవారం(ఫిబ్రవరి 21న) సాయంత్రంలోగా అప్‌డేట్ చేసుకునేందుకు గడువు ఇచ్చినట్లు గురుకుల పాఠశాలల నియామక బోర్డు ఫిబ్రవరి 20న ఒక ప్రకటనలో తెలిపింది. గడువు ముగిసిన తరువాత ఈ పోస్టులకు 1:2 నిష్పత్తిలో మెరిట్ అభ్యర్థుల జాబితాను విడుదల చేసి వారి సర్టిఫికెట్లను పరిశీలిస్తామని వివరించింది. అనంతరం 4,020 పోస్టులకు ఎంపికైన వారి వివరాలను వెల్లడించనుంది. డీఎస్సీకి దరఖాస్తు చేసేందుకు వెళ్లిన అభ్యర్థులు సర్వర్ సమస్య తలెత్తడంతో ఇంటర్నెట్ కేంద్రాల వద్ద గంటల తరబడి పడిగాపులు కాస్తూ ఇబ్బందులు పడ్డారు. ఒకవైపు పరీక్ష ఫీజు చెల్లింపు గడువు ముగుస్తుండటంతో.. ఎక్కువ మంది ఫిబ్రవరి 20న దరఖాస్తు చేసుకోవడానికి ప్రయత్నించారు. దీంతో సర్వర్ సమస్య తలెత్తి వెబ్‌సైట్ ఓపెన్ కాలేదు. హడావుడిగా ప్రకటన చేయడం, షెడ్యూల్ ఇవ్వడంతోనే ఈ తరహా సమస్యలు వస్తున్నాయని అభ్యర్థులు పలువురు వాపోతున్నారు. దరఖాస్తుకు వారం మాత్రమే గడుగు ఏంటని ప్రశ్నిస్తున్నారు.

# ప్రఖ్యాత న్యాయకోవిదుడు నారీమన్ మృతి

**సంతాపం తెలిపిన ప్రధాని మోడీ తదితరులు**



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :** భారత ప్రఖ్యాత న్యాయనిపుణుడు, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఫాలి ఎస్ నారిమన్ (95) బుధవారం కన్నుమూశారు. ఢిల్లీలో ఆయన వార్ధక్యంతో తుదిశ్వాస విడిచారు. నారిమన్‌కు న్యాయవాదిగా 70 ఏళ్లకు పైగా అనుభవం ఉంది. నారిమన్ 1950లో మొదట బాంబే హైకోర్టు నుంచి న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. 1961లో సీనియర్ అడ్వకేట్‌గా ఎంపికయ్యారు. 70 ఏళ్ల పాటు న్యాయవాద వృత్తిని చేపట్టారు. 1972లో సుప్రీంకోర్టులో న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. దీని తర్వాత ఆయన భారత అదనపు సొలిసిటర్ జనరల్‌గా నియమితులయ్యారు. నారిమన్ తన విశేష కృషికి జనవరి 1991లో పద్మభూషణ్, 2007లో పద్మవిభూషణ్ అవార్డులు కూడా అందుకున్నారు. నారిమన్ సీనియర్ న్యాయవాదితో పాటు, 1991 నుంచి 2010 వరకు బార్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా ఉన్నారు. దీంతో పాటు అతను అంతర్జాతీయ స్థాయిలో కూడా పనిచేశారు. నారిమన్ 1989 నుంచి 2005 వరకు ఇంటర్నేషనల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ వైస్-ఛైర్మెన్‌గా ఉన్నారు. అతను 1995 నుంచి 1997 వరకు జెనీవాలోని ఇంటర్నేషనల్ కమిషన్ ఆఫ్ జ్యూరిస్ట్స్ ఎగ్జిక్యూటివ్ కమిటీకి ఛైర్మన్‌గా కూడా పనిచేశారు. నారీమన్ మృతి పట్ల సుప్రీంకోర్టు న్యాయవాది, కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వీ సంతాపం వ్యక్తం చేశారు. నారిమన్‌ను గుర్తు చేసుకుంటూ, 'మానవ తప్పిదాలకు గుర్రపు వ్యాపారం అనే పదాన్ని ఉపయోగించడం గుర్రాలను అవమానించడమేనని నారిమన్ అన్నారు' అని పేర్కొన్నారు. ఆయన చరిత్రలోని లోతైన రహస్యాలను ఆవిష్కరిస్తూ, మాట్లాడేటప్పుడు, వాటిని తన జ్ఞానంతో సాటిలేని విధంగా అనుసంధానించేవారని గుర్తు చేసుకున్నారు. దీంతోపాటు పలువురు ప్రముఖులు నారిమన్ మృతి పట్ల సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలియజేస్తున్నారు. సీనియర్ న్యాయవాది ఫాలి ఎస్ నారిమన్ (95) మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్ (టీ)' వేదికగా స్పందించారు. అత్యుత్తమ న్యాయవాదులలో నారిమన్ ఒకరని మోదీ పేర్కొన్నారు. సామాన్య పౌరుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. 'అత్యుత్తమ న్యాయవాదులు, మేధావులలో ఒకరు.. ఫాలీ నారిమన్ . సామాన్య పౌరులకు న్యాయం జరిగేలా తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన మృతి నన్ను కలిచివేసింది. ఆయన కుటుంబం, అభిమానులకు సానుభూతి తెలియజేస్తున్నా. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నా అని మోదీ తెలిపారు.

# గృహిణిని తక్కువగా చేయరాదు

- ఆమె ఇంటిపనులను లెక్కగట్టలేం
- సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :** ఇంటిపని, వంటపని చేస్తూ సమయానికి కుటుంబానికి ఏం కావాలో అది అందిస్తూ చక్కగా ఇంటిని నిర్వహించే భార్య సేవలు వెలకట్టలేనివని సుప్రీంకోర్టు పేర్కొంది. ఆమె సేవలను డబ్బు కోణంలో చూడడం తగదని పేర్కొంది. ఓ యాక్సిడెంట్ కేసు విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. 2006లో ఓ మహిళ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయింది. ఆమె ప్రయాణిస్తున్న వాహనానికి బీమా సౌకర్యం లేకపోవడంతో వాహన యజమాని ఆమెకు పరిహారం చెల్లించాల్సి వచ్చింది. కేసును విచారించిన మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ మృతురాలి కుటుంబానికి రెండున్నర లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. అయితే, ఆ మొత్తాన్ని పెంచాలని కోరుతూ బాధిత కుటుంబం ఉత్తరాఖండ్ హైకోర్టును ఆశ్రయించింది. ఆ పిటిషన్‌ను హైకోర్టు 2017లో కొట్టివేసింది. మహిళ గృహిణి కాబట్టి ఆమె ఆదాయం పరిమితమని, కాబట్టి ఆమెకు ఇవ్వాల్సిన పరిహారం ఫిక్స్‌డ్‌గా ఉంటుందని, కనీస ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుని పరిహారం చెల్లించడం సబబేనని తేల్చి చెప్పింది. హైకోర్టును తీర్పును బాధిత కుటుంబం సుప్రీంకోర్టులో సవాలు చేసింది. తాజాగా ఈ కేసును విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం బాధిత కుటుంబానికి అనుకూలంగా తీర్పు చెప్పింది. గృహిణి సేవలను తక్కువగా అంచనా వేయడం సరికాదని, ఒకదాని తర్వాత ఒకటిగా ఇంటి పనులు చక్కబెట్టే ఆమె సేవలను ఆర్థిక కోణంలో చూడటం తగదని, ఇంట్లో సంపాదించే వ్యక్తికి ఆమె ఏమీ తక్కువ కాదని పేర్కొంది.



## ప్రజల ఆరోగ్యంపై రాష్ట్ర సర్కారు ప్రత్యేక దృష్టి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రజల ఆరోగ్యంపై రాష్ట్ర సర్కారం ప్రత్యేక దృష్టి పెట్టిందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.బుధవారం వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో నూతన హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ భూమి పూజ కార్యక్ర మంలో అయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర సర్కారు వైద్యరం గానికి ప్రాధాన్యమిస్తున్నదన్నారు.హెల్త్ సబ్ సెంటర్ ఏర్పా టుతో ప్రతీ పల్లెలో ప్రజల చెంతకే వైద్యం చేరుతోందని దీని వలన ప్రజల ఆరోగ్య పరిస్థితి మెరుగు పడుతుం దన్నారు.నగరాలకు వెళ్లి కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం కోసం లక్షలు ఖర్చుపెట్టే భారం ప్రజలకు తగ్గుతుం దని,పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని అందులో భాగంగానే ఆరోగ్యశ్రీ పరి మితిని రూ 10 లక్షల వరకు పెంచడం జరిగిందన్నారు. అర్బన్ జెడ్పిటిసి మ్యాకల రవి, అర్బన్ సెస్ డైరెక్టర్ రేగులపాటి హరిచరణ్ రావు,ఎంపీటీసీ గాలిపెల్లి సువర్ణ స్వామి గౌడ్,సహకార సంఘం అధ్యక్షుడు రేగులపాటి కృష్ణదేవరావు,మాజీ సర్పంచు రామ్ రెడ్డి లతోపాటు, కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన బంజారా సంఘం ప్రతినిధులు

**బోధన్, ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** సంత్ సేవా లాల్ మహారాజ్ 285 జయంతి ఉత్సవాలను పురస్క రించుకొని బుధవారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని బంజారా సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి వివిధ తండాల నుంచి పాల్గొన్న నాయక్ కారోబార్ తో పాటు బంజారా సంఘం ప్రతినిధిలు పాల్గొన్నారు. సంబరాలు ఈ కార్యక్రమానికి బోధన్ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ సాయి కృష్ణ, సంజు, దూప్ సింగ్, రవిదాస్, సంతోష్, సరిదాస్, రమేష్ వివిధ గ్రామాల నుంచి తాండల నుంచి బంజారా నాయకులు పాల్గొనడం జరిగింది.



# బాధితులను అన్ని రకాలుగా ఆదుకుంటాం

**తాత్కాలికంగా భోజనం వసతి, నివసించేందుకు ఏర్పాట్లు చేశాం**

**మొదటి ప్రాధాన్యతగా బాధితులకు ఇండ్లు నిర్మించి ఇస్తాం**

**మంత్రి పొన్నం ప్రభాకర్ అగ్ని ప్రమాద ఘటన స్థలం పరిశీలన, నిరాశ్రయులకు ఓదార్పు**



కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం తరఫున అన్ని విధాల ఆదుకుంటామని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. కరీంనగర్లోని ఆదర్శనగర్ లో మంగళవారం అగ్ని ప్రమాదంలో దా దాపు 21 పూరి గుడిసెలు దగ్ధమయ్యాయని బుధ వారం ఉదయం ఘటన స్థలాన్ని మంత్రి పరిశీలిం చారు. ఈ సందర్భంగా బాధితులతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన తీరు, నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని రకాలుగా ఆదుకోవాలని అధికా రులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి విలేఖరులతో మాట్లాడుతూ... అగ్ని ప్రమాదంలో నష్టపోయిన వారంతా రోజువారి కూలి పని చేసుకునే నిరుపేదలేనని పేర్కొన్నారు.ప్రమాదంలో బట్టలు, నిత్యవసర వస్తువులు, సర్టిఫికెట్లు దగ్ధం కావ డం దురదృష్టకరమని తెలిపారు. వీరికి తాత్కాలి కంగా భోజన వసతి, నివాసం ఉండేందుకు ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ప్రభుత్వంతో పాటు పార్టీ తరఫున కూడా వారికి సామాగ్రి అందిస్తామని తెలి పారు. కొద్ది రోజుల్లో వారికి శాశ్వతంగా కూడా గృ హ వసతి కల్పిస్తామని రాజీవ్ స్వగృహతో పాటు వేరే చోట వారు నివాసం ఉండేలా చూస్తామని పేర్కొ న్నారు. బాధితులకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా కలెక్టర్ తో పాటు జిల్లా యంత్రాంగాన్ని ఆదే శించినట్లు తెలిపారు. ప్రజా పాలనలో భాగంగా నియోజకవర్గానికి 3500 నుంచి 4000 ఇల్లు ని ర్మించి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని పే ర్కొన్నారు. ఇందులో అగ్ని ప్రమాద బాధితులకు మొదటి ప్రాధాన్యతలో ఇల్లు నిర్మించి ఇస్తామని తెలి పారు. పూరి గుడిసెలతో పాటు ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని జిల్లాలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని పేదలకు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి త్వరలో జిల్లాలో పర్యటించనున్నారని ఈ మేరకు అన్ని సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరి స్తామని తమ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డీవో కే మహేశ్వర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసు, స్థానిక కార్పొరేటర్ మేచినేని అశోక్ రావు, కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

# దళితులపై ఆర్ఎఫ్సీఎల్ ఏజీఎం అధికారి వివక్ష

**డిపిఈ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న అధికారిని బదిలి చేయాలి**

**:ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు దినేష్**



**గోదావరిఖని(జనంసాక్షి):** అర్ ఎఫ్ సి ఎల్ లో దళిత కార్మికుల పట్ల వివక్ష చూపుతున్న సివిల్ ఏజిఎం అధికారి విఠల్ కాంట్రాక్టర్లతో కుమ్మక్కయి నియం తల వ్యవహరిస్తున్నరని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎం టర్ప్రైసెస్ (డీ ఈ పీ) గైడ్ లైన్స్ ప్రకారం డిప్యుటేషన్ 5 సంవత్సరాల కన్న ఎక్కువ ఉండకూడదు అని దానికి విరుద్ధంగ 8 సంవత్సరాల నుండి ఆర్ ఎఫ్ సీ ఎల్ లోనే పనిచేస్తూ ఇక్కడే తిష్టా వేసి కాంట్రాక్టర్లకుతో కుమ్మక్కై తాను ఇష్టానుసారంగా తాను చెప్పిందే వేదం అన్నట్లు ప్రవర్తిస్తు ఇటీవల సివిల్ ఎజిఎం విఠల్ గారికి ఉత్తరప్రదేశ్ బదిలి అయినపట్టుకి 30 నుండి 40 లక్షల రూపాయలు ఖర్చు చేసుకొని ఐక్కడే వుంటున్నరంటే ఆర్ ఎఫ్ సీ ఎల్ నుండి వారికి ఏ విధంగా అర్థికవనరలు వస్తు న్నాయి అర్థమైతుందన్నరు. ఎజిఎం సివిల్ ప్రాజె క్ట్ ఫేస్ - 2 లోని కాంట్రాక్టర్లతో కుమ్మక్కై నాణ్యత లేని పరికరాలను, మేటిర్యల్ ఏర్పాటు చేస్తేనే దాని వల్లనే తరుచుగా ప్లాంట్ షాట్ డౌన్ అవుతుం దన్నారు. కావున ఇలాంటి అధికారి గారిని వెంటనే బదిలి చేయాకుండ స్థానికంగా ఉంచడంలో అం తర్యం ఏమిటి అని అర్ ఎఫ్ సి ఎల్ (సిఇఓ) అలోక్ సింగ్ గారిని ప్రశ్నిస్తున్నం అన్నారు.ఇకపోతే ఇదే ఎజీం సివిల్ ఫ్యాక్టరీలో దళితులు అంటేనే ఓర్వలేని దళిత ద్రోహి అని దళితుల పై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతు న్నారని, కావలుసు కొని ఇట వల కొంతమంది దళితులను వారు చేస్తున్న పనుల నుండి తొలిగించి వారికి నచ్చిన వాళ్ళను పనులకు తీసుకోవడం జరుగుతుందని, లోకల్ వారిని తీసుకోకుండా బైటి వారిని తిసుకరావడం ఎంటి అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.(డిపిఈ) నిబంధనల కు విరుద్ధంగా పనిచేస్తున్న ఎజిం సివిల్ విఠల్ గారి ఆస్తుల పై సమగ్ర విచారణ చేయాలని (ఎం ఓ పీ ఎన్ )మినిస్ట్రీ ఆఫ్ పెట్రోలియం అండ్ నాచరల్ గ్యాస్, అర్ ఎఫ్ సి ఎల్ ఛైర్మెన్ , (ఈ ఐ ఎల్)ఛైర్మెన్ మరియు సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ( సీ వీ సీ)ఫిర్యాదు చేస్తామని మద్దెల దినేష్ హెచ్చరించారు. ఇలాంటి అధికారి వల్ల ఆర్ ఎఫ్ సీ ఎల్ సంస్థ కు తరుచూ షట్ డౌన్ కావడం వల్ల ఉత్పత్తి నష్టం జరగుతుందని కావున ఇట్టి సివిల్ ఏజీం విఠల్ అధికారి పై కఠిన చర్యలు తీసుకోని బదిలి చేయాలని డిమాండ్ చేశారు. దళితులను కించపరుస్తున్నందుకు అయిన పై ఎస్సీ కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని దినేష్ హెచ్చరించారు.



## రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ కమిటీ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేత సిరాజ్ హుస్సేన్

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :** ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత అజ్మతుల్లా హుస్సేని తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ కమిటీ చైర్మన్ గా నియమితులై బుధవారం రోజున ప్రమాణస్వీకారం చేపట్టిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎస్.కె. సిరాజ్ హుస్సేన్ , నాంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఫిరోజ్ ఖాన్ లతో కలిసి అజ్మతుల్లా హుస్సేన్ పదవీ బాధ్యతల ప్రమాణ స్వీకా రోత్సవ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం, సరైన గౌరవం లభిస్తుందని, అజ్మ తుల్లా హుస్సేన్ దశాబ్ద కాలంగా వారు కాంగ్రెస్ పార్టీ కోసం చేస్తున్న సేవలను నిర్వహించిన బాధ్యతలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రాష్ట్ర బోర్డు కమిటీ చైర్మన్ గా వారిని నియమించడం హర్షించదగ్గ విషయమని రాజకీయా లలో రాణించాలనుకునే యువతకు కాంగ్రెస్ పార్టీ సరైన వేదిక అని అన్నారు.

## యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు

**దేశం నిర్మాణంలో యువత భాగస్వామ్యనీ కావాలి:ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



**గోదావరిఖని, ఫిబ్రవరి 21, (జనంసాక్షి):** విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగితే గురువులకు గౌరవంతో పాటు తల్లిదండ్రుల ఆకాంక్ష నెరవేర్చి నట్లే ఎమ్మెల్యే మక్కన్ సింగ్ అన్నారు. బాలుర జూనియర్ కాలేజ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వీడుకోలు పార్టీ కార్యక్ర మానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అధ్యాపకుల కరాచలనం అనంతరం వారితో ముచ్చటించి విద్యార్థులకు బోధిస్తున్న అంశాలపై మాట్లా డడం జరిగిన అనంతరం వీడ్కోలు పార్టీని ఉద్దేశించి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ మిమ్మల్ని ఈ కార్యక్రమంలో మిమ్మల్ని చూస్తూ ఉంటే నా గత జ్ఞాపకాలు విద్యార్థి దశలో జరిగిన అనుభవాలు గుర్తుకొస్తు న్నయన్నరు. ప్రతి ఒక్క విద్యార్థి విద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించిన అనంతరం ఉన్నత మైన లక్ష్యం సాధించే దిశగా అవిశ్రాంత ప్రయత్నం చేస్తూనే ఉండాలని ఎప్పటి కప్పుడు నాలెడ్జ్ ని పెంపొందించుకోవాలని ప్రపంచం తో ప్రతిరోజు పోటీ పడుతూనే ఉండాలని ఆ పోటీ కూడా మరొకరితో కాకుండా నీకు నువ్వే పోటిగా భావించి ప్రయత్న లోపం లేకుండా ఉన్నత స్థానానికి ఎదిగిన రోజున మిమ్మల్ని కని పెంచిన తల్లిదండ్రుల ఆకాంక్ష నెరవేరుతుందని, యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని దేశ నిర్మాణం లో యువత భాగస్వామ్యం కావాలని, చదివిన విద్య సన్మార్గం వైపు ఉపయోగపడాలి తప్పితే దురాలోచనల వైపు దృష్టి మరలించరాదని మీరెప్పుడూ మీ జూనియర్ విద్యార్థులకు మార్గదర్శకంగా నిలవాలని, ఈ సందర్భంగా వీడ్కోలు సభలో రాజ్ ఠాకూర్ విద్యార్థులకు పాఠ్యంషాలు బోధిస్తున్న అధ్యాపకులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని రాజ్ ఠాకూర్ అన్నారు. అధ్యాపకులతో పాటు ప్రిన్సిపాల్ , కార్పొరేటర్లు, ప్రముఖ నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ సరిహద్దుల్లో అన్నదాతల రణనినాదం

చేసిన నేరం ఏమిటి..? మిమ్మల్ని ప్రధానిని చేశాం. మమ్మల్ని అణచివేసేందుకు ఈ విధంగా బలగాలను ఉపయోగిస్తారని అనుకోలేదు. మేము అసలు డిమాండ్ల నుంచి వెనక్కి తగ్గేలా కేంద్రం ప్రతిపాదనలు చేసింది. ఇప్పుడు ఏం జరిగినా దానికి కేంద్రమే బాధ్యత వహించాల్సి ఉంటుంది’ అని పంథేర్ హెచ్చరించారు. ఈ పరిణామాలపై కేంద్ర హోం శాఖ పంజాబ్ ప్రభుత్వానికి లేఖ రాసింది. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేసింది. ఆందోళనకారుల్లో కొందరు శంభు వద్దకు బుల్డోజర్లు, ఎర్త్ మూవర్స్ వంటివి తీసుకువచ్చారని వెల్లడించింది. భారీ మెషినరీని, ట్రాక్టర్లను ఆపరేట్ చేసే వ్యక్తులకు టియర్ గ్యాస్ ,రబ్బర్ బుల్లెట్ల నుంచి నుంచి రక్షణ కల్పించేలా క్యాబిన్లకు ఐరన్ షీట్లను ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.

**పోలీస్ కాల్పుల్లో యువరైతు మృతి**

ఛలో ఢిల్లీ మార్చ్‌లో భాగంగా పంజాబ్- హర్యానా సరిహద్దు శంభు వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. హర్యానా పోలీసులు టియర్ గ్యాస్ షెల్స్‌ను విడవగా ఒక రైతు తలకు గాయాలై మరణించాడు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ఘర్షణకు సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. రైతులు చేపట్టిన చలో ఢిల్లీ మార్చ్‌లో భాగంగా బుధవారం పంజాబ్- హర్యానా సరిహద్దు శంభు వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఖానౌరీ సరిహద్దులో నిరసనకారులను అడ్డుకునే క్రమంలో హర్యానా పోలీసులు టియర్ గ్యాస్ షెల్స్‌ను ప్రయోగించారు. దీంతో ఒక రైతు తలకు గాయాలై మరణించాడు. పలువురు రైతులు తీవ్రంగా గాయపడ్డారు. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఒకవైపు ఘర్షణ వాతావరణం కొనసాగుతుంటే.. మరోవైపు కేంద్రం వారిని చర్చలకు ఆహ్వానించింది. ’రైతుల డిమాండ్లపై మరోసారి చర్చించేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. చర్చలకు రైతు సంఘం నాయకులను ఆహ్వానిస్తున్నాం. శాంతియుత వాతావరణాన్ని కొనసాగించడం చాలా ముఖ్యం’ అంటూ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండా ఎక్స్(ట్విటర్)లో పోస్టు పెట్టారు. ఇప్పటికే రెండు వర్గాల మధ్య నాలుగు దఫాలుగా చర్చలు జరిగినప్పటికీ ఫలితం లేకుండాపోయింది. అయితే ప్రస్తుతం రైతుల వైపు నుంచి ఎలాంటి స్పందనా రాలేదని, వారి డిమాండ్లను పరిష్కరించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని నాయకులు చెబుతున్నారు. అలాగే రైతుల నిరసనల కారణంగా దేశ రాజధాని సరిహద్దు ప్రాంతాల్లో శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా పోలీసులు అప్రమత్తంగా ఉన్నారు. పొ÷-లకెయిన్లు, జేసీబీ ఆపరేటర్లకు వార్నింగ్ ఇచ్చారు. భారీ మెషినరీతో ఆందోళనకారులకు సహకరించవొద్దని, భద్రతా సిబ్బందికి హాని కలిగిస్తే నాన్ బెయిలబుల్ కేసులు పెడతామని హెచ్చరికలు జారీ చేశారు. రైతులుకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మద్దతుగా నిలిచారు. ’రైతుల డిమాండ్లకు పరిష్కారం లభించాలి. కొన్ని అవసరమైన పంటలకు కనీస మద్దతు ధర విషయంలో చట్టబద్ధత ఉండాలి అని అన్నారు.

## మేము ఆడుకునే పార్కు స్థలం కబ్జాకు గురైంది

చిన్నారులు ఈ లేఖ రాశారు. చిన్నారుల లేఖను ప్రజాప్రయోజన వ్యాజ్యంగా హైకోర్టు స్వీకరించింది. ఆదిలాబాద్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో పార్క్ స్థలం ఉంది. స్థానికంగా ఉన్న చిన్నారులు ఆడుకునేందుకు ఈ పార్క్‌కు వస్తుంటారు. అయితే పార్క్‌లో ఉన్న కొంత స్థలాన్ని కబ్జా చేసేందుకు పలువురు ప్రయత్నం చేస్తున్నారని చిన్నారులు లేఖలో పేర్కొన్నారు. కబ్జాపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో పూర్తి వివరాలు తెలపాలని తెలంగాణ చీఫ్ సెక్రటరీ, కలెక్టర్‌కు పురపాలక సంఘానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ మార్చి 7కు హైకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది.

# కరీంనగర్‌ను కరప్షన్‌కు కేరాఫ్‌గా మార్చారు

**కెసిఆర్, కేటీఆర్‌లకు చిత్తశుద్ధి ఉంటే గంగుల నుండి జంగిలి వరకు అందరిని బీఆర్ఎస్ నుంచి తొలగించాలి**

**కళంకిత కార్పొరేటర్‌లను బీఆర్ఎస్ నుండి ఎందుకు సస్పెండ్ చేయట్లేదు ?**

**మోసపూరిత వ్యాఖ్యలతో సర్పంచులను మభ్యపెడుతున్న ఎంపీ బండి సంజయ్**

**జమ్మికుంటలో దాడి చేసిన కౌన్సిలర్ నెలరోజుల క్రితమే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరాడు**

**విషయం తెలుసుకున్న వెంటనే మంత్రి ఆదేశాలతో తక్షణమే షోకాజ్ జారీ చేశాం:**

**జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి**



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 21 (జనంసాక్షి)** :కళకళలాడే కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ పుణ్యమాని, అవినీతి, అక్రమాలకు నిలయంగా, కరప్షన్ కలెక్షన్ కు కేరాఫ్ గా మారిందని జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఎద్దేవా చేశా రు. మంగళవారం నగరంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పద్మాకర్ రెడ్డి సం చలన వ్యాఖ్యలు చేశారు. 2014 నుంచి నిన్నటి వర కు జరిగిన భూమాఫియా ఇసుక మాఫియా, గ్రానైట్ మాఫియా, గుట్కా మాఫియా, మట్కా మాఫియా, జట్కా మాఫియా, నడిపింది, బిఆర్ఎస్ నేత లేనని వీరందరూ నేరుగా ఇంటి నుండి జైలు బాట పట్టా రని జైలుకు వెళ్లి వస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు చిత్తశుద్ధి ఉంటే మాజీ మంత్రి గంగుల కమలాకర్ మొదలు కొని జంగిలి సాగర్ వరకు అందర్నీ తక్షణమే బిఆ ర్ఎస్ ప్రాథమిక సభ్యత్వం నుండి తొలగించాలని డి మాండ్ చేశారు. ఈ పాపాలలో మంత్రి గంగుల ప్రమేయమే లేకుంటే గంగుల అనుచరులందరూ జైలుకు ఎందుకు వెళుతున్నారని నిందితులుగా ఎం దుకు మారుతున్నారని ప్రశ్నించారు. ఆనాడు బిఆ ర్ఎస్ పార్టీ అధిష్టానం ఈ పాపాలకు అడ్డుకట్ట వేసి ఉంటే నేడు ఈ పరిణామాలు పునరావృతం అయ్యు వా? అని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంది కాబట్టే నిన్న జమ్మికుంట లో జరిగిన దాడి ఘటనలో విషయం తెలుసుకున్న వెంటనే రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు దాడి చేసిన కాంగ్రెస్ పార్టీలో ఇటీవల చేరిన కౌన్సిలర్ కు తక్షణమే శోక నోటీసు జారీ చేశామని సదరు కౌన్సిలర్ సరైన వివరణ ఇవ్వకుంటే పై చర్యలకు ఉపక్రమిస్తామని స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఏళ్లు అధికారంలో ఉన్నప్పటికి ఇలాంటి ఘటనల్లో ఏ నాయకుడు కరీంనగర్ నుంచి జైలుకు వెళ్లలేదని గుర్తు చేశారు. ఇటీవలే జమ్మికుంటకు చెందిన ఓ నాయకుడితో కలిసి దాడి చేసిన కౌన్సిలర్ కాంగ్రెస్లో చేరి నెల రోజులే అయిందని అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఇలాంటి దాడుల సంస్కృతిని చూస్తూ ఊరుకోదని కాంగ్రెస్లో ఇలాంటి సాంప్రదాయానికి తావు లేదని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు చేసిన పెద్ద పెద్ద దందాలను వదిలిపెట్టి జమ్మికుంటలో కౌన్సిలర్ దాడి అంశాన్ని భూతద్దంలో పెట్టి చూడటం బిఆర్ఎస్ పార్టీ నాయ కులకు సిగ్గుచేటన్నారు. మంత్రి గంగుల కమలాకర్ ను సైతం అరెస్టు చేయాలని నకిలీ డాక్యుమెంట్ పత్రాలతో ముస్లింలకు సంబంధించిన పవిత్రమైన వక్ఫ్ బోర్డు ల్యాండ్ ను కబ్జా చేసిన నీచ చరిత్ర అని గంగుల కమలాకర్ పై వక్ఫ్ బోర్డు అంశంలో సమగ్ర విచారణ జరిపి చట్ట ప్రకారం చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. తాము చేసినవన్నీ సక్రమం, ఇతరులు చేస్తే అక్రమం అని అనడం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మానుకోవాలని హితవు పలికారు. తోట రాములు, చీటి రామారావు, జంగిలి సాగర్, సూదగోని కృష్ణ గౌడ్, తోట శ్రీపతి రావు, కొమ్ము భూమయ్య, కోల ప్రశాంత్, నిన్నటి నందేల్లి మహిపాల్ వరకు ఇలా కొందరు ... రాబోయే రోజుల్లో మరెందరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారని అన్నారు. బండి సంజయ్ మాయ మాటలతో సర్పంచ్లను మోసం చేస్తున్నారని మాటలు విని సర్పంచులు మోసపోకూడదని తెలిపారు. బిజెపి, బీఆర్ఎస్ ఒకటేనని మరోసారి తేటతెల్లమవుతుందని బిజెపి బిఆర్ఎస్ మోసాల చరిత్రతో స్థానిక సంస్థలు నిర్వీర్యం అయ్యాయని ఆరోపించారు. బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు కర్ర కాల్చి వాత పెడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్, చొప్పదండి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రాజేశం, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి రాముడి రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ ఎండి ఆమీర్ తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి ఎంపీ సీటు శంకర్ కు ఇవ్వాలి

**కలిసికట్టుగా గెలుపించుకుంటాం:కాంగ్రెస్ నాయకులు**

**గోదావరిఖని(జనంసాక్షి):** త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలలో పెద్దపల్లి ఎంపీ గా కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షులు కొప్పుల శంకర్ కు అవకాశం కల్పించాలని ఆ పార్టీ నాయకులు కాల్వ లింగస్వామి, బొంతల రాజేష్, మహంకాళి స్వామి, తిప్పారపు శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఇప్పటి వరకు జరిగిన ఎన్నికలలో స్థానికేతరులకు టికెట్ ఇస్తున్న అధిష్టానం ఈసారి మాత్రం స్థానికులకు ఇవ్వాలని కోరారు.శంకర్ 30ఏళ్ళ నుంచి పార్టీ లో వివిధ పదవులు చేపట్టారని, ఇప్పటి వరకు పార్టీకి సేవలు అందిస్తూ ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశారని గుర్తు చేశారు. విద్యావంతుడైన శంకర్ కు ఎంపీ టికెట్ ఇవ్వాలని ఈ విషయంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ చొరవ తీసుకొని టికెట్ ఇప్పించే ప్రయత్నం చేయాలని కోరారు. ఈ విషయంలో రామగుండం కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని, ఐక్యంగా ఉన్నట్లు చెప్పారు విలేకరుల పార్టీ ,దాని అనుబంధ సంఘాల నాయకులు బొమ్మక రాజేష్,ముస్తఫా,సింహాచలం,నాయిని ఓదెలు, దాసరి విజయ్ ,గడ్డం శ్రీనివాస్, రవి పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతర ప్రయాణికులకు సరిపడా బస్సులు కేటాయించాలి

**ఆర్టీసీ సిబ్బందితో మాట్లాడిన ఎమ్మెల్యే మక్కన్ సింగ్**

**గోదావరిఖని, ఫిబ్రవరి 21, (జనం సాక్షి):** గోదావరిఖనిలోని దారి మైసమ్మ తల్లిని దర్శించుకున్న అనంతరం రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ సమ్మక్క సారలమ్మ జాతరలకు వెళ్లే ప్రయాణికులను భక్తులను దృష్టిలో ఉంచుకొని ×మేడారం సమ్మక్క సారలమ్మ జాతర క్షేత్రానికి× గాని గోలివాడ సమ్మక్క సారలమ్మ జాతరకెళ్లే బస్సులు గాని దృష్టిలో ఉంచుకొని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సరిపడా బస్సులు నడిపించాలని అదేవిధంగా జాతర సమయం కాబట్టి రోడ్లపై రద్దీ ఎక్కువగా ఉంటుంది కాబట్టి సురక్షితంగా ప్రయాణికులను వారు వెళ్లవలసిన గమ్య స్థానాలకు చేరవేయవలయునని టి.ఎస్. ఆర్. టి.సి గోదావరిఖని డిపో సిబ్బందితో సంబంధిత అధికారులతో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్× ఎప్పటికప్పుడు జాతర ఏర్పాట్ల కు సంబంధించిన కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే వెంట కార్పోరేటర్లు ఆయా విభాగాల అధ్యక్షులు ఆర్టీసీ సిబ్బంది ప్రధాన నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధియే దేశాభివృద్ధి:ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

**వాజిద్నగర్ గ్రామంలో అభివృద్ధి శూన్యమని వ్యాఖ్య**

**బిచ్కుంద ఫిబ్రవరి (జనంసాక్షి):** బీఆర్ఎస్ పార్టీ వల్ల వాజిద్నగర్ గ్రామంలో జరిగిన అభివృద్ధి శూన్యం అని, గ్రామాభివృద్ధియే దేశాభివృద్ధి అని జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు అన్నారు. బుధవారం నాడు బిచ్కుంద మండలం వాజీ ద్నగర్ గ్రామంలో విజయోత్సవ,సన్మాన సభ కార్యక్ర మంలో జుక్కల్ శాసనసభ్యుడు తోట లక్ష్మి కాంతా రావు పాల్గొన్నా రు. ఆయనకు కాంగ్రెస్ పార్టీ నాయ కులు, మైనార్టీ నాయకులు, ప్రజలు పూలమాలలు మరియు శాలు వాలతో ఘనం గా సన్మానించారు. సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపీ బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒక్కటేనని, ఒక పార్టీ మతం పేరుతో ఇంకొక పార్టీ తెలంగాణ సెంటిమెంట్ తో రాజకీయ స్వలాభం కోసం ప్రజలను మభ్య పెడుతూ మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని తేల్చి చెప్పారు. ఇటువంటి కాంగ్రెస్ పార్టీతోనే దేశం తెలంగాణ అభివృద్ధి చెందుతాయని తెలిపారు. బీజేపీ బీఆర్ఎస్ పార్టీలు గల్లీలో కుస్తీ ఢిల్లీలో దోస్తీ చేస్తాయని తెలియజేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఈ రెండు మోసకారి పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మన ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. వాజీద్నగర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు. గ్రామంలో బెల్లం సాయిలు, గంధం సాయిలు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## డబ్ల్యూపీఎల్ ప్రారంభ వేడుకల్లో సందడి చేయనున్న
# బాలీవుడ్ హీరోలు!



మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) 2వ ఎడిషన్ కౌంట్ డౌన్ ప్రారంభమైంది. డబ్ల్యూపీఎల్ రెండో సీజన్ ఫిబ్రవరి 23న బెంగళూరులో ఆరంభం కానుంది. టోర్నీ మొదటి మ్యాచ్ బెంగళూరు లోని ఎం చిన్నస్వామి స్టేడియంలో డిఫెండింగ్ ఛాంపియన్స్ ముంబై ఇండియన్స్, రన్నరప్ ఢిల్లీ క్యాపిటల్స్ జట్ల మధ్య జరగనుంది. ఈ మ్యాచ్‌కు ముందు బీసీసీఐ ప్రారంభ వేడుకను నిర్వహించనుంది. ఈ వేడుకకు బాలీవుడ్ హీరోలు ముఖ్య అతిథులుగా వస్తున్నారు. బాలీవుడ్ యువ హీరోలు సిద్ధార్థ్ మల్హోత్రా, కార్తీక్ ఆర్యన్‌లు డబ్ల్యూపీఎల్ 2024 ప్రారంభ వేడుకలో పాల్గొననున్నారు. ఈ విషయాన్ని ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పేర్కొంది. ఈ ప్రారంభ వేడుక బెంగళూరులోని ఎం చిన్నస్వామి స్టేడియంలో శుక్రవారం సాయంత్రం 6:30 గంటలకు ఆరంభం అవుతుంది. వీరితో పాటు మరికొందరు స్టార్స్ కూడా వచ్చే అవకాశం ఉంది. జియో సినిమా, స్పోర్ట్స్ 18లో ప్రారంభ వేడుక సహా మ్యాచ్ ప్రసారం అవుతుంది. కియారా అద్వానీ, కృతి సనన్.. డబ్ల్యూపీఎల్ గతేడాది ప్రారంభ వేడుకలో మెరిసిన విషయం తెలిసిందే.డబ్ల్యూపీఎల్ 2024 ఫిబ్రవరి 23 నుంచి మార్చి 17 వరకు జరగనుంది. గతేడాది మాదిరిగానే మొత్తం ఐదు టీమ్స్ 22 మ్యాచ్‌లు ఆడనున్నాయి.రెండో సీజన్‌లో రెండు నగరాలు ఆతిథ్యం ఇస్తున్నాయి. బెంగళూరు లెగ్ మార్చి 4 వరకు కొనసాగుతుంది. తర్వాత ఢిల్లీకి టోర్నీ తరలిపోతుంది. ఈ సీజన్‌లో మ్యాచ్‌లు 24 రోజులు జరగనుండగా.. డబుల్ హెడర్‌లు మాత్రం లేవు. టోర్నీలో అన్ని మ్యాచ్‌లు రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతాయి. మార్చి 15న ఎలిమినేటర్ మ్యాచ్, 17న ఫైనల్ మ్యాచ్ ఢిల్లీలో జరగనున్నాయి. లీగ్ రౌండ్‌లో 20 మ్యాచ్‌లు జరగనుండగా.. అగ్రస్థానంలో నిలిచిన జట్టు నేరుగా ఫైనల్స్‌లోకి ప్రవేశిస్తుంది. రెండు, మూడు స్థానాల్లో నిలిచిన జట్లు ఎలిమినేటర్ మ్యాచ్ ఆడతాయి.గతేడాది హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని ముంబై చాంపియిన్‌గా నిలిచింది. ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, యూపీ వారియర్స్, గుజరాత్ జెయింట్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్లు టైటిల్ కోసం పోటీ పడనున్నాయి.

## నాలుగో టెస్టుకూ కేఎల్ రాహుల్ దూరం

టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఇంగ్లండ్‌తో జరిగే నాలుగో టెస్టుకూ దూరమయ్యాడు. గాయం కారణంగా ఫిబ్రవరి 23 నుంచి ఆరంభం అయ్యే రాంచీ టెస్టుకు దూరమయ్యాడు. పూర్తి ఫిట్‌గా లేకపోవడంతో రాహుల్ తప్పుకున్నాడని బీసీసీఐ అధికారికంగా ప్రకటించింది. ఫిట్‌నెస్ సాధిస్తే చివరి టెస్టుకు అందుబాటులోకి వస్తాడని స్పష్టం చేసింది. తొడ కండరాల గాయం కారణంగా రాహుల్ గత రెండు టెస్టులు (విశాఖ, రాజ్‌కోట్) ఆడని విషయం తెలిసిందే. మరోవైపు పని భారం కారణంగా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు నాలుగో మ్యాచ్ నుంచి విశ్రాంతినిస్తున్నట్లు బీసీసీఐ ప్రకటించింది. బుమ్రా స్థానంలో రాజ్‌కోట్ టెస్టు ఆడని ముకేశ్ కుమార్ నాలుగో టెస్టుకు అందుబాటులోకి వచ్చాడు. బుమ్రాకు విశ్రాంతి ముందే ఊహించిందే.

## నాలుగో టెస్ట్ కు ఖలిస్థానీ ఉగ్రవాది బెదిరింపులు!

భారత్, ఇంగ్లండ్ మధ్య రాంచీలో ఫిబ్రవరి 23 నుంచి నాలుగో టెస్టు మ్యాచ్ ఆరంభం కానుంది. ఈ టెస్ట్ కోసం ఇరు జట్లు ఇప్పటికే రాంచీ చేరుకొని ప్రాక్టీస్ మొదలెట్టాయి. అయితే ఈ టెస్ట్ మ్యాచ్‌కు ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ నుంచి బెదిరింపులు వచ్చాయి. నాలుగో టెస్టు మ్యాచ్‌ను అడ్డుకోవాలని ఆయన సీపీఐ దళాన్ని కోరారు. ఈ మేరకు పన్నూ తన సోషల్ మీడియాలో ఓ వీడియోలో అప్‌లోడ్ చేశాడు. ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ బెదిరింపుల నేపథ్యంలో ఝార?ండ్ పోలీసులు అప్రమత్తమయ్యారు. మ్యాచ్ జరగనున్న జేఎస్సీఏ ఇంటర్నేషనల్ స్టేడియం కాంప్లెక్స్‌లో మరింత భద్రతను కల్పించారు. నిషేధిత సీపీఐ మావోయిస్టులు మ్యాచ్‌కు అడ్డంకులు సృష్టించాలని చెప్పిన పన్నూపై దుర్వా పోలీస్ స్టేషన్‌లో ఐటీ యాక్ట్ కింద కేసు నమోదైంది. ఇప్పటికే దర్యాప్తు మొదలుపెట్టినట్లు డీఎస్పీ పీకే మిశ్రా తెలిపారు. ఇటీవల కాలంలో పన్నూ పలుమార్లు భారత్‌ను బెదిరించాడు. గతంలో ప్రపంచకప్ ఫైనల్, ఎయిర్ ఇండియా విమానాలను, అమెరికా-కెనడా దేశాల్లోని భారతీయులను లక్ష్యంగా చేసుకొంటామని బెదిరింపులకు పాల్పడ్డాడు. సిఖ్ ఫర్ జస్టిస్ (ఎస్ఎఫ్‌జే) వేర్పాటువాద సంస్థ వ్యవస్థాపకుల్లో గురుపత్వంత్ సింగ్ పన్ను కూడా ఒకడు.

# ఐసీసీ ఆల్‌రౌండర్‌లో ర్యాంకింగ్స్‌లో జడేజా 1

## టాప్ 5లో ముగ్గురు భారతీయ ఆటగాళ్లు



భారత్, ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో తొలి మూడు మ్యాచ్‌ల్లో టీమిండియా తరపున అద్భుత ప్రదర్శన చేసిన ఆటగాళ్లు ఈరోజు విడుదల చేసిన ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో తమ కష్టానికి తగిన ప్రతిఫలం దక్కించుకున్నారు.ఇటీవల విడుదల చేసిన కొత్త టెస్ట్ ఆల్‌రౌండర్ల జాబితాలో, భారత ఆల్ రౌండర్లు తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ముఖ్యంగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తున్న రవీంద్ర జడేజా ఐసీసీ ఆల్ రౌండర్ల టెస్ట్ ర్యాంకింగ్స్‌లో మొదటి స్థానంలో కొనసాగుతున్నాడు.జడేజాతో పాటు, ఆర్ అశ్విన్, అక్షర్ పటేల్ కూడా జాబితాలో భాగంగా ఉన్నారు. ముగ్గురు భారతీయ ఆటగాళ్లు టాప్ 5లో ఉన్నారు. అశ్విన్ 330 రేటింగ్ పాయింట్లతో రెండో స్థానంలో ఉండగా, అక్షర్ పటేల్ 281 ??రేటింగ్ పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్నాడు.అంతకుముందు అక్షర్ పటేల్ ఐదో స్థానంలో ఉన్నారు. కానీ, బెన్ స్టోక్స్ పేలవ ప్రదర్శనతో లాభపడిన అక్షర్.. స్టోక్స్ ను వెనక్కి నెట్టి పైకి వెళ్లాడు. తద్వారా ఆల్ రౌండర్ల జాబితాలో భారత్ పూర్తి ఆధిపత్యం కనిపిస్తోంది. దీన్ని బట్టి టీమిండియా విజయంలో ఆల్ రౌండర్ల సహకారం ఎంత ఉందో అర్థమవుతోంది.ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడో టెస్టులో రవీంద్ర జడేజా సెంచరీ చేయడంతో పాటు ఈ మ్యాచ్‌లో మొత్తం 7 వికెట్లు పడగొట్టాడు. రాజ్‌కోట్ టెస్టులో అద్భుత ప్రదర్శన చేసిన రవీంద్ర జడేజా ఆల్‌రౌండర్ ర్యాంకింగ్స్‌లో 469 రేటింగ్ పాయింట్లు సాధించాడు. అతని టెస్టు కెరీర్‌లో ఇదే అత్యుత్తమ రేటింగ్ పాయింట్లు.ఈ ముగ్గురు మినహా, టెస్ట్ ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్‌లో భారత్‌కు చెందిన మరే ఇతర ఆటగాడు టాప్ 10 లేదా టాప్ 35లో లేరు. పేసర్ మహమ్మద్ షమీ 36వ స్థానంలో, బౌలింగ్ ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ 37వ స్థానంలో ఉన్నారు.దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు సిరీస్‌లో మొత్తం 6 వికెట్లు పడగొట్టడంతో పాటు తొలి టెస్టులో డబుల్ సెంచరీ కూడా చేశాడు. ఐపీఎల్ 2024 వేలంలో చెన్నై అతని కోసం రూ.1.8 కోట్లకు బిడ్ చేసింది. రవీంద్ర కోసం, చెన్నై, ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ మధ్య తీవ్ర పోటీ ఉంది. ఇక్కడ ధోని చెన్నై విజయం సాధించింది. వన్డే ప్రపంచకప్‌లో రవీంద్ర చాలా వార్తల్లో నిలిచాడు. ప్రపంచకప్‌లో 10 ఇన్నింగ్స్‌ల్లో 578 పరుగులు చేశాడు.

**సొంత గడ్డపై ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భాగంగా రెండు ద్విశతకాలు నమోదు చేసిన టీమిండియా యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్.. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో కెరీర్ బెస్ట్ ర్యాంకుకు చేరుకున్నాడు. హైదరాబాద్ టెస్టులో కీలకమైన 80 పరుగులు చేసి సెంచరీ మిస్ చేసుకున్న జైస్వాల్.. వైజాగ్, రాజ్‌కోట్‌లలో మాత్రం వరుసగా రెండు డబుల్ సెంచరీలు చేశాడు. యశస్వీ బ్యాటింగ్ ఫర్ఫామెన్స్‌తో ఐసీసీ టెస్టు బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో 14వ స్థానాలు పైకి ఎగబాకిన అతడు.. 15వ ర్యాంకుకు చేరుకున్నాడు. రాజ్‌కోట్ టెస్టుకు ముందు 29వ ర్యాంకులో ఉన్న జైస్వాల్.. ఇప్పుడు 15వ స్థానానికి ఎగబాకాడు. జైస్వాల్ 699 పాయింట్లతో ఈ ర్యాంకుకు చేరాడు. కాగా ఐసీసీ టెస్టు బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో భారత్ నుంచి విరాట్ కోహ్లీ ఒక్కడే టాప్ -10లో ఉన్నాడు. కోహ్లీ.. 752 పాయింట్లతో 7వ స్థానంలో నిలిచాడు. భారత సారథి రోహిత్ శర్మ 12వ ర్యాంకులో ఉన్నాడు. రాజ్‌కోట్‌లో సెంచరీ చేసిన రవీంద్ర జడేజా.. 34వ ర్యాంకులో ఉన్నాడు. ఇక ఈ జాబితాలో న్యూజిలాండ్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ మొదటి స్థానంలో ఉన్నాడు. ఇక టెస్టు బౌలర్ల విషయాన్నికి వస్తే.. టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రిత్ బుమ్రా.. అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. రాజ్‌కోట్ టెస్టులో 500వ వికెట్లు పూర్తి చేసుకున్న రవిచంద్రన్ అశ్విన్.. రెండో స్థానానికి చేరాడు. రవీంద్ర జడేజా 6వ ర్యాంకులో ఉన్నాడు. టాప్ -10లో ముగ్గురు భారత బౌలర్లే ఉండటం గమనార్హం.**


## 35 బంతుల్లో 68 పరుగులు..
### విధ్వంసం సృష్టించిన రచిన్ రవీంద్ర



ఎంఎస్ ధోని ఆల్ రౌండర్ బ్యాట్‌తో ఆకట్టుకున్నాడు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టీ20 మ్యాచ్‌లో ధోనీ నేతృత్వంలోని చెన్నై సూపర్ కింగ్స్ ఆల్ రౌండర్ రచిన్ రవీంద్ర విధ్వంసం సృష్టించాడు. 35 బంతుల్లో 68 పరుగులు చేశాడు. ఇందులో 2 ఫోర్లు, 6 సిక్సర్లు బాదాడు. వెల్లింగ్టన్ వేదికగా న్యూజిలాండ్, ఆస్ట్రేలియా మధ్య తొలి టీ20 మ్యాచ్ జరిగింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన కివీస్ జట్టు డెవాన్ కాన్వే, రచిన్ రవీంద్ర అర్ధ సెంచరీల ఆధారంగా మూడు వికెట్లకు 215 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో రవీంద్ర బ్యాట్‌తో విధ్వంసం సృష్టించాడు. నెమ్మదిగా ఆరంభించిన రవీంద్ర 19 బంతుల్లో 54 పరుగులు చేశాడు. రచిన్ రవీంద్ర తొలి 16 బంతుల్లో 14 పరుగులు మాత్రమే చేశాడు. తొలి 16 బంతుల్లో ఒక్క బౌండరీ కూడా కొట్టలేకపోయిన అతను.. ఆ తర్వాత 19 బంతుల్లో ఆస్ట్రేలియా బౌలర్లపై విధ్వంసం చేశాడు. 19 బంతుల్లో 54 పరుగులు చేశాడు. అయితే, అతని తుఫాన్ ఇన్నింగ్స్‌ను టిమ్ డేవిడ్ ఇన్నింగ్స్ దాటిపోయింది. ఆస్ట్రేలియా 216 పరుగుల లక్ష్యాన్ని చివరి బంతికి సాధించింది. టిమ్ డేవిడ్ 10 బంతుల్లో 31 పరుగులు చేసి ఆస్ట్రేలియా 6 వికెట్ల తేడాతో విజయం సాధించాడు. రచిన్ రవీంద్ర గురించి మాట్లాడితే, అతను అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. బ్యాట్‌తో పాటు బంతితోనూ అద్భుతాలు సృష్టిస్తున్నాడు.

# సినిమా

## అనుమతిలేకుండా ఎస్పీ గాత్రం వినియోగం
### కీడాకోలా టీమ్‌కు ఎస్పీ చరణ్ నోటీసులు



టాలీవుడ్ లెజెండరీ సింగర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం కొడుకు ఎస్పీ చరణ్ తరుణ్ భాస్కర్ సినిమా కీడా కోలా టీమ్‌కు లీగల్ నోటీసులు పంపిన విషయం తెలిసిందే. తన తండ్రి ఎస్పీ బాలసుబ్రమణ్యం వాయిస్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో రీ క్రియేట్ చేసి కీడా కోలా సినిమాలో వాడుకున్నందుకు 'కీడా కోలా' చిత్ర నిర్మాతతో పాటు సంగీత దర్శకుడు వివేక్ సాగర్‌లకు ఎస్పీ చరణ్ నోటీసులు పంపారు. అయితే తాజాగా నష్టపరిహారం విషయమై అల్టిమేటమ్ ఇచ్చినట్లు తెలుస్తుంది. ఈ వివాదంపై ఎస్పీ చరణ్ తరఫు లాయర్ స్పందిస్తూ.. అనుమతి లేకుండా లెజెండరీ సింగర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం వాయిస్‌ను వాడుకున్నందుకు గాను కీడా కోలా టీమ్ క్షమాపణ చెప్పడంతో పాటు రూ.కోటి నష్టపరిహారం, రాయల్టీలో షేర్ కూడా ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు సమాచారం. దీంతో ఈ వివాదం రోజురోజుకు ముదురుతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై దర్శకుడు తరుణ్ భాస్కర్ స్పందించాల్సి ఉంది. పెళ్లి చూపులు ఫేమ్ తరుణ్ భాస్కర్ స్వీయ దర్శకత్వంతో వచ్చిన చిత్రం 'కీడా కోలా' బ్రహ్మానందం, చైతన్య రావు, రాగ్ మయూర్ ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటించారు. సరికొత్త క్రైమ్ కామెడీ కథాంశంతో తెరకెక్కిన ఈ మూవీ దగ్గుబాటి రానా సమర్పణలో నవంబర్ 3న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయం అందుకుంది. అయితే ఈ సినిమా లోని ఒక సన్నివేశంలో ఎస్పీ బాలు గొంతుని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా పాడించారు. ఇక అనుమతి లేకుండా ఎస్పీ వాయిస్ వాడుకున్నందుకు గాను 'కీడా కోలా' చిత్ర నిర్మాతతో పాటు సంగీత దర్శకుడు వివేక్ సాగర్‌లకు ఎస్పీ చరణ్ నోటీసులు పంపారు.



## నిఖిల్ దంపతులకు ప్రమోషన్
### చిన్నారిని ముద్దాడుతున్న ఫోటో షేర్

నిఖిల్, పల్లవి దంపతులు పేరెంట్స్‌గా ప్రమోషన్ పొందారు. నిఖిల్ భార్య పల్లవి పండంటి బాబుకు జన్మనిచ్చారు. ఈ సందర్భంగా నిఖిల్ సంతోషం వ్యక్తం చేస్తూ.. తన కుమారుడిని ముద్దాడుతున్న ఫొటో ఒకటి సోషల్ మాధ్యమాలలో వైరల్ అవుతోంది. ఈ ఫొటో చూసిన నిఖిల్ అభిమానులు, ప్రేక్షకులు నిఖిల్ దంపతులకు శుభాకాంక్షలు చెబుతున్నారు. నిఖిల్ ప్రస్తుతం పాన్ ఇండియా హీరోగా గుర్తింపును పొందిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన చేస్తున్న ప్రాజెక్ట్ చాలా వరకు పాన్ ఇండియా సినిమాలే కావడం విశేషం. అలాగే ఇప్పుడున్న యంగ్ హీరోలలో నిఖిల్ ప్రత్యేక స్టార్‌డమ్ సొంతం చేసుకున్నారు. 'కార్తికేయ 2' సినిమాతో ఆయన పాన్ ఇండియా హీరోగా మారారు. ప్రస్తుతం నిఖిల్ 'స్వయంభు' అనే మరో వినూత్న చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇందులో కత్తులు, యుద్ధాలు, గుర్రపు స్వారీ.. ఇలాంటి వన్నీ ఉంటాయనేలా ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న ఫొటోలు, వీడియోలు చూస్తుంటే తెలుస్తోంది. ఈ సినిమాతో పాటు ఆయన మరో రెండు మూడు సినిమాలు కమిటై ఉన్నారు.అంతకుముందు తను తండ్రి కాబోతోన్న విషయాన్ని తన భార్య సీమంతపు ఫొటోని షేర్ చేసి మరీ చెప్పిన నిఖిల్. ఆ తర్వాత పుట్టబోయే బిడ్డ కోసం డైపర్ క్లాస్‌లు నేర్చుకుంటున్నట్లుగా మరో పిక్‌ని షేర్ చేశారు. దీంతో ఎప్పుడెప్పుడు గుడ్ న్యూస్ వస్తుందా అని నిఖిల్ ఫ్యామిలీ అండ్ ఫ్యాన్స్ ఎంతగానో వేచి చూస్తున్నారు. ఆ సంతోషకరమైన సమయం వచ్చేసింది. నిఖిల్, పల్లవి దంపతులు పేరెంట్స్‌గా ప్రమోషన్ పొంది.. మరో నూతన స్టేజ్‌కి చేరుకున్నారు.

## మటన్ అమ్మే వ్యక్తిగా దనుష్





ఈ ఏడాది సంక్రాంతికి 'కెప్టెన్ మిల్లర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి హిట్ అందుకున్నాడు కోలీవుడ్ నటుడు ధనుష్.ఈ సినిమా అనంతరం తన 50వ సినిమాను ప్రకటించిన విషయం తెలిసిందే. ధనుష్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా టైటిల్‌ను మేకర్స్ తాజాగా ప్రకటించారు. రాయన్ అని ఈ సినిమాకు టైటిల్ పెట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మూవీ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఇక ఈ ఫస్ట్ లుక్‌లో ధనుష్ మాంసం అమ్మేవాడి పాత్రలో కనిపించబోతున్నాడు. సందీప్ కిషన్‌తో పాటు కాళిదాస్ జయరాం కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఎ. ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా తమిళం, తెలుగు, మలయాళ, కన్నడ భాషల్లో 2024లోనే విడుదల కానుంది. హీరోయిన్, ఇతర టెక్నీషియన్ల వివరాలను త్వరలోనే మేకర్స్ ప్రకటించనున్నారు.

## అవార్డ్ అంటే ఎంతో ఇష్టం : షారూఖ్



దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్'లో ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది.. ఈ అవార్డ్ అంటే నాకు ఎంతో ఇష్టమని బాలీవుడ్ బాద్‌షా షారుక్ ఖాన్ అన్నారు దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ 2024 అవార్డుల కార్యక్రమం మంగళవారం రాత్రి ముంబైలో ఘనంగా జరిగింది. భారత సినీ ప్రముఖులతో పాటు బాలీవుడ్ సినీ ప్రముఖులు ఈ కార్యక్రమంలో సందడి చేశారు. ఇక ఈ అవార్డుల్లో గత ఏడాది విడుదలైన 'జవాన్', 'యానిమల్' చిత్రాలు పోటీ పడ్డాయి. 'జవాన్' లో నటనకు గాను ఉత్తమ నటుడిగా షారుక్ అవార్డు అందుకోగా.. ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించిన నయనతార ఉత్తమ నటి అవార్డు అందుకున్నారు. ఇక 'యానిమల్' సినిమాతో కలెక్షన్ల వర్షం కురిపించిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఉత్తమ దర్శకుడిగా అవార్డును సొంతం చేసుకున్నారు.



## విరుష్కలకు కుమారుడు అకాయ్
### ఆశీర్వాదం కావాలంటూ కోహ్లీ పోస్ట్

సామాజిక మాధ్యమాల్లో 'అకాయ్' అనే ఈ పేరు వైరల్ అవుతోంది. ఇది ఎవరి పేరో కాదు, ప్రముఖ క్రికెట్ ఆటగాడు విరాట్ కోహ్లి, బాలీవుడ్ నటి అనుష్క శర్మ దంపతులకు పుట్టిన కుమారుడి పేరు 'అకాయ్' అని పేరు పెట్టారు. వారిద్దరికీ ఇది రెండవ సంతానం, ఇంతకు ముందు వారికీ ఒక పాప, ఆమె పేరు వామిక. తమకి ఫిబ్రవరి 15న బాబు పుట్టాడని, అతనికి అకాయ్ అని పేరు పెట్టామని, ఆ బాబుకి అందరి ఆశీర్వాదాలు కావాలని సామాజిక మాధ్యమం ద్వారా వారిద్దరూ చెప్పారు. అయితే తమ ప్రైవేట్ లైఫ్ కి ఎవరూ భంగం కలిగించకూడదు అని కూడా ఈ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఇంతకీ అకాయ్ అంటే అర్థం ఏమిటి అనేది చాలామందికి కలిగే ప్రశ్న. ఎవరికీ వారు ఆ పదానికి అర్థం ఏమిటనేది వెతుకుతూనే వున్నారు. కొందరు అకాయ్ అంటే శరీరంలేనివాడు అని అర్థం వస్తుందని అంటున్నారు. అలాగే టర్కీ భాషలో 'అకాయ్' అంటే ప్రకాశించే చంద్రుడు అని కూడా అర్థం ఉందని అంటున్నారు. అందుకే తమ కుమారుడికి ఈ పేరు పెట్టారని కూడా కొందరి చర్చ. ఇక సంస్కృతంలో ఈ 'అకాయ్' అంటే అమరుడు, చిరంజీవి అని కూడా అర్థం వుంది అని అంటున్నారు. అకాయ్ అంటే అపరిమిత శక్తి అని కూడా ఒక అర్థం వుంది అంటున్నారు. అలాగే అకాయ్ పేరులో అనుష్కలోని 'అ', కోహ్లి నుంచి 'క' తీసుకున్నారు అని కూడా ఒక వాదన వినిపిస్తోంది. అయితే 2021లో వీరికి పుట్టిన పాపకి వామిక అని పేరు పెట్టారు, ఆ పేరుకి అర్థం దుర్గామాత అని. ఇప్పుడు 2024లో అకాయ్ పుట్టాడు, అర్థం అందరూ వెతుకుతున్నారు. కానీ ఈ పేరు తామెందుకు పెట్టామో వారే తరువాత వివరణ ఇస్తారేమో చూడాలి. అనుష్క, విరాట్ ల వివాహం 2017లో జరిగింది.




## నటుడిగా వస్తున్న శ్రీకాంత్
# ఓదెల తమ్ముడు శశి

నానితో 'దసరా' సినిమా చేసిన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఆ సినిమాతో అందరికీ సుపరిచిత వ్యక్తి అయ్యారు. ఇప్పుడు అతని తమ్ముడు శశి ఓదెల చిత్ర పరిశ్రమలోకి ఆరంగేట్రం చేస్తున్నాడు. అయితే దర్శకుడిగా కాకుండా నటుడిగా పరిచయం అవుతున్నాడు. అదే 'దసరా' సినిమాలో నానితో పాటు చేసిన దీక్షిత్ శెట్టి కి కూడా మంచి పేరొచ్చింది, నటనతో అందరినీ ఆకట్టుకున్నారు. ఆ దీక్షిత్ శెట్టి, శ్రీకాంత్ ఓదెల తమ్ముడు శశి ఓదెల కథానాయకులుగా ఓ సినిమా రాబోతోంది. ఈ సినిమాకి దర్శకుడు కె.కె, నిర్మాత సుధాకర్ చెరుకూరి. ఈ సినిమా నేపథ్యం 90ల నాటి ఒక ప్రత్యేకమైన కథాంశంతో పీరియాడికల్ క్రైమ్ డ్రామాగా నిర్మిస్తున్నారు. ఈ చిత్ర నిర్వాహకులు కొన్ని రోజుల క్రితం ఈ చిత్రానికి సంబంధించి కాన్సెప్ట్ గ్లింప్స్‌తో ఈ సినిమాని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అధికారికంగా ఈ చిత్రాన్ని పూజా కార్యక్రమాలతో మొదలెట్టారు. దీనికి 'దసరా' దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ప్రత్యేక అతిథిగా వచ్చి ఈ చిత్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అలాగే ఈ చిత్ర టైటిల్ 'ఐఏఖి: కింగ్ – జాకీ – క్వీన్' గా కూడా ప్రకటించారు.
ఈ చిత్రంలో కింగ్‌గా దీక్షిత్ శెట్టి, జాకీగా శశి ఒదెలా, క్వీన్‌గా యుక్తి తరేజా కనిపించబోతోన్నారు. అందుకే ఈ చిత్రానికి ఐఏఖి కింగ్ – జాకీ – క్వీన్ అనే టైటిల్‌ను పెట్టారు. తాజాగా రిలీజ్ చేసిన ఈ టైటిల్ గ్లింప్స్‌తో సినిమాలోని ముఖ్య పాత్రలను పరిచయం చేశారు. రెండు తుపాకులు, గులాబీలతో ఈ మూవీ టైటిల్‌ను ప్రజెంట్ చేయడంతో ఈ మూవీ కథ ఎలా ఉండబోతోందో హింట్ ఇచ్చేశారు. పూర్ణచంద్ర తేజస్వి సంగీతం, నాగేష్ బానెల్ సినిమాటోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు.

# మార్క్సిజం, లెనినిజం ప్రపంచానికి మార్గం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య
- 'లెనిన్ ఓ విప్లవాయుధం' పుస్తకంపై సామూహిక పఠనం




**హైదరాబాద్, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :** మార్క్సిజం, లెనినిజం ప్రపంచానికి మార్గం చూపుతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. భారత్లో నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించుకోవాలని చెప్పారు. దేశంలో మతోన్మాదం విస్తరిస్తున్నదనీ, దాన్ని తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ గెలవకుండా, దాన్ని ఒంటరి చేయాలనీ, అందుకోసం లెనినిస్టు విప్లవ ఎత్తుగడలను అనుసరించాలని సూచించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రెడ్ బుక్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ లెనిన్ ప్రతిపాదించిన సిద్ధాంతం, సాధించిన విజయాలు ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో ప్రాసంగికత ఉందన్నారు. దేశంలో పార్టీ పునాది చెదిరిపోతున్నదనీ, బలహీనపడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. 1914లో రష్యాలో లెనిన్ ఒంటరివాడయ్యారని గుర్తు చేశారు. అయినా 1917 అక్టోబర్లో సోవియట్ యూనియన్ విప్లవాన్ని సాధించిందనీ, దానికి లెనిన్ నాయకత్వం వహించారని చెప్పారు. పార్టీ పునాది చెదిరినా, అనుకూల పరిస్థితులొచ్చినా ఆందోళన అవసరం లేదనీ, సోషలిజం లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. విప్లవ సిద్ధాంతం లేకుండా విప్లవం లేదంటూ లెనిన్ చెప్పారని గుర్తు చేశారు. మూడోసారి మోడీ అధికారంలోకి వస్తారన్న ప్రచారం జరుగుతున్నదని చెప్పారు. అయితే దేశం ఏమవుతుందోనని ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళన ఉందన్నారు. దేశంలో బీజేపీ గెలవకూడదన్నా, మతోన్మాదం పోవాలన్నా లెనిన్ రచించిన 'ఏం చేయాలి' అనే పుస్తకాన్ని చదవాలని సూచించారు. హిట్లర్ ఉన్న దేశంలో విప్లవం వచ్చిందనీ, ముస్సోలిని ఉన్న దేశంలో ప్రజాస్వామ్యం పునరుద్ధరించబడిందని అన్నారు. మోడీకీ అదే పరిస్థితి దాపురిస్తుందన్నారు. ఆదివాసీ తెగల నుంచి ఆధునిక కార్మికవర్గం దేశంలో ఉందని చెప్పారు. విప్లవం సాధించడమెలా? అని ప్రశ్నించారు. కుల సమస్యకు సమాధానం చెప్పకపోతే పెద్ద ఆటంకమవుతుందన్నారు. 1899లో రష్యాలో పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి గురించి లెనిన్ గ్రంథం రాశారని వివరించారు. ఆ తర్వాతే ఇతర సమస్యలను అధ్యయనం చేశారని చెప్పారు. భారతదేశంలోనూ పెట్టుబడిదారీ విధానం తర్వాతే కులం, ఇతర సమస్యలపై పోరాటం చేసిన యోధుల గురించి అధ్యయనం చేయాలని సూచించారు. దేశంలో విప్లవం సాధించాలన్నా, సోషలిజం సాధించాలన్నా నిర్దిష్ట పరిస్థితులను లోతుగా అధ్యయనం చేయాలని కోరారు. దేశంలో మతోన్మాదం విజృంభిస్తున్నదనీ, ఆధ్యాత్మిక చింతన విస్తరిస్తున్నదని వివరించారు. అయితే శ్రామికులకు మరణానంతర సుఖాల కోసం వేచి ఉండాలని మతం చెప్తుందన్నారు. బతికున్నప్పుడే సుఖాలు కావాలంటూ కొట్లాడాలంటూ లెనిన్ చెప్పారని గుర్తు చేశారు. కానీ పెట్టుబడిదారులు మాత్రం బతికుండగానే సుఖాలు అనుభవిస్తారనీ, శ్రమదోపిడీ చేసి లాభాలు పొందుతారని చెప్పారు. అందులో కొంత డబ్బుతో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) ద్వారా ప్రజలకు సేవ చేస్తాయని వివరించారు. ప్రజాపోరాటాలు బలహీనంగా ఉన్నపుడు మతం చెప్పే దేవుడివైపే ప్రజలు ఆకర్షితులవుతారని అన్నారు. సరళీకృత ఆర్థిక విధానాల మీద పోరాడకుండా మతోన్మాదాన్ని తిప్పికొట్టలేమంటూ పార్టీ పలు సందర్భాల్లో చెప్పిందన్నారు. మతం మీద కాకుండా మత విశ్వాసాల మూలాల మీద పోరాడాలని చెప్పారు. పెట్టుబడిదారీ విధానం దోపిడీ వ్యవస్థపై పోరాటం చేయాలన్నారు. లెనిన్ శతవర్ధంతి సందర్భంగా ఆయన రచనలను అధ్యయనం చేయాలని అన్నారు.

**అధ్యయనం నిరంతరంగా ఉండాలి : బి వెంకట్**

అధ్యయనం నిరంతరంగా ఉండాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ చెప్పారు. మార్క్సిజరాలెనినిజం సిద్ధాంతాన్ని దేశంలోని నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించాలని సూచించారు. కష్టాలు వచ్చినపుడు గొప్పవ్యక్తుల జీవిత చరిత్రలను చదివితే స్ఫూర్తిని పొందుతామని అన్నారు. లెనిన్, మార్క్స్, ఎంగెల్స్, మావో, స్టాలిన్, సుందరయ్య వంటి గొప్ప వ్యక్తులు వారి జీవిత భాగస్వాముల సహకారం లేకుంటే అయ్యేవారు కాదన్నారు. జెన్నీ మార్క్స్ లేకుంటే మార్క్స్ పెట్టుబడి గ్రంథం రాసేవారు కాదని చెప్పారు. కష్టకాలంలో పార్టీని ఎలా నడపాలో లెనిన్ చరిత్ర ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. బీజేపీ నిర్బంధాలు పెరుగుతున్నాయనీ, ఎలా పనిచేయాలో నేర్చుకోవాలని చెప్పారు. కమ్యూనిస్టులు అంతర్జాతీయ తత్వాన్ని కోల్పోకూడదనీ, సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించాలని కోరారు. అధ్యక్షత వహించిన సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కె ఆనందాచారి మాట్లాడుతూ లెనిన్ అంటే ఓ చైతన్యమని అన్నారు. ఆయన ఆలోచనలు, సైద్ధాంతిక విషయాలు ఇప్పటికీ ఆచరణీయమని చెప్పారు. మార్క్స్, ఎంగెల్స్ సిద్ధాంతాన్ని నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించిన మహనీయుడు లెనిన్ అని వివరించారు.

# కోలాహలంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సంబరం



**గుంటూరు ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :** అ, ఆ.. అం, అః ల మధ్య తెలుగు, సంస్కృత అకాడమీ అధ్యక్షురాలు నందమూరి లక్ష్మీపార్వతి నేతృత్వంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో బుధవారం అత్యంత కోలాహలంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలుగు రచనా రంగంలో లబ్ధ ప్రతిష్టులైన 18 మందికి పురస్కార ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఇటీవల ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నుంచి ' డి లిట్ ' పట్టా పొందిన లక్ష్మీపార్వతికి ఘన సత్కారం జరిగింది. అలాగే ముఖ్య అతిథి రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణును ఘనంగా సత్కరించారు. సత్కార గ్రహీతలలో జర్నలిస్టులు ఎ బ్రహ్మయ్య, వైవి రమణ ఉన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కులపతి ఆచార్య పి రాజశేఖర్, రెక్టార్ ఆచార్య పి వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి కరుణ, సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు, అకాడమీ సంచాలకులు వి రామకృష్ణ, తెలుగు జర్నలిజం విభాగాధిపతి ప్రొఫెసర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

# మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా మోడీ శుభాకాంక్షలు

**ములుగు ప్రతినిధి,మేడారం,ఫిబ్రవరి21 (జనం సాక్షి):** మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గిరిజనుల అతి పెద్ద పండుగల్లో సమ్మక్క సారలమ్మ జాతర ఒకటి అంటూ పీఎం మోదీ అన్నారు.ఈ జాతర భక్తి, సంప్రదాయం,సమాజ స్ఫూర్తిల గొప్ప కలయిక అంటూ హర్షం వ్యక్తం చేశారు.మనమంతా ఆ వన దేవతలకు ప్రణమిల్లాలని సూచించారు.వారు అభివ్యక్తీకరించిన ఐక్యతా స్ఫూర్తిని,పరాక్రమాన్ని గుర్తు చేసుకుందామని ఎక్స్ వేదికగా ప్రధాని ట్వీట్ చేశారు.



# అట్టడుగు వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ
- షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**వరంగల్ బ్యూరో ఫిబ్రవరి 21 (జనం సాక్షి) :** అట్టడుగు వర్గాలకు సంక్షేమ ఫలాలను అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ అన్నారు. ప్రజలకు ఎలాంటి అవాంతరాలు లేకుండా సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన కార్యాచరణను అమలు చేస్తున్నదని మంత్రి స్పష్టం చేశారు. బుధవారం వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం స్టేషన్ రోడ్ లోని మహేశ్వరి గార్డెన్స్ లో వరంగల్, ఖిలా వరంగల్ మండలాలకుకు సంబంధించి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులు, వికలాంగుల ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు అర్హత కలిగిన లబ్దిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, ప్రజాప్రభుత్వం ఏర్పడగానే నెలలుగా పెండింగ్ లో ఉన్న కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతం చేసిందని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ సమీపిస్తున్న తరుణంలో అధికారులు ఎంతో కష్టపడి సకాలంలో చెక్కుల పంపిణీ పూర్తి అయ్యేలా కృషి చేశారని మంత్రి ప్రశంసించారు. కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకానికి సంబంధించి 4 కోట్ల 46 లక్షల 51 వేల 736 రూపాయల విలువ కలిగిన 446 లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.బడుగు, బలహీన వర్గాల ప్రజల మొహాల్లో చిరునవ్వులు చూడడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ అంతిమ ధ్యేయమని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య. మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి,షాది ముభారక్ చెక్కు ల పంపిణీ తో పాటు వరంగల్ తూర్పు నియోజక వర్గానికి సంబందించి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో విద్యార్తినికి 4,జి స్మార్ట్ ఫోన్ అలాగే ఎకనామికల్ సపోర్ట్ స్కీం కింద ఉపాధి అవకాశాల నిమిత్తం ఇద్దరు దివ్యంగులకు యాభై వేల చొప్పున లక్ష రూపాయల చెక్కును అందించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ అహ్మద్, ఖిలా వరంగల్ తహసిల్దార్ నాగేశ్వర్ రావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి శారద, సంబంధిత కార్పోరేటర్లు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీసు శాఖకు వన్నె తేవాలి

- సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి
- సైబరాబాద్ లో ఎస్ సిటిపిసి బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ ప్రారంభం
- శిక్షణలో ఎస్ సిటిపిసి లు సంస్థాగత విలువలను పాటించాలి




**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :** తెలంగాణ పోలీసు శాఖకు వన్నె తేవాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి అన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లోని పరేడ్ గ్రౌండ్లో బుధవారం సివిల్ ఎస్ సిటిపిసి(స్టైపండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుల్స్) బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ ఎస్ సిటిపిసిలు నిరంతరం కొత్త విషయాలను నేర్చుకోవడానికి ప్రయత్నించాలని సిపి అవినాష్ మహంతి సూచించారు. 2024వ బ్యాచ్ కు చెందిన సిద్దిపేట, మెదక్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం తదితర 4 యూనిట్ లకు చెందిన 196 మంది సివిల్ ఎస్ సిటిపిసి లు ఈ నెల 21వ తేదీన సైబరాబాద్ లోని కమాండ్ ట్రైనింగ్ సెంటర్ లో రిపోర్ట్ చేయడం జరిగింది. వీరిలో సిద్దిపేట యూనిట్ కు చెందిన 59 మంది, మెదక్ యూనిట్ కు చెందిన 56 మంది, ఖమ్మం యూనిట్ కు చెందిన 54 మంది, భద్రాద్రి కొత్తగూడెం యూనిట్ కు చెందిన 27 మంది ఉన్నారు. వీరందరికీ సైబరాబాద్ సిటిసి లో 9 నెలల శిక్షణ కాలము ఉంటుందని సిపి తెలిపారు. స్టైపండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుల్స్ బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ ను తన చేతుల మీదగా ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. పోలీస్ నోటిఫికేషన్ వెలువడిన అనంతరం పోలీస్ ఉద్యోగ ఉత్తీర్ణత సాధించడం కోసం కొన్ని లక్షల మంది నిరుద్యోగులు అహోరాత్రులు కష్టపడి చదివి కష్టతరమైన వివిధ ఈవెంట్లను ప్రాక్టీస్ చేయడం జరుగుతుందన్నారు. అందులో కొందరికే ఉద్యోగాలు లభించి ప్రజలకు సేవచేసే అవకాశం వస్తుందన్నారు. తెలంగాణ పోలీసులకు బెస్ట్ పోలీస్ గా దేశంలోనే సముచిత స్థానం ఉందని, ప్రస్తుతం ట్రైనింగ్ లో ఉన్న ఎస్సిటిపిసిలు ఖ్యాతిని మరింత ఉన్నతంగా నిలబెట్టాలన్నారు. కొత్త విషయాలను నేర్చుకోవడానికి ట్రైనింగ్ సమయం చక్కని అవకాశమని అన్నారు. స్వీయ క్రమశిక్షణను పాటించాలని, నూతనంగా సెలెక్ట్ అయిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలీసు శాఖకు మంచిపేరు తీసుకురావాలన్నారు. అవుట్ డోర్ ట్రైనింగ్ లో భాగంగా యోగా, మెడిటేషన్, స్పోర్ట్స్, డ్రిల్, ట్యాక్టికల్ ట్రైనింగ్, మ్యాప్ రీడింగ్, జీపీఎస్, వెపన్ ట్రైనింగ్ తదితర యాక్టివిటీస్ ఉంటాయన్నారు. ఇండోర్ ట్రైనింగ్ లో భాగంగా చట్టాలపై అవగాహన, లా అండ్ ఆర్డర్, సెక్యూరిటీ, పిటిషన్ల రాయడం, క్రైమ్ నంబర్లు, సెక్షన్ లు, పోలీస్ అడ్మినిస్ట్రేషన్, జెండర్ సెన్సిటైజేషన్, వ్యక్తిత్వ వికాసం, కంప్యూటర్ ట్రైనింగ్ తదితర అంశాలపై తర్ఫీదునిస్తారన్నారు. ట్రైనింగ్ విజయవంతంగా పూర్తి చేసి యూనిట్ కు మంచి పేరు తీసుకురావాలన్నారు. సమర్థత, వృత్తి నైపుణ్యం, నీతి నిజాయితీ తో విధులు నిర్వర్తించాలన్నారు. అనంతరం సైబరాబాద్ ట్రాఫిక్ విభాగం జాయింట్ సిపి జోయెల్ డేవీస్ మాట్లాడుతూ... పోలీస్ ఉద్యోగాన్ని సాధించిన అభ్యర్థులందరినిప్రత్యేకంగా అభినందించారు. ఈ 9 నెలల ట్రైనింగ్ పైనే అభ్యర్థుల మిగతా సర్వీస్ మొత్తం ఆధారపడి ఉంటుందన్నారు. ట్రైనింగ్ రూల్స్ అండ్ రేగులేషన్స్ తప్పకుండా పాటించాలన్నారు. సోషల్ మీడియాపట్ల జాగ్రత వహించాలన్నారు. కానిస్టేబుళ్ల క్షేత్ర స్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేస్తారని, పోలీస్ డిపార్ట్ మెంట్ లో వారిపాత్ర కీలకమన్నారు. సిటిసి లో ఇప్పటివరకు వివిధ స్థాయిల్లో ఉన్న అధికారులకు ట్రైనింగ్ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సిటిసి డిసిపి ప్రిన్సిపల్ ఎల్ సి నాయక్, సిటిసి వైస్ ప్రిన్సిపల్ ఏడిసిపి రామచంద్రుడు, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏ డిసిపి షమీర్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏసిపి ఇంద్రవర్ధన్, సిటిసి ఏసిపి గంగరాం, సిటిసి ఇన్ స్పెక్టర్లు భాస్కర్, బాలరాజు, ఆర్ఐ లు, ఎస్ఐలు, సిటిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 18 ఏండ్లకు తిరిగి స్వదేశానికి..

- కేటీఆర్ కృషితో గల్ఫ్ బాధితులకు మోక్షం
- అందరికీ విమాన టిక్కెట్లు సమకూర్చిన సిరిసిల్ల ఎమ్మెల్యే



**హైదరాబాద్, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పట్టువదలని కృషితో 18 ఏండ్ల జైలు జీవితం అనంతరం దుబాయ్ నుండి స్వదేశానికి తిరిగి వచ్చారు రాజన్న సిరిసిల్ల జిల్లా వాసులు. అందరికీ విమాన టిక్కెట్లు సమకూర్చిన మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్. ఆగని కన్నీళ్లు.. 18 సంవత్సరాల తర్వాత కుటుంబ సభ్యులను కలుసుకున్నారు. 18 సంవత్సరాలుగా జైల్లో 5 గురు జిల్లా వాసులు మగ్గుతున్నారు. రెండు నెలల క్రితం దుబాయ్ జైల్ నుండి కోనరావుపేట మండలానికి చెందిన దండుగుల లక్ష్మణ్ విడుదల కాగా.. మరొకరు రెండు రోజుల క్రితం రుద్రంగి మండలం మనాల గ్రామానికి చెందిన శివరాత్రి హన్మంతు విడుదలై ఇంటికి చేరుకున్నాడు. దుబాయ్ కోర్టు క్షమాభిక్షతో ఇంటి బాట పడుతున్నారు జిల్లా వాసులు. ఇవాళ పెద్దూర్ గ్రామానికి చెందిన శివరాత్రి మల్లేశం, రవి అనే ఇద్దరు అన్నదమ్ములు విడుదలై ఇంటికి చేరుకున్నారు. చందుర్తి మండలానికి చెందిన మరో వ్యక్తి వెంకటేశ్ వచ్చే నెలలో విడుదల కానున్నాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలానికి చెందిన ఒక్కరు గోళం నాంపల్లి, శివరాత్రి హనుమండ్లు, కొనరావుపేట గ్రామానికి చెందిన దండుగుల లక్ష్మణ్ దుబాయ్ కి వెళ్ళారు. వెళ్లిన ఆరు నెలల అనంతరం నేపాల్ కు చెందిన బహదూర్ సింగ్ అనే వాచ్మెన్ హత్యకు గురయ్యాడు. అక్కడే పని చేస్తున్న జిల్లా వాసులు ఈ ఐదుగురు కేసులో ఇరుక్కున్నారు. భాష సరిగా రాకపోవడంతో పోలీసులకు ఏం చెప్పారో తెలియదు కానీ శిక్ష రుజువు కావడంతో దుబాయ్ కోర్టు మొదట పదేళ్లు జైలు శిక్ష వేశారు.

అనంతరం అప్పిలుకు వెళ్ళగా 25 ఏళ్ల శిక్ష విధించింది. దుబాయ్ చట్టాల ప్రకారం హత్యకు గురైన వ్యక్తి కుటుంబ సభ్యులు క్షమా భిక్ష పెడితే విడుదల అవకాశం ఉండగా 2011లో ఎమ్మెల్యే కేటీఆర్ చొరవ తీసుకొని ఒకసారి నేపాల్ కూడా వెళ్లి వచ్చారు. నేపాల్ కు చెందిన బహదూర్ కుటుంబ సభ్యులతో లాయర్ అనురాధ, ఇతర ప్రతినిధుల సహకారంతో క్షమాభిక్ష పై సంతకాలు చేయించారు. వారికి ఆర్థికంగా కేటీఆర్ పదిహేను లక్షల రూపాయల చెక్కును అందించారు. అప్పుడే దుబాయ్ లో చట్టాలు మారడంతో విడుదల గగనమైంది వీరి క్షమాభిక్ష పిటిషన్ దుబాయ్ కోర్టు కొట్టి వేసింది. సెప్టెంబర్ లో మంత్రి కేటీఆర్ దుబాయ్ కోర్టులో బాధిత కుటుంబ సభ్యులతో మళ్ళీ కేసు వేయించడం, కేంద్ర విదేశాంగ శాఖ సహకారంతో దుబాయ్ రాజు అపాయింట్మెంట్ సాధించి ఈ కేసులో క్షమాభిక్ష కోరడం కోసం మంత్రి దుబాయ్ లో అక్కడి అధికారులతో సమీక్షించారు. జైల్లో ఉన్న మా భర్తని తీసుకురావడానికి మాజీ మంత్రి కేటీఆర్ అనేక ప్రయత్నాలు చేసిన కృషి సఫలం అయ్యాయని అతనికి మేము జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు.



## తప్పిపోయిన వారికోసం ప్రత్యేక సహాయ కేంద్రాలు




**మేడారం/మంగపేట ఫిబ్రవరి21(జనంసాక్షి) :** తెలంగాణలో మహా కుంభమేళా గా పేరుగాంచిన ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసి జాతరగా ప్రసిద్ధిగాంచిన శ్రీ సమ్మక్క,సారలమ్మ జాతర నాలుగు రోజులు జరుపుకునే కన్నుల పండుగ. ఈ కనుల పండుగకు భక్తులు వివిధ రాష్ట్రాల రాష్ట్రాల నుండి తండోపతండాలుగా భక్తులు తరలివచ్చి సమ్మక్క ,సారలమ్మ (వనదేవతలు) దర్శించుకుంటారు. ఈ జాతరలో భారీ రద్దీ ఏర్పడడం వల్ల భక్తులు తప్పిపోతున్నారు. తప్పిపోయిన వారిని గుర్తించేందుకు కుటుంబీకులు ఆందోళనకు గురవ్వకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన 6 సహాయ కేంద్రాల ద్వారా తప్పిపోతున్న వారి సమాచారాన్ని మైకుల ద్వారా పేరును చెప్పడం,వాట్సాప్ గ్రూప్ ద్వారా,ప్రత్యేక బృందాల ద్వారా వారిని తమ తమ వారి వద్దకు చేరుస్తున్నారు. ఎక్కువగా 35 వయసు పైబడిన వ్యక్తులు తప్పిపోతున్నారని సహాయ కేంద్రంలోని అధికారులు తెలిపారు. ఒక్కొక్క సహాయక కేంద్రంలో ఒక సెక్టార్ ఆఫీసర్,ఏడుగురు సహాయక అధికారులు సేవలందిస్తున్నారు అని తెలిపారు.



రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ చైర్మెన్ హజ్బుతుల్లా హుస్సేన్‌ను సన్మానిస్తున్న కరీంనగర్ మైనార్టీ నాయకులు అబుబకర్ ఖాలీద్, తదితరులు
-కరీంనగర్, ఫిబ్రవరి 21 (జనంసాక్షి)

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105